


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 300 పేజీలు: 16 వెల: 6.50






1-12pg2fV.qxd:1-12pg2fV.qxd 1/1/02 6:57 AM Page 1





ఆదివారం కురుక్షేత్రలోని భద్రకాళి శక్తిపీఠ్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

# 104 కోట్ల ధాన్యం కొనుగోలు

## ధాన్యం ఎగుమతికి తెనాలిలో గూడ్స్ రైలు ఏర్పాటు: మంత్రి నాదెండ్ల

**కొల్లిపర (గుంటూరు జిల్లా), నవంబరు 30, ప్రభాతవార్త:** గత ఖరీఫ్ సీజనులో రూ.104 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.ఆదివారం మండలంలోని అత్తోట, శివలూరు ప్రాంతాలలో మంత్రి పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతు లతో మాట్లాడారు. గోనెసంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివలూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లా డుతూ గత సంవత్సరం 44 వేల మె ట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు.గత వైసీపి ప్రభుత్వంలో కేవలం 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని రూ.10 కోట్లు మాత్రమే రైతులకు చెల్లించారని ఆయన గుర్తు చేశారు.రైతులు అకాల వర్షాల వలన ఇబ్బంది పడి దళారులకు ధాన్యం విక్రయించి ఆర్థికంగా మోసపోవద్దని చెప్పారు. ప్రభుత్వ భరోసాను నిండు మనసుతో స్వీకరించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.పతి రైతును తప్పని సరిగా ఎంత ఆలస్యమైనా ఎన్ని ఇబ్బందులు ఎదు రైనా ఆదుకుంటామని ఆయన ప్రకటించారు. ఖచ్చి తంగా 1792 ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామని కేవలం ఐదారు గంటలలోనే రైతుల బ్యాంకు ఖాతాకు జమచేస్తామని ఆయన తెలిపారు.



ఆదివారం దిత్వా తుఫాన్‌పై సమీక్ష జరుపుతున్న హోంమంత్రి అనిత

# దూసుకొస్తున్న 'దిత్వా'

>> వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తుపాను దృష్ట్యా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ప్రకాశం, కడప, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలి: హోంమంత్రి అనిత**

తుఫాను బాధితులను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని హోంమంత్రి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సరఫరా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దిత్వా తుపానుపై సచివాలయంలో ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుంచి హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని హోంమంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌కువచ్చే కాల్స్‌కు వెంటనే స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను నియమించాలని దిశానిర్దేశం చేశారు. ఈదురు గాలుల ధాటికి విరిగిన కొమ్మలు, హోర్డింగ్స్ వంటివి వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించడానికి కూడా ఏర్పాట్లు చేశామన్నారు.

**తిరుమల కొండపై పై కుండపోత వర్షం**

దిత్వా తుఫాన్‌ప్రభావంతో తిరుపతి జిల్లాలో తిరుమల,తిరుపతి,చంద్రగిరి, శ్రీకాళహస్తి,గూడూరు ప్రాంతాల్లో ఆదివారం వేకువజాము నుండి ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది. సప్తగిరులపై కూడా ఆదివారం ఉదయం నుండి భారీగా వర్షం కురుస్తోంది. తుఫాన్‌తో వరుణదేవుడు కొండపై తీవ్రరూపం దాల్చాడు. ఓ వైపు జోరువర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారాంతం కావడంతో తిరుమలలో భక్తులసంఖ్య పెరిగింది. ఉదయంనుండి కురుస్తున్న వర్షాలకు భక్తులు షెడ్లలోనే తలదాచుకుంటున్నారు. వానతో వాతావరణంమారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. వర్షంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణ శాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్లుతొక్కుతూ ప్రవహిస్తున్నాయి.

# బాధ్యత మరిస్తే చర్యలే

>> వ్యాఖ్యానిం చారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినా, పార్టీకి అతీతులమన్నట్టు ఎవరు వ్యవహరించినా సహించ చేది లేదని స్పష్టంచేశారు. కొలికపూడిని పిలిపించి మాట్లాడతానని సీఎం అన్నట్లు సమాచారం.

డిసెంబరు ఒకటి నుంచి పార్టీ కార్యాలయంలో నిర్వహించే శిక్షణ తరగతుల ద్వారా కొత్త తరం నాయకుల్ని తయారు చేయాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శిక్షణ తీసుకున్న వారిలో 10 శాతం మందైనా స్వశక్తితో ఎదిగేలా ఉండాలని సూచించారు. సమస్య వచ్చినప్పుడు చర్చించటం కాకుండా అసలు తలెత్తకుండా వ్యూహరచన ఉండాలని తేల్చిచెప్పారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టేలా ఉండాలని ఆకాంక్షి ంచారు. సోమ, మంగళవారాల్లో 100మంది పార్టీ మండలా ధ్యక్షులకు శిక్షణ ఇస్తారని చెప్పారు. కుప్పం, మంగళగిరి, వినుకొండ, పాల కొల్లు, గజపతినగరం నియోజకవర్గాల్లో అమలవుతున్న క్యాడర్ ఎంపవర్మెంట్ విధానం అన్ని నియోజక వర్గాల్లో అమలు కావాలని అన్నారు. తాను, లోకేశ్ ఒకటికి రెండుసార్లు చెప్పడంతో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ డేలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం, పార్టీ కేడర్‌తో సమావేశాలు పెట్టడం గతంతో పోలిస్తే పెరిగిందని సీఎం తెలిపారు. గతంలో ఇది 58 శాతం ఉంటే, ఇప్పుడు మరో 5 శాతం పెరిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని, ఎమ్మెల్యేల స్థాయిలో పరిష్కారం కానివాటినే పైకి పంపాలని ఆయన స్పష్టంచేశారు. పార్టీ నిర్దేశించిన కేలండర్ ప్రకారం గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశాలు జరగాలని స్పష్టంచేశారు. ప్రజలు, కార్యకర్తల అవసరాలు, ఆకాంక్షలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని, నాయకులు వాటికి తగ్గట్టుగా పనిచేయాలని తెలిపారు. కల్తీనెయ్యి, పరకామణిలో చోరీ వ్యవహారంలో కోర్టు ఆదేశాలతో దర్యాప్తు జరుగుతోందన్నారు. అప్పుడేం జరిగిందో మొత్తం ఆధారాలతో ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు.

**వినూత్న ఆలోచనలతో ముందుకు:**

ఇంటికొక ఎంటర్‌ప్రెన్యూర్‌ని తయారు చేయాలన్న లక్ష్యంలో వివిధ నియోజక వర్గాల్లో 100 మందిని ఎంపిక చేసి, పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమం చేపట్టాలని సీఎం ఆదేశించారు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల్లోని 20 మంది పారిశ్రా మిక, వ్యాపార వేత్తలతో ఆయన ఆన్‌లైన్ వేదికగా మాట్లాడారు. పార్టీ అవసరం లేదనుకుంటే బయటకు వెళ్లి నిరూపించుకోవచ్చని ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై సిఎం మండిపడినట్లు తెలిసింది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్టీ శిక్షణ తరగతులు 2029 ఎన్నికల అజెండాగా జరగాలని సీఎం స్పష్టం చేశారు. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సహా పలువురు పాల్గొన్నారు. తాను బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి నలుగురికి టిప్పర్‌లు కొనిచ్చానని, మొత్తం 40 మందికి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నానని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయనను సీఎం అభినందించారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని నేతలకు సూచించారు.పోలవరం లాంటి ప్రాజెక్టులు పూర్తైతే సాగునీటి లభ్యత పెరిగి సాగు విస్తీర్ణం పెరిగుతుందన్నారు. పంటలకు మార్కెటింగ్ సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకో వాలన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వివిధ సామాజిక సమీకరణాల్ని బేరీజు వేసుకుని డిసెంబరు 16 నాటికి తుది జాబితాలు సిద్ధం చేస్తామని సీఎంతో సమావేశం అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తెలిపారు. 17న లోకేశ్ వాటిపై సమీక్షి స్తారని, ఆ తర్వాత జాబితాల్ని ప్రకటిస్తామని తెలిపారు. దిత్వా తుపానుదృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, మంత్రి గొట్టిపాటి రవి అధికారులను ఆదేశించారు. తుపాను వల్ల నష్టం జరగకుండా ప్రణాళిక ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం సూచించారు.

# పుష్కరాలు

>> పాల్గొన్న సమావేశంలో పుష్కరాల తేదీలపై ఏకాభి ప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపారు. దీనిపై ప్రభుత్వం అధికారికంగా నిర ్ణయం తీసుకొని, నోటిఫికేషన్,జారీ చేయాల్సి ఉంది. గత పుష్కరాలు 2015లో జులై 14 నుంచి 5 వరకు జరిగాయి.రాష్ట్రంలో అల్లూ ్లరి సీతారామరాజు, ఏలూరు, తూర్పు గోదా వరి, పశ్చిమ గోదావరి,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ,జిల్లాల్లో గోదావరి ప్రవహిస్తుంది. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పుష్కరస్నానం ఆచరించేందుకు తరళిరాను న్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖలు సమన్వ యంతో పనిచేసేలా ప్రభుత్వం ఇప్పటికే కస రత్తు మొదలుపెట్టింది. మంత్రులకమిటీని వివిధ శాఖలకార్యదర్శులతో కమిటీనిఏర్పాటు చేసింది.

# భూగర్భ విద్యుత్ లైన్లు

>> చెప్పారు. భూగర్భంలో హైటెన్షన్ లైన్లు వేయడం ద్వారా భద్రత పెరుగుతుందని వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అమరావతిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక మౌలిక వసతుల నగరంగా అమరావతి పెరుగుతోందన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి రూపుదిద్దుకుంటోందని లోకేష్ చేశారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఒక నమునాగా అమరావతి మహానగరం ఆవిర్భవిస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నయ విద్యుత్తు ఉత్పత్తి రంగంలో ప్రభుత్వం కీలక అడుగులు వేసినట్లు వివరించారు.

# రంగయ్య అరెస్టు

>> న్నారు. పెద్ద ఎత్తున ఒరిజినల్ బ్రాండ్ల లేబుల్స్‌ను అతనే ముద్రించి, నకిలీ మద్యం నింపిన బాటిళ్లకు అతికించేందుకు సరఫరా చేశాడని ఆధారాలు లభించాయి. ఈ కేసులో ఇప్పటివరకు 50కి పైగా అరెస్టులు జరగగా, తలారి రంగయ్య అరెస్టుతో దర్యాప్తు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.

# విమాన సర్వీసులు, విద్యా సంస్థలు బంద్

>> ఒడిశా రాష్ట్రాలవరకూ ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. తమిళనాడులో ఉన్న కోస్తా తీర జిల్లాలన్నింటినీ మరింత అప్రమత్తంచేసింది. మత్స్యకారులు సముద్రం లోపలికి వెళ్లవద్దని, చేపలవేట నిలిపివేత ఉత్తర్వులు జారీచేసింది. చెన్నై పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్టాలిన్‌ప్రభుత్వం ముందుగానే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో 37 మంది మావోయిస్టులు లొంగుబాటు





**రాయ్‌పూర్, నవంబరు 30:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో ఆదివారం 37 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చారు. జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట వీరంతా సరెండర్ అయ్యారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు ఉన్నారు. వీరిపై రూ.67 లక్షల మేర రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పాలసీ ప్రకారం తక్షణ సాయం కింద రూ.50 వేలు చొప్పున నగదు సాయం అందిస్తామన్నారు.

# రాష్ట్ర రూపురేఖలు

>> స్థానికులతో మాట్లాడారు.. వర్షాలు వల్ల ఎలాంటి ఇబ్బందులు వచ్చినప్పటికీ టిడిపి నేతలు దృష్టికి తీసుకుని వస్తే తక్షణమే సాయం అందజేస్తామని మంత్రి భరోసా కల్పించారు. అందులో భాగంగా ముందుగా 13వ డివిజన్ ప్రణతి అపార్ట్మెంట్‌వద్ద సైడ్ కాలువలను పరిశీలిం చారు.. పనుల్లో వేగం పెంచాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. అనంతరం 8వ డివిజన్ రెబల వారి వీధిలోని పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించారు. పార్కులో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ జిమ్లను పర్యవేక్షి ంచి పలు మార్పులు చెయ్యాలని చెప్పారు. అయితే అక్కడ చేరుకున్న స్థానికులు అభ్యర్థన మేరకు పార్కు సమీపంలో సైడ్ రెయిన్ ఏర్పాటుకు మంత్రి నారాయణ ఆమోదం తెలిపారు. తదనంతరం ఆత్మకూరు బస్టాండ్ అండర్ పాస్ వద్ద రోడ్డు పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సిరి థియేటర్ వద్ద జరుగుతున్నటువంటి కమ్యూనిటీ హాల్ పనులను అనంతరం పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ ముందున్న ట్రాన్స్పార్మర్‌ను వెనకాల వైపునకు మార్చాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.. అదేవిధంగా అమరావతి హోటల్ సందులో నిర్మిస్తున్న సైడ్ రైన్ సిమెంట్ రోడ్డు పనులను కూడా మంత్రి పరిశీలించారు..

అయితే వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తమ ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. దిత్వా తుఫాన్ నేపథ్యంలో నెల్లూరులోని పలు ప్రాంతాల్లో పర్యటించటం జరిగిందన్నారు. డ్రైన్లలో సిల్టు తీయటం వల్ల నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిలువలేదని తెలిపారు. పనులన్నీ పూర్తయితే నెల్లూరుకు ముంపు సమస్య తీరిపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్య లపై దృష్టిపెట్టమని సిఎం చంద్రబాబు గారు ఆదేశించారని తెలియజేశారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో 150 కోట్లతో కాలువల పూడికతీత పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం ప్రజాకంతక పాలన సాగించిందని దుయ్యబట్టారు. ప్రజావసరాలను గాలికి వొదిలేసిందని మండిపడ్డారు. మాపై కోపంతో వాళ్ళు ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి చేపట్టామన్నారు. తనకున్న అపార అనుభవంతో రాష్ట్ర ఆర్థికపరిస్థితిని ముఖ్యమంత్రి గాడిలో పెడుతున్నారని తెలియజేశారు. ప్రజలు కాస్త ఓపిక పడితే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంత్రి నారాయణ సిటీలోని పలుప్రాంతాల్లో పర్యటించారన్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు నగరంలో ఎక్కడ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి నారాయణ ప్రజలను అప్రమత్తం చేశారని

## వారం - వర్జ్యం

01-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి సా.6.55
రేవతి రా.11.13, అనూరాధ కార్తె
వర్జ్యం : సా.5.12-6.38
దు.మ.12.20-1.05, రా.2.35-3.20
శుభసమయం : ఉ.9.15-10.10
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు చేటు చేసుకుంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొంటారు.పెట్టుబడులకు తగిన సమయం.

**వృషభం:** పారిశ్రామిక రంగాల వారికి అనుకూలంగా వుంటుంది. మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. ప్రయాణాలు జాగ్రత్త.

**మిథునం:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. రాజకీయ పరిచయాల వలన లాభనష్టాలు సరిసమానంగా వుంటాయి.

**కర్కాటకం:** వ్యాపారాలలో మెలకువలు అవసరం. రాజకీయ పరిచయాల వలన లాభనష్టాలు సరిసమానంగా వుంటాయి.

**సింహం:** ఏ సంగతీ తేల్చకుండా వాయిదా వేస్తూ వస్తున్న ఒక విషయం మీ నిర్ణయాలను స్పష్టంగా తేల్చి చెప్పలేరు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆభరణాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** జీవితం ఒకేగాడిలో సాగుతున్నట్లుగా భావిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు. ఊహాలోకాలలో విహరిస్తారు.వస్తులాభం.

**వృశ్చికం:** శారీరక, మానసిక శ్రమ అధికంగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ప్రయాణాలు.

**ధనుస్సు:** మంచితో మీరు చేసే ఒక పనిని మీ ప్రత్యర్థి వర్గం చెడుగా ప్రచారం చేస్తుంది. సోదరుల కలయిక.

**మకరం:** సంతానాన్ని క్రమశిక్షణలో నడిపించడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాన్ని ఇస్తాయి. వస్త్రలాభం కలదు.

**కుంభం:** అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు. వార్తాపత్రికలలోని ఒక వార్త మిమ్మల్ని విస్మయానికి గురి చేస్తుంది. వాహనయోగం.

**మీనం:** బీజులు, సబ్‌బీజులు లైసెన్స్‌లను పొడిగించు కోవడానికి గాను చేసే యత్నాలు కొంతవరకు లభిస్తాయి.బంధువుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వాడి, వేడి చర్చలు!

>> స్త్రాలను సిద్ధం చేసుకొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది.

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం పార్లమెంట్ హౌస్‌లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రులు జెపి నడ్డా, అర్జున్ రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), మిథున్ రెడ్డి (వైసీపీ), సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), బాల శౌరి(జనసేన), కమల్ హాసన్, డెరెక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ, టి.ఆర్ బాలు, కళ్యాణ్ బెనర్జీ సహా పలు పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై వివిధ రాజకీయ పార్టీల సభ్యులకు ఆయా పార్టీల అధినేతలు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్, ఢిల్లీ పేలుడు, ప్రభుత్వ విదేశాంగ విధానాలు, రైతాంగ సమస్యలపై చర్చకు అవకాశమి వ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మరోవైపు ఎన్నికల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (సర్), ఢిల్లీ కారు బాంబుపేలుడు, ప్రభుత్వ విదేశాంగ విధానాలు, ఇతర అంశాలపై గళమెత్తేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. అయితే సమావేశాల వ్యవధితక్కువగా ఉండటంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రభుత్వం కోరింది. అలాగే ఈ సమావేశాల్లో సభలో ప్రవేశపెట్టిన బిల్లులను ఆమోదించేందుకు మద్దతుఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశాల్లో కొత్తగా మొత్తం 14 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. నాలుగు ఆర్థిక సవరణ బిల్లులతో పాటు కాలం చెల్లిన మొత్తం 120 చట్టాలను రద్దు చేసే బిల్లు, హోం, అణుశక్తి, విద్య, రహదారులకు సంబంధించి మరో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అలాగే పార్లమెంటు వర్షాకాల సమా వేశాల్లో ప్రవేశపెట్టి పార్లమెంట్ సెలెక్ట్ కమిటీల పరిశీలనకు పంపిన మరో రెండు బిల్లులు ఈ శీతాకాలసమావేశాల్లో కేంద్రం ఆమోదించేందుకు రంగంసిద్ధం చేసింది.

**చర్చకు ప్రభుత్వం సిద్ధంగా లేదు: ప్రతిపక్షాలు**

కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది. "ఎస్ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్ఐఆర్‌పై ఎందుకు చర్చించరు. మీకు ఈ విషయం తెలుసా? కొద్దిరోజులుగా ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదు. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేది. ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోంది. ఈ వ్యవహారంపై చర్చించాలి" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ డిమాండ్ చేశారు.

**విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తాం: కిరణ్ రిజిజు**

మరోవైపు శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఈ విషయంలో విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. "విపక్షాలు అనేక అంశాలను ప్రస్తావించాయి. అందులో ఎస్ఐఆర్ ఒకటి. ఎస్ఐఆర్ అంశంపై పార్లమెంటును సాగనివ్వబోమని ఏ పార్టీ కూడా చెప్పలేదు. ఎవరైనా బయట చెప్పి ఉంటే దానిని సామూహిక ప్రకటనగా భావించడానికి వీల్లేదు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మేరకు ప్రభుత్వంకోరింది. విపక్షాలుకూడా అనేక మంచి సలహాలు ఇచ్చాయి. అంతా కలిసి శీతాకాల సమావేశాలను సజావుగా నడపాలనే అభిప్రాయంతో ఉన్నాం."అని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ సమావేశం...**

పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆదివారం సాయంత్రం సోనియా గాంధీ నివాసంలో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా చర్చానీయాంశంగా మారిన ఎస్ఐఆర్ విధానంపై పార్లమెంట్‌ను స్తంభింపజేయాలని విపక్షాలు భావిస్తున్నాయి. దీనితో పాటు ఢిల్లీ వాయు కాలుష్యం అంశం కూడా పార్లమెంట్‌నూ కమ్మేయనుందన్న చర్చ జరుగుతోంది. ఓట్ల చోరీ అంశాన్ని రాహుల్‌గాంధీ మరోసారి పార్లమెంట్‌లో ప్రస్తావించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలురాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నాయి. ఇదే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని యోచిస్తోంది. కలిసివచ్చే పార్టీలను కలుపుకొని ఉభయ సభలలో ప్రభుత్వ తీరును ఎక్కడికక్కడ ఎండగట్టాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

# దిత్వాపై వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

## ప్రభావిత జిల్లాల్లో ప్రసవానికి దగ్గర్లో 7,871 మంది గర్భిణులు ఉన్నట్లు గుర్తింపు

## ఆసుపత్రులకు 375 మంది తరలింపు

## ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష

**విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దిత్వా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. తుఫాన్ ప్రభావిత జిల్లాలైన అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, కడప, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, కోనసీమ, వెస్ట్ గోదావరి జిల్లాల్లో వచ్చే 15 రోజుల్లో ప్రసవానికి అవకాశం ఉన్న వారు 7,871 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిని ముందు జాగ్రత్తగా సమీపంలోని ఆసుపత్రులకు తరలించే ప్రక్రియ మొదలైంది. ఆదివారం రాత్రికి 375 మంది గర్భిణులు ఆసుపత్రులకు చేరుకున్నారని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలిన వారు కూడా ఆసుపత్రులకు రావాలని సూచిస్తున్నామని పేర్కొన్నారు. దిత్వా తుఫాన్ ప్రభావిత పది జిల్లాల్లోని వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో విద్యుత్తు సరఫరాకు అవరోధం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని ఆసుపత్రులు సూపరింటెండెంట్లకు కమిషనర్ సూచించారు. వైద్య శిబిరాల నిర్వహణ దిత్వా తుఫాన్ ప్రభావానికి అనుగుణంగా వైద్య శిబిరాల నిర్వహణకు కూడా అధికారులు కూడా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్‌కూడా దిత్వా తుపాన్ సన్నా హాక ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో సమీక్షి ంచారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూములో ఇతర శాఖల వారితోపాటు వైద్య ఆరోగ్య శాఖ సీనియర్ అధికారులు కూడా ఉంటున్నారు.

# నివేదిక రెడీ

>> అప్పటి టిటిడి బోర్డు కలసి పరకామణి చోరీకేసును రాజీతో మూసేశారనేది ప్రధాన ఆరోపణలు.దీనిపై హైకోర్టుకు కేసు చేరడంతో సమగ్ర దర్యాప్తుకు సిఐడి డిజికి ఆదేశించింది. అయితే ఈ కేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తుకు సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్‌పి, డిఎస్పీలు, సిబ్బంది కలసి నవంబర్ 6వతేదీ నుండి రంగంలోకి దిగారు. తొలుత నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను విచారణ చేశారు. చోరీ ఎప్పటినుండి జరుగుతోంది, ఎలా ఆస్తులు సంపాదించారు వంటి అంశాలపై కూలంకుషంగా వివరాలు రాబట్టారు. ఆ తరువాత కీలకమైన విజిలెన్స్ పూర్వ ఎవిఎస్‌ఒ వై.సతీశ్‌కుమార్‌ను ఒకసారి సిఐడి విచారణ చేసింది. విజిలెన్స్ ప్రమేయం కేవలం జరుగుతున్న నేరాలపై నిఘా ఉంచి పట్టుకోవడం,ఆ తరువాత టిటిడి పై అధికారుల ఆదేశాలతో పోలీసులకు అప్పగించడం వరకేనని సమాచారం. అయితే రెండవసారి విచారణకు తిరుపతికి వస్తుండగా ఆయన్ను తాడిపత్రి వద్ద ఆగంతుకులు హత్యచేశారనేది పోలీసులు నిర్ధారణ.వరుసగాతిరుమలలో పనిచేసిన మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డిని, మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్‌రెడ్డిని, వైవి సుబ్బారెడ్డిని, మాజీ సివిఎస్‌ఒ నరసింహాకిశోర్‌ను, అప్పటి తిరుమలలో పనిచేసిన సిఐలు జగన్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిని కూడా సిఐడి విచారణ చేపట్టింది. వీరందరి నుండి సేకరించిన వివరాలు, రాబట్టిన ఆధారాల వాంగ్మూలాలను రికార్డుచేసింది. ఆ రికార్డులను ,ఎవరి తప్పిదాలు, ఎవరి ప్రమేయం ఎంతవరకు ఉందనే విషయాలను సిఐడి హైకోర్టు ధర్మాసనంకు సమర్పించనున్నారు.వీటిని పరిశీలించిన తరువాత తదుపరి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి వెలువడించే ఆదేశాల ప్రకారం ఎవరెవరిని అరెస్ట్ చేస్తారనేది ఇప్పుడు పెద్ద సంచలనంగా మారింది.

భక్తులు కానుకలుగా సమర్పించిన వాటిని జాగ్రత్తగా కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తి ,అమెరికన్ డాలర్లు చోరీచేసినా చర్యలు ఎందుకు తీసుకోలేక పోయారని, పోలీస్ కేసు నమోదైన తరువాత చట్టప్రకారం చర్యలు తీసుకోలేక పోవడం,రాజీచేయడం వెనుక ఎవరి పాత్ర ఉందనే కోణంలో టిటిడి మాజీ పెద్దలను, పోలీసు అధికారులను సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ ప్రశ్నించి రాబట్టిన సమాచారం ఇప్పుడు కీలకం కానుంది. మాజీలు కూడా ఈ కేసులో ప్రమేయం ఎవరిదీ లేదని, చోరీ జరిగినవిషయం తనకు తెలియదని, తదుపరి పరిణామాలతో తనకెలాంటి సంబంధంలేదని పలు రకాలుగా సిఐడికి వాంగ్మూలం ఇవ్వడం కూడా జరిగింది. మరీ రేపు న్యాయమూర్తి ఇచ్చే ఆదేశాలపై తదుపరి సిఐడి చర్యలు ఏంటనేది ఉండబోతోంది.

# 12 మంది మృతి, 40 మందికి గాయాలు

>> కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబరు 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సిఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రుల్లో కొందరిపరిస్థితి విషమంగా మారడంతో మృతుల సంఖ్య పెరుగవచ్చని తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులు చిక్కుకున్నారు. స్థానికుల సహాయంతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మరోవైపు గాయపడిన 40 మందిని శివగంగై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంతమంది ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP కపిల్ చిట్స్ Visit Us: www.kapilchits.com 45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 300 పేజీలు: 16 వెల: 6.50



## అమరావతిలో భూగర్భ విద్యుత్ లైన్లు

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మాణం: మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి ప్రతి అంశంలోను ఆధునాతన పద్దతుల ప్రవేశ పెడుతున్నామని మానవ వనరులు శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలో పవర్ సప్లయిరంగంలో పలు మార్పులు, సంస్కరణలు చేపట్టామన్నారు. ప్రపంచ స్థాయి అండర్ గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా తెలిపారు. అండర్ గ్రౌండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వేగంగా రూపుదిద్దుకుంటోందని >>2

### తమిళనాట తుఫాన్ ఎఫెక్ట్..

## విమాన సర్వీసులు, విద్యా సంస్థలు బంద్

**చెన్నై, నవంబరు 30:** దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా పలు విమానసర్వీసులను రద్దుచేశారు. ఇండిగో, ఎయిరిండియాసంస్థలు ఇప్పటికే ప్రయాణికులకు సూచనలు జారీచేశాయి. ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో వివిధ జిల్లాలకు నడిచే 54 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు చెన్నై విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయానికి బయలుదేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను పరిశీలించుకోవాలని ఎయిరిండియా, ఇండిగో సూచించాయి. భారీవర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెన్నైతో సహా దక్షిణాది నగరాల నుంచి రాకపోకలు సాగించే సర్వీసులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది. దిత్వా ప్రభావం అటు ఆంధ్రప్రదేశ్; >>2



### రెండు బస్సులు ఢీ:

## 12 మంది మృతి

### 40 మందికి తీవ్ర గాయాలు

### శివగంగలో దుర్ఘటన

**శివగంగ(తమిళనాడు),నవంబరు 30:** తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా మరో బస్సు >>2

## నకిలీ మద్యం కేసు: కీలక నిందితుడు తలారి రంగయ్య అరెస్టు

**విజయవాడ, నవంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని నెలలుగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో మరో కీలక అరెస్టు జరిగింది. నకిలీ బ్రాండెడ్ మద్యం బాటిళ్లకు ఒరిజినల్ లాగా లేబుల్స్ సరఫరాచేసిన ఎ14నిందితుడు తలారి రంగయ్యను ఎక్సైజ్ శాఖ సిఐడి అధికారులు ఇవాళ అరెస్టు చేశారు. అరెస్ట్‌కు ముందు ముందస్తు బెయిల్ కోసం రంగయ్య ఎపి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ వ్యవహారాన్ని కింది కోర్టులోనే తేల్చుకోవాలంటూ హైకోర్టు ఆ పిటీషన్‌ను కొట్టివేసింది. తర్వాత విజయవాడలోని 6వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో కూడా ఆయన బెయిల్ పిటీషన్ రిజెక్ట్ అయింది. దాంతో ఎట్టకేలకు నేడు ఎక్సైజ్ అధికారులు రంగయ్యను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం తయారీ చైన్‌లో రంగయ్యదే కీలకపాత్ర అని పోలీసులు ఆరోపిస్తు >>2



# దూసుకొస్తున్న 'దిత్వా'

### నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

### చెన్నైకి దక్షిణాన 300 కి.మీ దూరంలో తుఫాన్ కేంద్రీకృతం

### గంటకు 70 కి.మీ. వేగంతో ఈదురుగాలులకు అవకాశం

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ నైరుతి బంగాళాఖాతం, ఉత్తర శ్రీలంక ప్రాంతాల్లో ఉత్తర వాయువ్య దిశగా కదులుతోంది. పుదుచ్చేరికి దక్షిణఆగ్నేయంగా 220 కిలోమీటర్లు, చెన్నైకు దక్షిణాన 300 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపు కదులుతోంది. ఇది ఉత్తరవాయువ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు సమీపంలో నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి విస్తరించే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలను అధికారులు వెల్లడించారు. ఉత్తర కోస్తాలో పలుచోట్ల రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా జల్లులు కురిసే అవకాశముంది. దక్షిణ కోస్తాలో అనేకచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండుచోట్ల భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 60-70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చని అధికారులు తెలిపారు రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. భారీ నుంచి అతి భారీవర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని >>2

# బాధ్యత మరిస్తే చర్యలే


### పార్టీ అవసరం తమకు లేదనుకొంటే బయటకు వెళ్లొచ్చు

### కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులకు సిఎం చంద్రబాబు హెచ్చరిక

### తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడిపై ఆగ్రహం

### మంత్రి సంధ్యారాణి పిఎ విషయంలోనూ సిఎం సీరియస్

### నేటి నుంచి టిడిపి కార్యాలయంలో కేడర్‌కు శిక్షణ తరగతులు



**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ్యులైన,మంత్రులైన బాధ్యతను విస్మరించి ప్రవర్తిస్తే వారి వ్యవహారంలో చాలా కఠినంగా వ్యవహరించడానికి వెనుకాడనని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎవ్వరు ఎలా ప్రవర్తిస్తున్నారో తాను నేరుగా తెలుసుకుంటున్నానని, తనను తప్పు చేసి మోసగించలేరని మండిపడ్డారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, వేధింపులకుపాల్పడినా సహించేదనిలేదని కఠినంగా ఉంటామని సిఎం చంద్రబాబు హెచ్చరించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు అప్రమత్తంగా ఉంటూ కుటుంబ సభ్యులు, వారి దగ్గర పనిచేసేవారు ఎలాంటి తప్పులూ చేయకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న కొందరు నాయకులు, పార్టీ కార్యాలయ సిబ్బందితో సిఎం చంద్రబాబు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రిదగ్గర పనిచేస్తున్న వ్యక్తిపై ఆరోపణలు వచ్చి, అంత ట్రోలింగ్ జరుగుతున్నప్పుడు వెంటనే తొలగించాలని స్పష్టంచేశారు. తప్పుడు ఆరోపణలైతే నిజం తేలే వరకు పక్కన పెట్టాల్సిందేనని అన్నారు. ఎంతటి వారైనా మహిళల విషయంలో ప్రవర్తన సరిగ్గా లేకపోతే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అనధికారిక పిఎ సతీష్ ఒక మహిళను వేధించినట్టు ఆరోపణలపై వెంటనే తొలగించకుండా తాత్సారం చేయడం సబబు కాదని సిఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుని ఎన్నిసార్లు హెచ్చరించినా ఆయన వ్యవహారశైలిలో మార్పు రాకపోవడంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తనను గెలిపించింది ప్రజలేనంటూ ఇటీవల మళ్లీ ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై సిఎం మండిపడినట్లు తెలిసింది. వ్యక్తిగతంగా బలవంతులమని, పార్టీ అవసరం తమకు లేదని భావించినవారు బయటకు వెళ్లి బల నిరూపణ చేసుకోవచ్చునని హితవు పలికారు. పార్టీతో అవసరం లేదనుకున్నప్పుడు సొంతగా పోటీ చేసి గెలవాల్సిందని >>2

### 2027 జూన్ 26 నుంచి

## గోదావరి పుష్కరాలు

### ఆగమ, వైదిక పండితుల ఏకాభిప్రాయం

**విజయవాడ, నవంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను 2027 జూన్ 26 నుంచి జులై 7వరకు నిర్వహించాలని ఆగమ, వైదిక పండితులు సూచించారు. ఈ మేరకు తేదీలతో కూడిన నివేదికను దేవాదాయ శాఖ ప్రభుత్వానికి పంపింది. ఈ నివేదికను అనుసరించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలున్నాయి. గోదావరి పుష్కరాలను ఏయే తేదీల్లో నిర్వహించాలనే దానిపై ఇటీవలన దేవాదాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలకు చెందిన ఆగమ,వైదిక పండితులు టిటిడి ఆస్థాన సిద్ధాం తితో కలిసి మొత్తం 18 మంది >>2



ఆదివారం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్. చిత్రంలో జెపి నడ్డా, రిజిజు తదితరులు

## సర్, ఢిల్లీ పేలుడుపై వాడి, వేడి చర్చలు!

### నేటినుంచి పార్లమెంటు

### సభ సజావుగా సాగడానికి సహకరించాలని విపక్షాలకు ప్రభుత్వం వినతి

### రాజ్‌నాథ్ అధ్యక్షతన అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబరు 30:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 19 వరకు అంటే 15 రోజుల పాటు సమావేశాలుజరుగనున్నాయి. సాధారణంగా జరిగే 20 సమావేశాలకంటే ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధంకాగా, ఓటరుజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఢిల్లీ పేలుడు నేపథ్యంలో జాతీయ భద్రత, రైతు సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఇవిఎంలు, ఎస్ఐఆర్, మావోయిస్టులపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి తదితరఅంశాలను లక్ష్యం చేసుకుని అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు అస్త్రశ >>2

## పరకామణి కేసు నివేదిక రెడీ

### నేడు హైకోర్టుకు సమర్పించనున్న సిఐడి

### జడ్జి ఆదేశాలపై అందరిలో ఉత్కంఠ

**తిరుపతి,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలుగా సమర్పించిన వాటిని చోరీచేసిన కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టిన సిఐడి అధికారులు ఆ నివేదికలను మంగళవారం(రేపు)హైకోర్టుకు సమర్పించనున్నారు. నవంబరు 6వతేదీ నుండి పలు కోణాల్లో ,పలువురిని విచారణ చేసి రాబట్టిన ఆధారాలు, వివరాలను రికార్డుచేసిన సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ బృందం నివేదికలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచనున్నారు. తదుపరి న్యాయమూర్తి ఎలాంటి ఆదేశాలిస్తారనేది అందరిలోనూ ఉత్కంఠతగా మారింది. 2023 ఏప్రిల్‌లో జరిగిన తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు దొంగతనం, ఆ తరువాత విజిలెన్స్ అధికారులు పట్టుకోవడం, తిరుమల వన్‌టౌన్ పోలీసు లకు అప్పగించడం జరిగింది. దీనిపై తదుపరి సమగ్రంగా చట్టప్రకారం నిందితుడు సివి రవికుమార్‌పై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, అప్పటి టిటిడి పెద్దలు లోక్‌అదాలత్ ద్వారా రాజీకుదుర్చుకున్నారు. ఈ వ్యవహారంలో నిందితుడునుండి 14కోట్ల విలువైన ఆస్తులు శ్రీవారికికానుకగా టిటిడి పెద్దలు రాయించుకోవడం పెద్ద వివాదాంశం గామారింది. 2023-24లో వైఎస్సార్సీ ప్రభుత్వం, >>2

## మారుతున్న రాష్ట్ర రూపురేఖలు: మంత్రి నారాయణ

**నెల్లూరు, నవంబర్ 30, ప్రబాతవార్త (వైద్యం):** ప్రజా ఆదరణతో కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే సీఎం చంద్రబాబు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టమని ఆదేశించినట్లు రాష్ట్ర అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన నెల్లూరులో సుడిగాలి పర్యటన చేపట్టారు.. దిత్వ తుఫాన్ హెచ్చరికలు ఉన్నప్పటికీ మంత్రి నారాయణ పలు ప్రాంతాల్లో పర్యటించి >>2




కృతజ్ఞత మూడు రూపాల్లో ఉంటుంది. అది గుర్తుంచుకోవడంలోనూ, మాటల వ్యక్తీకరణలోనూ, తిరిగి ఇవ్వడంలోనూ కనిపిస్తుంది.

-ఆర్ స్టీలీ

# మొక్కుబడి సదస్సు


ఎప్పటివలెనే ఈసారి కూడా 'కాప్' సదస్సు ఎలాంటి ప్రాధాన్యతా నిర్ణయాలు తీసుకోకుండానే అయిందనిపించింది. బ్రెజిల్‌లో బెలేమ్‌లో ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో'కాన్ఫరెన్స్ ఆఫ్‌పార్టీస్' 30వ సదస్సు జరిగింది. ఇంతవరకు జరిగిన 'కాప్ సదస్సు'లన్నిటిలో 2,3 తప్పితే వేరే ఏవిధమైన కీలక నిర్ణయాలు తీసుకోకుండానే మొక్కుబడిగా ముగిసాయి. 2030నాటికి శిలాజ ఇంధనాలపై ఆధారపడకుండా కాలుష్య ఉద్గారాలను తగ్గించుకునే క్రమంలో ఈ సదస్సులు జరుగుతున్నాయి. మితిమీరిన శిలాజ ఇంధన వినియోగం వల్ల ప్రపంచవ్యాప్తంగా వాయుకాలుష్యం బాగా పెరిగిపోవడమే ఇందుకు కారణం. పునరుజ్జీవన శక్తిని మూడు రెట్లు పరిణామానికి పెంచుకోవడమే లక్ష్యంగా జరిగే సదస్సులో 2015నాటి పారిస్ ఒప్పంద లక్ష్యాలపై ఆయా దేశాల పురోగతిని చర్చించుకునేవారం.కానిమారిన దేశ కాలమాన పరిస్థితుల రీత్యా ఏదేశం ఏమేరకు లక్ష్య సాధనకు చేరిందో చూసి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉద్గారాల విషయమై అమెరికా ఐరాస నిర్ణయాధికారాన్ని త్రోసిపుచ్చింది. ఆదిలో వాతావరణ ఒప్పందాల విషయంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించిన అమెరికా రానురాను సదస్సు నిర్ణయాలను విబేధిస్తూ వచ్చింది. అందుకే శ్వేత సౌధాధినేత ట్రంప్ ఆఖరుకి ఈ యేడాది మొదట్లో తమ దేశం పారిస్ ఒడంబడికలు 2015నుంచి బయటకు వచ్చేస్తున్నట్లు ఇకపై జరిగే సదస్సుల నిర్ణయాలతో తమకేమీ సంబంధం లేదని ట్రంప్ స్వయంగా చెప్పారు. గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాల విషయమేకాదు ఆర్థిక సంబంధిత అంశాలపై కూడా ఇతర దేశాలన్నీ స్పందించాయి.గత సదస్సులోనే భారత్,సౌదీ అరేబియాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. వర్ధమాన దేశాలకు బాగా నిధుల కొరత ఉంది. అభివృద్ధి చెందిన దేశాలతో వర్ధమాన దేశాలు చేతులు కలిపింది అందుకే. సదస్సుల్లోనూ, ప్రయోగాత్మకంగానూ ఎదురయ్యే సమస్యలను, సవాళ్లను ఎదుర్కోవడానికి ముందడుగు వేసేందుకు ఈసదస్సులే సహకరిస్తున్నాయి.వర్ధమాన దేశాలకు సదస్సు లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు అవసరమైన నిధులు లేవు. అమెరికా తాను ఇస్తానన్న నిధుల్లో తొలి విడత మాత్రమే ఇచ్చింది. తాజా పరిస్థితుల్ని బట్టి ఇకపై అమెరికా నుంచి నిధులు ఆశించలేదు. ఇది మిగిలిన దేశాలకు కూడా అవకాశంగా మారుతుంది. సమష్టి కృషి నినాదంతో ఈ సదస్సు జరిగినా ఫలితం చెప్పుకోడానికేమీ లేదనే చెప్పాలి. పారిస్‌వాగ్దానం అమలు, ఆచరణ క్రమంలో ప్రత్యేక దృష్టి సారించాలి. గ్లోబల్ క్లైమేట్ విషయంలో పర్యావరణ పరిరక్షణచర్యలు, క్లైమేట్ మార్పుపై తీసుకోదిగిన చర్యలు చర్చించుకోవాల్సి ఉంది. చర్విత చరణంగా పారిస్ 2015 ఒడంబడికల్లోని అంశాలనే చర్చించుకున్నాయి. వివిధదేశాల మధ్య ఐక్యత లోపించడం అంతకన్నా ముఖ్యంగా నిధుల లేమి గురించి చర్చలు సాగాయి. ప్రపంచ దేశాలు 1.5డిగ్రీల సెంటిగ్రేట్ ఉష్ణోగ్రతపెరుగుదలను నియంత్రించుకోవాల్సి ఉంది. శిలాజ ఇంధనాల వినియోగంలో కొన్నిసందేహాలకు నివృత్తిలేదు. భూగోళం వేడక్కడానికి శిలాజ ఇంధన వాడకమేనన్నది తేటతెల్లమైనా కొన్ని వర్ధమాన దేశాలు ఈ విషయంలో ఒక స్థిరమైన అభిప్రాయానికి రాలేదు. శిలాజ ఇంధనాల విషయమై సదస్సు ద్వారా కాక బయటి నుంచే వివిధ దేశాలు నిర్ణయం తీసుకుంటారని ప్రకటించడం వల్ల దాని గురించి చర్చించేదేమీ లేకపోయింది. కాగా వచ్చే యేడాది ఏప్రిల్‌లో మరో సదస్సు జరుగనుంది. ఆ సదస్సులో మరికొన్ని అంశాలమీద వివిధదేశాలు తమఅభిప్రాయాలు వ్యక్తం చేస్తాయి. వర్ధమాన దేశాలకు వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రస్తుతమున్న ఆర్థిక సహాయం పెంచే విషయంలో హామీ దొరకలేదు. ప్రస్తుతం వివిధ దేశాలు సమకూర్చిన నిధులు 12వేల కోట్ల డాలర్లు. కాగా మరో 30 వేల కోట్లకు పెంచాలి. అలా జరిగితేనే వాతావరణ సంక్షోభం నుంచి గట్టెక్కే పరిస్థితి లేదు. సంపన్న దేశాలు తొలుత ఎంతో ఔత్సాహిక, హామీలిచ్చినా తర్వాత నిధుల ప్రస్తావనలో పాల్గొనలేదు. ఇప్పుడు అమెరికా ధోరణి వలన రానున్న సదస్సు పర్యవసానం ఎలా ఉంటుందో చెప్పలేం. అభివృద్ధి దేశాల సహాయ నిరాకరణ వలన కర్బన ఉద్గారాలు తగ్గించడంలో ఎలాంటి పురోగతీ లేదు. పైగా ప్రకృతి బీభత్సాలు అడవుల విధ్వంసం కార్చిచ్చులు కారణంగా వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. శిలాజ ఇంధనాల సంగతిసరేసరి. ఇతరాత్ర ప్రకృతి పరిహాసాలు దేశీయుల్ని నవ్వులపాలు చేస్తోంది. ఇప్పుడు సదస్సు అటవీ ప్రాంతంలో జరిగిన విషయం తెలిసింది. సదస్సు వేదిక ఎంపికలో నిర్వాహకాలు మంచి ఆలోచన చేసినట్లు భావించాలి. దీనితో అడవుల నిర్మూలన గురించి వాటి పర్యవసానాల గురించి 92 దేశాలకు తెలియ చెప్పడమే ఇది. ఉష్ణమండల అరణ్యాల రక్షణ విషయమై వివిధదేశాలకు తేటతెల్లం చేయాలన్న ఉద్దేశంతో బ్రెజిల్ ఏకంగా ఈ సదస్సును తమ దేశంలోని అటవీప్రాంతంలో సదస్సు నిర్వహించడంలోని ఔచిత్యమేమిటో దాదాపు సదస్సు దేశాలన్నీ అర్థం చేసుకున్నాయి. దీంతో నిర్వాహకుల లక్ష్యం నెర వేరినట్లే వాతావరణ మార్పుల నేపథ్యంలో వివిధ దేశాలు తమ ప్రణాళికలు, ఆచరణ యోగ్యతలను ప్రకటిస్తారని అనుకున్న వారికి వాటి తాలూకు ఛాయలేవీ కనబడుటలేదు. అడవులు, మూలవాసుల రక్షణకు ఉష్ణమండల అరణ్యరక్షణకు 2500కోట్ల డాలర్ల నిధిని ప్రతిపాదించినా 660 కోట్ల డాలర్లను పొందగలిగింది. వాతావరణ ప్రకృతి సంరక్షణ నిధుల నుంచి పది శాతం వినియోగించుకునేందుకు సదస్సు అంగీకరించింది. చెప్పాలంటే సదస్సు నిర్వాహకులు తమ లక్ష్యాన్ని ఎంతో కొంత సాధించుకున్నట్లే.

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### వరి ఎగుమతులపై వెనుకడుగు

తెలంగాణలో ఈ ఏడాది వరిఉత్పత్తి సుమారు 80 లక్షల మెట్రిక్ టన్నులు దాటింది. రైతులు భారీగా సాగు చేసి మంచి దిగుబడి సాధించినా,అంతర్జాతీయ మార్కెట్లో వరి ధరలు పడిపోవడంతోరాష్ట్రం ఎగుమతులపై నిర్ణయాత్మక అడుగు వేయలేకపోయింది. ఈ పరిస్థితి రైతుల ఆశలను దెబ్బతీసేలా మారింది.వరిఎగుమతులపై రాష్ట్ర ప్రభుత్వం గతంలోప్రత్యేక దృష్టిపెట్టినా, ఈసారి మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఆ నిర్ణయం నిలిచిపోయింది.ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు తగ్గటానికి ప్రధాన కారణాలు ఆసియాదేశాల్లో పెరిగిన దిగుబడులు, గ్లోబల్ డిమాండ్ తగ్గుదల, రవాణా ఖర్చుల్లో మార్పులు. ఈ ప్రభావం నేరుగా భారత రాష్ట్రాలకు, ముఖ్యంగా వరి ప్రధాన పంటగా ఉన్న తెలంగాణకు పడింది. లాభాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పుడు ఎగుమతులు చేపట్టడం ఆర్థికపరంగా భారమవుతుందనే భావన ప్రభుత్వాన్ని వెనక్కి నడిపింది.ఇప్పటికే రైతు కష్టపడి పండించిన ధాన్యంమార్కెట్లో ధరఅందక ఆందోళన వ్యక్తమవుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### నిధులు పెంచాలి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంఅంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ కు గ్రాట్యుటీ ఇవ్వాలి.45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కార్మికచట్టాల పరిధిలోకి తీసుకురావాలి. ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ పేరుతో ఐసీడీఎస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే విధానాలను కేంద్రప్రభుత్వం అవలంబిస్తోంది. నాలుగు లేబర్ కోడ్‌లనురద్దుచేయాలని,అంగన్వాడీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి వారి హక్కుల సాధన, సమాన పనికిసమానవేతనంవంటిసమస్యలపైకేంద్రంస్పందించాలి

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### వ్యాక్సిన్లు ప్రమాదకరం

వ్యాక్సిన్లు ఉపయోగించడం ప్రమాదకరమని అమెరికాకు చెందిన ప్రముఖ ఫైజర్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ మాజీ వైస్ చాన్సలర్ మైఖేల్ యాడ్సి పేర్కొన్నారు. మందులు వాడడం, వ్యాక్సిన్లు తీసుకోవడం ప్రమాదకరం. సరైన ఆహారం, వ్యాయామం, విశ్రాంతి నిజమైన మందులుఅని ప్రజలు గుర్తించాలి. జంక్ ఫుడ్ తక్కువగా తినాలి.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ

### సంస్థలను నిందించడం భావ్యంకాదు

ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా రాకపోతే, ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ తక్షణం ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలను నిందించడం ఒక సులభ మార్గంగా తీసుకుంటున్నాయి. అయితే ఇండియా కూటమి కీలక నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఇచ్చిన సూచన ఈ సందర్భంలో ప్రత్యేకప్రాధాన్యం పొందుతోంది.బీహార్‌లో మహాకూటమి ఎదుర్కొన్నపరాజయాన్ని ఆయనస్పష్టంగా విశ్లేషిస్తూ, ఎన్నికల విజయానికి ప్రజాసంక్షేమ పనులు,సామాజిక ఐక్యత, స్పష్టమైనరాజకీయ సందేశం చివరి వరకూ నిర్వహణలో అంకితభావం అవసరమని చెప్పారు.బీహార్‌లో మహాకూటమి చేసిన తప్పులు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఆలస్యం, భాగస్వామ్య పక్షాల మధ్య పోటీ, అసమన్వయం, బలహీన ప్రచారం. ఓటరుకు ఒకే సందేశం అందించడంలో, ఒకే దిశగా పనిచేయడంలో విఫలమవడం వారి పెద్ద వైఫల్యం. ప్రతిపక్షం ఎన్నికల ముందు మాత్రమే చురుకుదనం చూపడం ప్రజలకునమ్మకాన్ని కలిగించదు.నిరంతరం ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం, ప్రత్యామ్నాయాలను చూపించడం, ప్రజా సమస్యలపై కేంద్రీకృత ధోరణి చూపించడం ప్రతిపక్ష ధర్మం.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు న్యాయం చేయాలి

వికలాంగులకు అన్యాయం జరిగి ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పెండింగ్ దరఖాస్తులు 3 డిసెంబర్ 2025 ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పరిష్కారం చేయాలి.రెవిన్యూ డిపార్ట్మెంట్‌లో వికలాంగుల ఇండ్ల స్థలాల కబ్జాలు, వికలాంగులకు సంబంధించి అప్పులివ్వాలి.2016వికలాంగులచట్టంఅమలుచేయాలి.ప్రభుత్వ కార్యాలయంలోకూడా వికలాంగుల దినోత్సవం నిర్వహించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### రైళ్ల సంఖ్యను పెంచాలి

చాలా రూట్‌లలోపగటిపూట రైళ్లు అంతంతమాత్రమే ఉన్నాయి. ప్రతి సామాన్యుడు రైలుప్రయాణం కోరుకుంటున్నాడు. ప్రయాణికులకు తగ్గట్టు పగటి పూట రైళ్లు లేకపోవడం శోచనీయం. మనకు స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నా ఇంకా అరకొర రైళ్లుఉండటం విస్మయం కలిగిస్తుంది. రైలుమార్గం ఉన్న రూట్‌లలో పగటిపూట పలురైళ్లను నడుపుటకు చర్యలు తీసుకోవాలి. కనీసం పలు రైళ్లను ఆ మార్గం గుండా మళ్లించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వచ్ఛమైన గాలి 'తెర' తీయలేరా?

*నగరంలోని 16పర్యవేక్షణ కేంద్రాల మధ్య400కన్నా ఎక్కువ ఎంక్యూఐ నమోదైంది. ఒక చోటైనా గాలి చలనం సరిగ్గా లేదు. పైగా శీతాకాలం గాలి నాణ్యత ప్రమాదకరస్థాయిలోకి చేరిపోయింది. ఢిల్లీ ప్రజలు శుద్ధమైన ప్రాణవాయువును,స్వచ్ఛమైన గాలిని కోరుకోవడమే తప్పా! అనేపరిస్థితి చర్చనీయాంశంగా ఉంది. పంటలు పండించి అన్నప్రసాదాన్ని అందిస్తున్నాడుకదా! అని పద్ధతికివిరుద్ధంగా పంటవ్యర్థాలు తగలబెడుతుంటే చూస్తూ ఊరుకోగలమా? అన్న సుప్రీం ధర్మాసనమే తాజాగా కాలుష్య నివారణకు ఇతరత్రా విధానాలపై సమీక్షిద్దాం. అని విశేషంగా యోచిస్తోంది.యేటా చలికాలం రాగానే ఈ వాయుకాలుష్యం నగరప్రజలపై విషం చిమ్మటాన్ని ఎవరూ హర్షించడంలేదు.తాము అనారోగ్యంతో కునారిల్లాల్సిందేనా?అని నిట్టూర్పుల మాత్రమే వినబడుతున్నాయి.కేవలం ఢిల్లీలో విద్యుత్ వాహనాలు ప్రవేశపెట్టడం వల్లనో, పంటవ్యర్థాల దహనంపై నిషేధం విధించడం వల్లనో ఢిల్లీ కాలుష్యానికి పరిష్కారం దొరుకుతుందని చెప్పలేం.*

వరిగొండ కాశీవిశ్వేశ్వర రావు

అత్యంత నివాస యోగ్యమైన టాప్ 100 నగరాల్లో ఢిల్లీ 54వ స్థానంలో ఉండి,మౌలిక వనరులకు సంబంధించి ఇక చూసుకోనక్కర్లేని నగరంగా వాసికెక్కింది. 2026 ప్రపంచ ఉత్తమ నగరాల ఎంపికలో జరిపిన అధ్యయన నివేదికలో రాజధానికి ఆ రకమైన ఖ్యాతి దక్కింది. అన్నీ బాగుండినా అయిదోతనమే తక్కువన్నట్లు ఢిల్లీని కాలుష్యం కమ్మేసి అక్కడ నివాసితులకు మతిస్థిమితం లేకుండా చేస్తోంది. నిన్నగాక మొన్న ఢిల్లీకాలుష్యాన్ని తగ్గించాలంటూ ఢిల్లీలోని ఇండియా గేట్‌వద్ద జననిరసన వ్యక్తంచేశారు. ఇదేమి నిన్నో ఇవాళో పుట్టుకొచ్చిన సమస్యకాదు. దశాబ్దాల తరబడి ఉన్నదే.పాలకులు ఎన్ని చేసినా కాలుష్యకాసారాలు రాజధానిని వదిలిపెట్టడం లేదు. ఎంక్యూఐ నాలుగువందలు దాటిపోతోంది. ఢిల్లీ కాలుష్యం తగ్గించే విషయంలో పాలకులు చేయని ప్రయత్నంలేదు. అప్రయత్నంగా దేశ అత్యున్నత ధర్మాసనం కూడా తమ జోక్యంవల్ల ఢిల్లీ కాలుష్యానికి అడ్డుకట్ట పడుతుందేమోనని భావించింది. అంతర్జాతీయ కాలుష్య బృందాలు, సుప్రీం నియమించిన అమికస్ క్యూరీలు ఎన్నో నివేదికలిచ్చినా అవేమీ కాలుష్య నివారణకు పనికి రాలేదు. చివరికి సుప్రీం కోర్టు కూడా కాలుష్య నియంత్రణకు చట్టాలకు అందని పరిష్కారంగా గురించి, ప్రత్యామ్నాయలు ఆలోచించాలని నిర్ణయించింది. ఢిల్లీ కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ద్వారా విశ్వప్రయత్నం చేసినా ఫలితం సున్నా. తక్కువ కాలుష్య నగరాలకు ఈ పథకం లక్ష్యాలకు లోబడి భారీగా కేటాయించారు. యథావిధిగా నిధులు ఖర్చయిపోయినా ఫలితం దక్కలేదన్నది నిర్వివాదాంశం. తాజా పరిస్థితులే ఆ అంశాన్ని తెలుపు తున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ,వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమంతో 2024 నాటికి వాయు నాణ్యతా సూచిక అమలులో కాలుష్య రేణువుల పి.ఎం 20 నుంచి 30 శాతానికి తగ్గించే ప్రయత్నం. గాలిలో పెరిగిన వాయు కాలుష్య రేణువులు పీల్చినప్పుడు లేదా శోషణ కలిగినప్పుడు ప్రజలెవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులెదురౌతాయి. ఇప్పుడు ఢిల్లీలో జరిగిందిదే. అతిపెద్ద సంఖ్యలో శ్వాసకోశరోగులు ఆసుపత్రుల పాలయ్యారు. ఘన, ద్రవ, కాలుష్య అణువులు ప్రమాదస్థాయిలో గాలిలోకి చేరిపోయి తేలియాడుతున్నాయి. పర్టిక్యులేట్ మేటర్ 10 సురక్షిత స్థాయిని దాటిఉంది. ఇదే సమయంలో దేశంలోని 131నగరాలలో ఈ బాపతు కాలుష్యాన్ని నియంత్రించేందుకు నిధులిచ్చినా వాటిని రోడ్డుమీద దుమ్ము తొలగించడానికి మాత్రమే వినియోగించారు. అప్పట్లోనే ఈరకమైన కాలుష్యాని కన్నా అతి ప్రమాదకారి పంట వ్యర్థాలే నని మరో నిర్ధారణకొచ్చారు. బయోమాస్‌గా పేర్కొనబడే పంట వ్యర్థాల విషయంలో రైతాంగం తమ బాధ్యతను విస్మరిస్తున్నారనే ఆందోళన కూడా ప్రధానంగా పాలకుల దృష్టికి వచ్చింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని ఇతర రాష్ట్ర ప్రాంతాలు హర్యానా, పంజాబ్ వంటి రాష్ట్రాలో పంటల సాగు పూర్తయ్యాక పంట వ్యర్థాలను చేలోనే తగలబెట్టడం ఆనవాయితీ. దానివలనే ఢిల్లీకాలుష్యం పెరిగిపోతోందన్న ఏకైక ఆలోచనతో పాలకులు చేపట్టిన కార్యాచరణలో భాగంగా అలా చేలోపంట వ్యర్థాలను తగలబెట్టిన భారీ మొత్తాల్లో జరిమానాలువేశారు. అయినా వారిని కట్టడిచేసే వ్యవస్థను రూపొందించలేకపోయారు. చేలో దహనాల నివారణకు దాదాపు 15 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం వ్యయపరిచినా, కనీస స్థాయిలో కూడా వాటిని నిర్మూలించలేకపోయారు. ఉత్తరాది రాష్ట్రాలలో రైతులు తమ చేలలో పంట మార్పిడి వలన పంట వ్యర్థాల స్థాయి తగ్గించడానికి వీలవుతుందని



భావించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ సంస్థ చైర్ ప్రొఫెసర్ సూచనల మేరకు అలాంటి ప్రయత్నామూ జరిగింది. ఆ ప్రాంతంలోని భారీ పరిశ్రమలు సైతం కాలుష్యనివారణ నిబంధనలు పాటించడంలో విఫలమయ్యాయి. ప్రపంచంలోని అత్యంత కాలుష్యనగరాల్లో ఢిల్లీ ఇప్పటికే తనస్థానం నుంచి తప్పుకోలేకపోయింది. కేవలం ఢిల్లీ వంటి ప్రధాన నగరాలు,పారిశ్రామిక నగరాలు,జల,వాయు, ధ్వని కాలుష్యాలలో ఏమాత్రం స్వచ్ఛతస్థాయిని దక్కించుకోలేని పరిస్థితుల్లో ప్రపంచకాలుష్య భరిత దేశాలలోఇండియా ఐదో స్థానాన్ని చేరుకుంది. ఇటీవలనే 'క్లౌడ్‌బరస్' ప్రక్రియ కోసం కోట్లు వెచ్చించినా కనీస ఫలితాలను కూడా రాబట్టలేకపోయింది. ప్రపంచంలోనే కాలుష్య ఉద్గారాలను 45 శాతం తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్న భారతదేశం హరిత ఇంధనాల వినియోగాన్ని పెంచుకునేందుకు ఎన్నో నిర్ణయాలు తీసుకోవడంలో ముందుంది. అయినా ఢిల్లీకాలుష్యాన్ని లొంగదీసుకునే ఏ ప్రణాళికను జయప్రదం చేసుకోలేకపోతోంది. ఇక్కడ గాలికాలుష్యం ప్రజల ఆయుర్దాయం, ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపిస్తోంది. ఈ మధ్య వార్తల్నిబట్టి అక్టోబరు నెలలో ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలోని 80 శాతం ఇళ్లల్లోకి విషపు గాలిసోకిందని సమాచారం.తాజాగా స్పోర్ట్స్ యాక్టివిటీస్ మీదనిషేధం విధిస్తూ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీ స్కూల్స్ చలికాలంలో ఎక్కువస్థాయిలో స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించడం ఆనవాయితీ. కాలుష్యం పెరిగిన రీత్యా నవంబరు, డిసెంబరు నెలల్లో వాటిని నిర్వహించడాన్ని నిషేధించినట్లు ఢిల్లీలోని అన్ని స్కూళ్లకు ఉత్తర్వులు పంపింది. గాలి ప్రాణాంతకంగా మారిన పరిస్థితులుమెండుగా కన్పిస్తున్నందున ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రోజు విడిచి రోజు కార్యాలయాల్లో విధి నిర్వహణకు రావాలని, మిగిలిన రోజుల్లో ఇంటి నుంచే పనులు నిర్వహించాలనే వెసులుబాటునిచ్చింది. ఒకపక్క కాలుష్యం మరో పక్క పొగమంచు ఢిల్లీ ప్రజల్ని వేధిస్తున్నాయి. గత యేడాది ఇదే నెలలో పంట వ్యర్థాలు దహనం చేయడంతో ఎగసిపడిన మంటల నుంచి కాలుష్య రేణువులు జనాన్ని చిరాకుపెట్టాయి. ఉత్తరాది రాష్ట్రాలలో పంట వ్యర్థాలదహనం నిరాఘాటంగా సాగుతాయనడంలో అతిశయోక్తి లేదు. రైతులెవరూ ఇలాంటి వాటివిషయంలో వచ్చిన హెచ్చరికలేమీ లక్ష్యపెట్టరు. జరిమానాలకు, కేసులకు భయపడరు. వారికి కావలసింది ఇస్తేతప్ప మాటవినే పరిస్థితి లేదు.రైతాంగానికి కావలసిందేమిటి? అవన్నీ సమకూర్చినా కాలుష్య నివారణకు తగు హామీలుకానీ భరోసాలు కానీ ఇవ్వలేని పరిస్థితి ఉంది. అప్పట్లోపంట దహనాలకుతోడు దీపావళి బాణసంచా కాల్చడంవలన ఏర్పడిన దహన వ్యర్థాలు అవశేషాలు కూడా ప్రమాదకారకమే. ఆ సమయంలో ఢిల్లీతోసహ ఏడునగరాల్లో కాలుష్యస్థాయి ఘనమీటర్‌కు 500 మైక్రో గ్రాముల స్థాయికి పెరిగిపోయింది. మళ్లీ ఈయేడాది అదే సమయంలో ఇప్పుడుపరిస్థితులు చేయిదాటి పోకుండా జాగ్రత్త పడాలన్నా పాలకులకు తోచడంలేదు. మన అవస్థలుచూసి ఇటీవలనే చైనావారు మనకు బాసటగా ఉంటామని, కాలుష్య నియంత్రణలో చైనా అనుభవాలు ఇండియాకు పనికి వస్తాయని ప్రతిపాదించింది. ఉత్తరాది రాష్ట్రాలను ప్రధాని సంప్రదించి ఇందుకు వారు సహకారం తీసుకోవాలని పాండిచ్చేరి మాజీ గవర్నర్ కిరణ్‌బేడీ విజ్ఞప్తిచేశారు. భగవత్ సంకల్పిత, మానవ ప్రేరేపిత పరిస్థితులను ఏమేరకు సరిచేయగలమన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఢిల్లీలో మాస్కులు, ఎయిర్ ప్యూరిఫైయర్‌ల వినియోగం ఎక్కువగానే ఉంది. ప్రస్తుత వాతావరణ కాలుష్యాన్ని కేంద్ర కాలుష్యనియంత్రణ మండలి 'వెరీపూర్' కేటగిరి కింద వర్గీకరించింది.నగరంలోని 16పర్యవేక్షణ కేంద్రాల మధ్య400కన్నా ఎక్కువ ఎంక్యూఐ నమోదైంది. ఒక చోటైనా గాలి చలనం సరిగ్గా లేదు. పైగా శీతాకాలం గాలి నాణ్యత ప్రమాదకరస్థాయిలోకి చేరిపోయింది. ఢిల్లీ ప్రజలు శుద్ధమైన ప్రాణవాయువును, స్వచ్ఛమైన గాలిని కోరుకోవడమే తప్పా! అనేపరిస్థితి చర్చనీయాంశంగా ఉంది. పంటలు పండించి అన్నప్రసాదాన్ని అందిస్తున్నాడు కదా!అని పద్ధతికివిరుద్ధంగా పంటవ్యర్థాలు తగలబెడుతుంటే చూస్తూ ఊరుకోగలమా?అన్న సుప్రీం ధర్మాసనమే తాజాగా కాలుష్య నివారణకు ఇతరత్రా విధానాలపై సమీక్షిద్దాం.అని విశేషంగా యోచిస్తోంది. యేటా చలికాలం రాగానే ఈ వాయుకాలుష్యం నగర ప్రజలపై విషం చిమ్మటాన్ని ఎవరూ హర్షించడం లేదు. తాము అనారోగ్యంతో కునారిల్లాల్సిందేనా? అని నిట్టూర్పులు మాత్రమే వినబడుతున్నాయి.కేవలం ఢిల్లీలో విద్యుత్ వాహనాలు ప్రవేశపెట్టడం వల్లనో, పంట వ్యర్థాల దహనంపై నిషేధం విధించడం వల్లనో ఢిల్లీ కాలుష్యానికి పరిష్కారం దొరుకుతుందని చెప్పలేం. ●

# రిటైర్మెంట్ బకాయిల చెల్లింపులు ఎప్పుడు?



మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా పనిచేసిన ఉద్యోగులే నేడు అదే ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలవుతున్నారు. మూడు నుంచి నాలుగు దశాబ్దాల పాటు సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు చట్టబద్ధంగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటికీ అందకపోవడం రాష్ట్ర పాలనను ప్రశ్నార్థకంగా నిలిపింది.2024 మార్చి నుంచి పదవీ విరమణ చేసిన సుమారు 14 వేల మందికిపైగా పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు నెలల తరబడి నిలిచిపోవడం కేవలంపరిపాలనా లోపం కాదు! మానవీయ వైఫల్యం. ఉద్యోగి రిటైర్ అయిన రోజు ప్రభుత్వం అతడిని గౌరవంగా ఇంటికి సాగనంపాలి.ఆ సమయంలో ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, కమ్యుటేషన్, టీఎస్‌జీఎల్ఐ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ వంటి మొత్తాలు ఉద్యోగి ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఇచ్చేవి కావు. తన జీవన కాలంలో నెలనెలా జీతం నుంచి మినహాయించుకున్న సొమ్మే. అవి ఆలస్యం కావడం అంటే? వృద్ధాప్యంలో పెన్షనర్లను మనోవేదనకు గురి చేయడమే. పెన్షనర్ అనగానే ఈ దేశంలో ఇప్పటికీ 'భారం' అన్న దృక్కోణం ఉంది. కానీ వాస్తవంగా చెప్పాలంటే ప్రభుత్వ వ్యవస్థను నిలబెట్టిన వేర్లు పెన్షనర్లే. పాఠశాలల్లో విద్యాబోధన నుంచి రెవెన్యూ కార్యాలయాల వరకు, పోలీస్ స్టేషన్ల నుంచి జిల్లా పరిపాలన వరకు, వ్యవస్థలను నడిపించిన వారు పదవీ విరమణ అనంతరం మాత్రం పరాయి వారిగా మారుతున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం కావడం కారణంగా వృద్ధ పెన్షనర్లు అప్పుల ఒత్తిళ్లలో చిక్కుకుంటున్నారు. ఇంటి అవసరాల కోసం, వైద్య చికిత్స కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఆశించిన సొమ్ము రాకపోవడంతో బ్యాంకుల ఈఎంఐలు, ప్రైవేట్ అప్పుదారుల వేధింపులు భరించలేమనే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ మానసిక వేదన చివరకు ప్రాణాంతకంగా మారి ఇప్పటివరకు సుమారు 26 మంది పెన్షనర్లు మరణించారన్న విషయం సమాజాన్ని కలచివేసే అంశం.ఇన్ని జరు





గుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉండటం అమానవీయం. ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవడానికైనా పాలకులు సిద్ధంగా లేనట్లే కనిపిస్తోంది. 'ఆర్థిక లోటు' అన్న ఒకే ఒక వాదన పెన్షనర్ల హక్కులపై దాడి చేసే ఆయుధంగా మారింది. ఆశ్చర్యకరమేమంటే – సేవ పేరుతో రాజకీయాలకు వచ్చి ఒక్కొక్కరు రెండు మూడు పెన్షన్లు తీసుకుంటున్న వారి వేతనాలు, అలవెన్సులు, అధికార విలాసాలకు ఈ ఆర్థిక లోటు అడ్డు రావడం లేదు. పెన్షనర్లు ప్రజాస్వామ్య పద్ధతిలోనే తమ గోడును వినిపించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయానికి వినతిపత్రాలు అందించారు. 'సమస్య వాస్తవమే, పరిష్కరించాల్సిందే" అనే మాటలు వినిపించాయి. కానీ చర్యలు మాత్రం కనిపించలేదు. చివరకు హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో నిర్వహించిన ధర్నాలో వేలాది వృద్ధ పెన్షనర్ల గుండెల్లోని బాధ రోడ్డుమీదకు వచ్చింది. మా బకాయిలనుఇవ్వండి మమ్మల్ని చంపవద్దు' అన్న ప్లకార్డులు ఈ రాష్ట్ర ప్రజాపాలనకు అద్దం పట్టాయి.ప్రజాస్వామ్యంలో పోరాడలేని వృద్ధుల సమస్యలకు స్వరంఇవ్వాల్సిన బాధ్యత మీడియా పై ఉంది. కానీ పెన్షనర్ల విషయంలో ఆ బాధ్యత ఎక్కడో తప్పిపోయింది. ఇది వ్యవస్థల వైఫల్యం కాకపోతే మరేమిటి? తమ వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వానికి వినతులు సమర్పించినా స్పందన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యాన్ని మరింత స్పష్టం చేస్తోంది. పెన్షనర్లు అడుగుతున్నది దానం కాదు. వారి శ్రమకు లభించే న్యాయమైన హక్కు మాత్రమే. ప్రజాస్వామ్యంలో పాలకులు గుర్తుంచుకోవలసిన మూల సూత్రం ఇదే. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం అనేది ఒక ఆర్థిక నిర్ణయం కాదు,ఒక మానవతా పరీక్ష.పాలకులే తాము చెప్పుకున్నట్టుగా తల్లిదండ్రులపట్ల బాధ్యతను గుర్తిస్తే, జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన పెన్షనర్లు కూడా తల్లిదండ్రులాంటి వారేనని గుర్తించాలి. ఇకైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్‌లోఉన్న రిటైర్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.మరింత ఆలస్యం జరిగితే జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిఉంటుంది. ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం వృద్ధులు రోడ్ల మీద నిలబడాల్సి వస్తే, అదిపాలన ఓటమి. ఆ ఓటమిని ఒప్పుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా!.లేదంటే? ఇప్పటికైనా మానవీయ నిర్ణయం తీసుకొని పెన్షనర్ల కన్నీళ్లకు ముగింపు పలకాలి. ●

# బయోబ్యాంకింగ్ జన్యు శాస్త్రంలో ముందడుగు

డా. కృష్ణ కుమార్ వేపకొమ్మ

ఆరోగ్య రంగంలో వేగంగా జరుగుతున్న మార్పుల నేపథ్యంలో, 'బయోబ్యాంక్' అనే భావన వైద్య రంగంలో కొత్త ప్రాధాన్యం సంతరించుకుంది. మనుషుల నుంచి సేకరించే రక్తం, కణాలు వంటి జీవ నమూనాలను భద్రపరచి, వాటికి సంబంధించిన వ్యాధుల కారణాలు, జన్యు ప్రభావాలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను అర్థం చేసుకోవడానికి వినియోగించడం ఇప్పుడు పరిశోధనలో ఒకముఖ్య భాగంగా మారింది. 1996లో స్టెఫెన్ లాఫ్ట్ హెన్రిక్ పౌల్సెన్ 'బయోబ్యాంక్' అనే పదాన్ని పరిచయం చేసిన తర్వాత, ఈ రంగం ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా తన జన్యు వైవిధ్యాన్ని శాస్త్రీయ పరిశోధన కోసం వినియోగించేందుకు కీలకమైన అడుగు వేసింది. ఫీనోమ్ ఇండియా నేషనల్ బయోబ్యాంక్ దేశంలోని వివిధ ప్రాంతాలు, సమాజాలు, సాంస్కృతిక నేపథ్యాలు, జీవనశైలి అలవాట్లు, సామాజిక-ఆర్థిక పరిస్థితులను ప్రతిబింబించే జన్యు, ఆరోగ్య డేటాను సేకరిస్తోంది. యుకే బయోబ్యాంక్ నమూనాను భారత ఆరోగ్య అవసరాలకు సరిపోయేలా మార్చుకొని, దేశవ్యాప్తంగా 10,000 మంది నుంచి నమూనాలు సేకరించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోంది. ఈ డేటా ద్వారా భారతీయుల ఆరోగ్య ప్రత్యేకతలు, వ్యాధుల ప్రమాదాలు, వాటి వెనుక ఉన్న జన్యు-పర్యావరణ ప్రభావాలపై మరింత స్పష్టమైన గణాంకపరమైన అవగాహన లభిస్తోంది. భారత జనాభాలో కనిపించే ఆరోగ్య నమూనాలు ఎన్నాళ్లుగానో అంతర్జాతీయ పరిశోధకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తక్కువ బరువులోనే మధుమేహం రావడం, హృద్రోగాలు తక్కువ వయస్సులోనే కనిపించడం, ఒకే వ్యాధి వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు రీతుల్లో కనిపించడం వంటి విషయాలకు ఇంకా స్పష్టమైన శాస్త్రీయ కారణాలు పూర్తిగా బయటపడలేదు. ఈ నేపథ్యంలో, జాతీయ బయోబ్యాంక్ సేకరిస్తున్న దీర్ఘకాలిక డేటా జన్యు పర్యావరణ కారకాలు కలిసి ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయో అర్థం చేసుకోవడంలోసహాయపడుతోంది. క్యాన్సర్, హృద్రోగాలు, మధుమేహం,అరుదైన జన్యు రుగ్మ



తల పరిశోధనలో బయోబ్యాంక్‌లు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. సిఆర్ఐఎస్‌పిఆర్ ఆధారిత జీన్ థెరపీలు, అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత నిర్ధారణ మోడళ్లకు కావాల్సిన పెద్ద పరిమాణంలో జన్యుడేటాను ఇవే అందిస్తాయి. కొవిడ్-19 చేపట్టిన జీనోమ్ సీక్వెన్సింగ్ భారత శాస్త్రీయ సామర్థ్యాన్ని స్పష్టంగా చూపించింది. ఇదే విధంగా, ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న నేషనల్ బయోబ్యాంక్ భవిష్యత్ వైద్య పరిశోధనలు, ఖచ్చితమైన నిర్ధారణ పద్ధతులు కొత్త చికిత్సా ఆవిష్కరణలకు ఒక స్థిరమైన ఆధారంగా నిలుస్తోంది.బయోబ్యాంకింగ్ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, గోప్యత నైతికతకు సంబంధించిన సవాళ్లు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023 వ్యక్తిగత డేటా రక్షణకు ఒక ప్రాథమిక వ్యవస్థను అందించినా, జెనోమిక్ డేటా వంటి అత్యంత సున్నితమైన సమాచారానికి అవసరమైన ప్రత్యేక మార్గదర్శకాలు ఇంకా పూర్తిగా రూపుదిద్దుకోలేదు.అంతర్జాతీయ పరిశోధనల కోసం డేటాను పంచుకునే సమయంలో పారదర్శకత చాలాముఖ్యం.ఎందుకంటే బీమా సంస్థలు లేదా ఉద్యోగదాతలు ఈ సమాచారాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల నమ్మకాన్ని కాపాడేందుకు కమ్యూనిటీ భాగస్వామ్యం, అలాగే డేటా ఎలా ఉపయోగించబడుతుందో స్పష్టంగా వివరించడం అత్యవసరం. హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభమైన భారత తొలి జంతు స్టెమ్‌సెల్ బయోబ్యాంక్ దేశం బయోటెక్నాలజీ రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ కేంద్రాన్ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ నిర్వహిస్తోంది. వివిధ జంతు జాతుల నుంచి స్టెమ్ సెల్స్‌ను సేకరించి భద్రపరచడం ద్వారా వెటర్నరీ వైద్యం, కల్చర్డ్ మీట్ పరిశోధనలు, జీవవైవిధ్య సంరక్షణ, వ్యాధి నమూనాల అధ్యయనాలకు ఇది అవసరమైన ఆధారాలను అందిస్తోంది. ఇలాంటి సదుపాయాలు పెరగడం వల్ల భారతదేశంలో ఆరోగ్య పరిశోధనలు భవిష్యత్ చికిత్సా విధానాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఖచ్చితమైన నిర్ధారణలు, వ్యక్తిగతీకరించిన చికిత్సలు వ్యాధులను ముందుగానే గుర్తించే పద్ధతులు ఇవి అన్నీ బయోబ్యాంక్‌ల ద్వారా లభించే సమాచారంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. శాస్త్రీయ బాధ్యత, నైతికత, గోప్యత ప్రజల విశ్వాసం బలంగా కొనసాగితే, బయోబ్యాంకింగ్ భారత ఆరోగ్య వ్యవస్థకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే ఒక ప్రధాన శక్తిగా నిలుస్తుంది. ●

1-12Pg5.qxd:1-12Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# జన్‌జడ్ సంకల్పం వికసిత్ భారత్‌కు కీలకం

## వివిధరంగాల్లో యువత అద్భుత ప్రతిభ..

## ఎంతో స్ఫూర్తినిచ్చిన నవంబరు నెల: మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 30:** ఇస్రో డ్రోన్ కాంపిటీషన్‌లో జెన్‌జడ్ యువత కనబరిచిన పట్టుదల నేటి యువతరానికి మరింత స్ఫూర్తి అని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. అంగారక గ్రహంలో ఎదురయ్యే పరిస్థితుల్లో పనిచేయగలిగే డ్రోన్స్ కోసం ఇస్రో ఈ కాంపిటీషన్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఒక టీమ్‌కు పలు మార్లు ఎదురుదెబ్బలు తగిలినా లెక్కచేయక పట్టుదలగా ప్రయత్నించిందని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ 123వ మన్‌కీబాత్‌లో జన్‌జడ్ సంకల్పం వికసిత్‌భారత్‌కు కీలకమని అన్నారు. 'గాల్లోకి లేచిన డ్రోన్స్ కొంతసేపటి వరకూ స్థిరంగా ఉండేవి. ఆ తరువాత కింద పడిపోయేవి. వాటికి జీపీఎస్ సపోర్టు లేకపోవడంతో ఇలా జరిగేది. అంగారక గ్రహంపై జీపీఎస్ ఉండదు. కాబట్టి అవి కేవలం కెమెరా, ఇన్‌బిల్ట్ సాఫ్ట్‌వేర్ సాయంతో ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది' అని ఆయన వివరించారు. ఇలా పలుమార్లు ఎదురుదెబ్బలు తగిలినా తట్టుకుని నిలబడ్డ పుణె టీమ్ ఒకటి చివరకు పోటీలో విజేతగా నిలిచిందని ప్రధాని తెలిపారు. వికసిత్ భారత దేశానికి యువత పట్టుదలే అతిపెద్ద బలమని ప్రధాని వ్యాఖ్యానించారు. యువత దృఢ చిత్తం, పోరాటపటిమకు దేశ ప్రగతి ప్రతిబింబమని అన్నారు. 11 ఏళ్లలో విజ్ఞానం, క్రీడలు, సామాజిక సేవ, సంస్కృతి వంటి వివిధ రంగాల్లో యువత అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రధాని ప్రశంసించారు. కష్టత రమైన వాటిని కూడా భారత్ సాధిస్తోందని చెప్పారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి సంస్కరణలతో భారత యువత వికసిత్ భారత్ కలను సాకారం చేస్తారని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ప్రధాని చెప్పారు. కొన్ని రోజుల క్రితం సోషల్ మీడి యాలోని ఓ వీడియో తన దృష్టిని ఆకర్షించిందని ప్రధాని చెప్పారు. అంగారక గ్రహంపై ఉన్న వాతావరణ పరిస్థితులను కృత్రిమంగా రూపొందించిన చోట డ్రోన్లను ఎగరవేయడానికి మన యువత ప్రయత్నించారని అన్నారు. జీపీఎస్ మద్దతు లేక డ్రోన్‌లు నేల కూలుతున్నప్పటికీ పుణెకు చెందిన విద్యార్థుల బృందం పట్టుదలతో పలుమార్లు యత్నించి డ్రోన్లు కొంత సమయం ఎగిరేలా చేసినట్లు వెల్లడించారు. యువతలో ఉన్న ఇలాంటి గొప్ప సంకల్పబలమే దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చేందుకు తోడ్పడుతుందన్నారు. నవంబర్ నెలలో దేశంలో వెలుగుచూసిన ఎన్నో అంశాలు తనకు స్ఫూర్తినిచ్చాయని ప్రధాని మోడీ చెప్పారు. జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతం రచించి నవంబర్‌లో 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని ప్రధాని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో ఇంజన్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ (ఎమ్ఆర్‌ఓ) కేంద్రం కూడా ఓ మైలురాయి అని వ్యాఖ్యానించారు. మాహే నౌకను నావికా దళంలో ప్రవేశపెట్టడం, స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభం కావడం భారతీయ సృజ నాత్మకతకు, యువత శక్తికి నిదర్శనమని వ్యాఖ్యా నించారు. గత పదేళ్లల్లో ధాన్యం ఉత్పత్తి 100 మిలియన్ టన్నుల నుంచి 357 మిలియన్ టన్నులకు పెరగడం వ్యవసాయ రంగంలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న భారత్ క్రీడా రంగంలో తన సత్తా ప్రపంచవ్యాప్తం చేస్తోందని అన్నారు. మనసులో పట్టుదల, వైఫల్యాలను తట్టుకుని నిలబడగలిగే ధైర్యం ఉంటే విజయం తప్పక సాధిస్తామని ప్రధాని తెలిపారు. పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతున్న దని ప్రధాని అన్నారు. ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా భారత్‌కు ఉందని చెప్పారు. మన యువత అసమాన శక్తి, బలమైన సంక ల్పంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పేర్కొన్నారు. భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారన్నారు. భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తంచేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ ఫైనల్‌లో ఇరాన్‌పై 33-21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35-28 తేడాతో ఓడించి విశ్వ విజేతగా నిలిచారు. మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుందని మోదీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మనక్రీడాకారులు మొత్తం 20పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిదిస్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోడీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో

# సోనియా, రాహుల్‌కు మరిన్ని చిక్కులు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి చిక్కులు మరింత పెరిగాయి. వీరిద్దరిపై క్రిమినల్ కుట్ర ఆరోపణలతో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో మొత్తం ఆరుగురు వ్యక్తులు, మూడు కంపెనీలను నిందితులుగా చేర్చారు. గాంధీలతో పాటు శామ్ పిట్రోడా, మరో ముగ్గురు వ్యక్తుల పేర్లను కూడా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. వీరితో పాటు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్), యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలపైనా కేసు నమోదైంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక మాతృ సంస్థ అయిన ఏజేఎల్‌ను మోసపూరితంగా చేజిక్కించుకునేందుకు క్రిమినల్ కుట్ర పన్నారన్నది ప్రధాన ఆరోపణ. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అందించిన దర్యాప్తు నివేదిక ఆధారంగా అక్టోబర్ 3న ఈ ఎఫ్ఐఆర్ దాఖలైంది. కోల్‌కతాకు చెందిన డోటెక్స్ అనే షెల్ కంపెనీ నుంచి యంగ్ ఇండియన్ సంస్థకు రూ. కోటి అందిందని, ఈ నిధులతో కాంగ్రెస్ పార్టీకి రూ. 50 లక్షలు చెల్లించి, సుమారు రూ. 2,000 కోట్ల విలువైన ఏజేఎల్ ఆస్తులను యంగ్ ఇండియన్ నియంత్రణలోకి తీసుకుందని ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. యంగ్ ఇండియన్‌లో సోనియా, రాహుల్ గాంధీలకు 76 శాతం వాటాలు ఉన్నాయి. 2012లో బీజేపీ నేత సుబ్రమణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌తో ఈ కేసు మొదలైంది. అయితే, ఏజేఎల్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రూ. 90 కోట్ల రుణం ఇచ్చిందని, ఆ అప్పును తిరిగి చెల్లించలేకపోవడంతో దానిని ఈక్విటీగా మార్చి లాభాపేక్ష లేని సంస్థ అయిన యంగ్ ఇండియన్‌కు బదిలీ చేశామని కాంగ్రెస్ పార్టీ వాదిస్తోంది. ఈ కేసులో ఢిల్లీ కోర్టు తీర్పును డిసెంబర్ 16కు వాయిదా వేసిన మరుసటి రోజే ఈ కొత్త ఎఫ్ఐఆర్ విషయం వెలుగులోకి రావడం గమనార్హం.

# టిఆర్‌పి కోసం రూ.100 కోట్ల లంచాలా?

## కేరళ టివి ఛానెల్‌పై రేటింగ్స్ కుంభకోణం



**తిరువనంతపురం, నవంబరు 30:** కేరళ మీడియా రంగంలో టీవీ చానల్ తమ రేటింగ్స్‌ను కృత్రిమంగా పెంచుకునేందుకు ఏకంగా రూ.100 కోట్లు లంచం ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ మొత్తాన్ని బ్రాడ్‌కాస్ట్ ఆడియెన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (బార్క్) ఉద్యోగికి క్రిప్టో కరెన్సీ రూపంలో చెల్లించినట్లు ట్వంటీఫోర్ న్యూస్ అనే మరో చానల్ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనం ప్రకారం ప్రేమ్‌నాథ్ అనే బార్క్ ఉద్యోగికి చెందిన ట్రస్ట్ వాలెట్ అనే మొబైల్ యాప్‌లోకి, ఆరోపణలు ఎదుర్కొంటున్న చానల్ యాజమాన్యం యూఎస్డీటీ (టెదర్) అనే క్రిప్టో కరెన్సీలో విడతల వారీగా రూ.100 కోట్లు పంపినట్లు తెలిసింది. ఇందుకు ప్రతిగా ప్రేమ్‌నాథ్ ఏయే ప్రాంతాల్లో, ఏయే ఇళ్లలో రేటింగ్ మీటర్లు అమర్చారో పిన్‌కోడ్‌లతో సహా కీలక సమాచారాన్ని ఆ చానల్‌కు వారం ముందుగానే అందించేవాడని ట్వంటీఫోర్ న్యూస్ ఆరోపించింది. దీనికి సంబంధించిన వాట్సాప్ చాట్స్, చెల్లింపుల స్క్రీన్‌షాట్లను కూడా బయటపెట్టింది. అయితే ఈ ఆరోపణలను సదరు చానల్ ఖండించింది. స్థానిక కేబుల్ ఆపరేటర్ తమ చానల్‌ను ల్యాండింగ్ పేజ్‌గా (సెట్‌టాప్ బాక్స్ ఆన్ చేయగానే వచ్చే చానల్) పెట్టడం వల్లే రేటింగ్స్ పెరిగాయని ఓ ప్రకటనలో తెలిపింది. కానీ, ఆ కేబుల్ ఆపరేటర్‌కు కేవలం 20 వేల కనెక్షన్లు మాత్రమే ఉన్నాయని, 85 లక్షల కనెక్షన్లు ఉన్న రాష్ట్రంలో ఇంత తక్కువ మంది చూడటం వల్ల రేటింగ్స్ ఎలా పెరుగుతాయని ఇతర చానళ్లు ప్రశ్నిస్తున్నాయి. ప్రకటనల ఆదాయం కోసం టీవీ చానళ్లు బార్క్ రేటింగ్స్‌పైనే ఆధారపడతాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కుంభకోణంపై కేరళ టెలివిజన్ ఫెడరేషన్ (కేటీఎఫ్) ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఫిర్యాదు చేసింది. మరోవైపు బార్క్ కూడా ఈ ఆరోపణలపై ఓ స్వతంత్ర ఏజెన్సీతో ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశాలు జారీ చేసింది.

# వరకట్నమా! పెళ్లి పేరిట వాణిజ్యమా?

## ఆందోళన వ్యక్తం చేసిన 'సుప్రీం' ధర్మాసనం



**న్యూఢిల్లీ, నవంబరు 30:** వరకట్నాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎంతో పవిత్రమైన వివాహ వ్యవస్థ వరకట్నంతో వాణిజ్య సాధనంగా మారిపోయిందని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పరస్పర విశ్వాసం, సహవాసం, నమ్మకం, గౌరవాలపై నిర్మితమైన ఈ ఆదర్శ వ్యవస్థ ఇటీవలి కాలంలో వాణిజ్య లావాదేవీగా మారిపోవడం విచారకరమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్. ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం పేర్కొంది. పెళ్లైన నాలుగు నెలలకే భార్యకు విషమిచ్చి చంపిన భర్తకు అలహాబాద్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపించింది. భర్త విపరీత పోకడ, నేర తీవ్రత, బాధితురాలి వాంగ్మూలాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని మండిపడింది. వరకట్న మరణం కేవలం ఒక వ్యక్తిపై మాత్రమే కాకుండా సమాజం మొత్తంపై జరిగిన నేరం. స్వచ్ఛంద కానుకలు, బహుమతుల పేరుతో ఇచ్చే వరకట్నం సామాజిక హోదాను ప్రదర్శించుకునే ప్రయత్నం, వస్తు వ్యామోహాన్ని తృప్తిపరిచే తాపత్రయం. వరకట్నం సామాజిక దురాచారం. వివాహ పవిత్రతను ఇది భ్రష్టు పట్టించి, మహిళల్ని అణచివేతకు గురిచేస్తోంది. మరింత క్రూరంగా మారి నవ వధువుల అకాల మరణానికి కారణమవుతుంది. కేవలం వ్యక్తిగత విషాదమే కాదు, సమాజ ఉమ్మడి అంతరాత్మకు అవమానం. ఎటువంటి తప్పు చేయకున్నా గొంతెమ్మ కోరికలు తీర్చలేని ఒకే ఒక్క కారణంతో అత్తింటిలో కోడలి జీవితం బలైపోతోంది. మానవ గౌరవ మూలాలపై ఇది ఘోరమైన నేరం. సమానత్వం, గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పించే రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 21 కల్పించిన హక్కులను ఇది హరిస్తోంది. సమాజ కూర్పును క్షీణింపజేసి, నాగరిక సమాజ పునాదుల్ని బలహీనపరుస్తోంది. న్యాయవ్యవస్థ ఇలాంటివాటిని ఉపేక్షించి వదిలిపెడితే నేరాలు చేసేవారికి ధైర్యం ఇచ్చినట్టువుతుంది. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం సడలించినట్లవుతుంది కాబట్టి చట్టం నమ్మకం, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయవ్యవస్థ స్పందన బలంగా ఉండాలి. ఈ కేసులో న్యాయంతో పాటు వరకట్న దురాచారాలను చట్టం, సమాజం అంగీకరించవని నిర్ద్వంద్వంగా సందేశం ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. ఆందోళనకర రీతిలో వరకట్న మరణాలు పెరుగుతున్న తరుణంలో న్యాయసమీక్ష కఠినంగా ఉండాలి. నేరాలకు పాల్పడినవారిని స్వేచ్ఛగా వదిలేస్తే సెక్షన్ 304బీ, 498ఏ లక్ష్యమే నీరుగారి పోతుందని వ్యాఖ్యానించింది.

# 'సర్' గడువు 7రోజులు పొడిగింపు

## ఇసి తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఏడు రోజులు పొడిగిస్తూ భారత ఎన్నికల కమిషన్ (ఇసి) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆదివారం ఇసి అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఓటర్లు తమ వివరాలను తనిఖీ చేసుకునేందుకు, అప్‌డేట్ చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ముసాయిదా ఎన్నికల జాబితా డిసెంబర్ 9వ తేదీకి బదులుగా డిసెంబర్ 16న విడుదల అవుతుంది. తుది ఓటర్ల జాబితా 2026 ఫిబ్రవరి 7వ తేదీకి బదులుగా ఫిబ్రవరి 14న విడుదలవుతుంది. ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశ అండమాన్ నికోబార్ ఐలాండ్స్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో జరుగుతోంది. తొలి విడత ఎస్ఐఆర్ బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెప్టెంబర్‌లో పూర్తయింది. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం, ఎన్యూమరేషన్ పీరియడ్ డిసెంబర్ 11వ తేదీకి మారింది. రేషనలైజేషన్, రీ అరేం జ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11వ తేదీ వరకూ ఉంటుంది. కంట్రోల్ టేబుల్ అప్డేషన్, ముసాయిదా జాబితా ప్రక్రియ డిసెంబర్ 12-15 వరకూ జరుగుతుంది. ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16న ప్రచురితమవుతుంది. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16 నుంచి 2026 జనవరి 15వ తేదీ వరకూ గడువు ఉంటుంది. నోటీస్ ఫేజ్ డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7 వరకూ ఉంటుంది. ఫిబ్రవరి 14న తుదిజాబితా విడుదల కానుంది.



## కాలిఫోర్నియాలో పుట్టినరోజు వేడుకల్లో కాల్పుల కలకలం

# నలుగురు మృతి,మరో 10 మందికి గాయాలు

**స్టాక్‌టన్, నవంబరు 30:** కాలిఫోర్నియాలోని స్టాక్‌టన్‌లో ఓ బాంక్వెట్‌హాల్‌లో ఓ కుటుంబం పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కాల్పుల సంఘటన చోటు చేసుకోగా నలుగురు వ్యక్తులు మృతి చెందగా మరో 10 మందికి గాయాలయ్యాయని షెరిఫ్స్ అధికారులు శనివారం తెలిపారు. ఈ సంఘటనలో మరణించిన వారిలో పెద్దలతో పాటు పిల్లలు కూడా ఉన్నారని శాన్‌జాక్విన్ కౌంటీ షెరిఫ్స్ కార్యాలయం అధికార ప్రతినిధి హీతర్ బ్రెంట్ వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు జరుగుతుండగా కాల్పులు సంఘటన ఉద్దేశపూర్వకంగా జరిపిందనే సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తి ఇప్పటివరకు పట్టుబడలేదని, అధికారులు అనుమానితుడిని గుర్తించేపనిలోనే ఉన్నారని స్థానిక అధికారులు తెలిపారు.

# సాధుగ్రామ్ కోసం మహావృక్షాలు నరికేస్తారా..

## కుంభ్‌మేళా నిర్వాకంపై నటుడు సాయాజి షిండే నిరసన



**నాసిక్, నవంబరు 30:** నాసిక్‌లో 2027లో జరగనున్న కుంభమేళా ఏర్పాట్ల కోసం గోదావరి నది ఒడ్డున సుమారు 1,825 చెట్లను నరికివేయాలన్న ప్రభుత్వ నిర్ణయం తీవ్ర వివాదానికి దారితీసింది. పర్యావరణవేత్తలు, స్థానిక పౌరులు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. స్థానికంగా మొదలైన ఈ ఉద్యమానికి ప్రముఖ నటుడు, పర్యావరణ ప్రేమికుడు సాయాజీ షిండే మద్దతు పలకడంతో ఇది మరింత విస్తృతమైంది. 2027 కుంభమేళా కోసం మహారాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 3,700 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా సాధువులు, సంతుల బస కోసం తపోవన్ ప్రాంతంలో 'సాధుగ్రామ్' నిర్మించనున్నారు. దీని కోసమే పాత, దృఢమైన దేశీయ వృక్షాలను తొలగించాలని నగరపాలక సంస్థ నిర్ణయించింది. ఈ పనులను ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు దీటుగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయంపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. నటుడు సాయాజీ షిండే స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి, నిరసనకారులకు తన మద్దతు తెలిపారు. ఇప్పటికే దాదాపు ఏడు లక్షల మొక్కలు నాటిన సాయాజీ షిండే, ప్రభుత్వ మొక్కల పెంపకం కార్యక్రమాలను గతంలోనూ ప్రశ్నించారు. చెట్లను నరికేస్తున్న ప్రాంతానికి 'తపోవనం' అని పేరు ఉండటం గమనార్హం. ఇలాంటి పవిత్ర ప్రదేశంలోనే చెట్లను కూల్చడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరపాలక సంస్థ తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సాధుగ్రామ్ నిర్మించతలపెట్టిన ప్రాంతం 'నోడెవలప్‌మెంట్ జోన్' పరిధిలోకి వస్తుందని, అభివృద్ధి ప్రణాళికలో మార్పులు చేయకుండానే పనులు చేపట్టారని ఆరోపణలు వస్తున్నాయి. నరకడానికి గుర్తించిన చెట్లలో కొన్నింటిని గతంలో నగరపాలక సంస్థే నాటినట్లు నిరసన కారులు ఆధారాలతో సహా బయటపెట్టారు. గంటల వ్యవధిలోనే దాదాపు 3,000 మంది ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేయడంతో నగరపాలక సంస్థ ఒకింత వెనక్కి తగ్గింది. నరికే చెట్ల సంఖ్యను తగ్గిస్తామని చెబుతున్నా, కొత్త మొక్కలు నాటుతామన్న హామీని పర్యావరణవేత్తలు విశ్వసించడం లేదు. ఈ చెట్లు నగర ప్రజల ఉమ్మడి ఆస్తి అని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వాటిని కాపాడుకోవాలని వారు వాదిస్తున్నారు.



## పాదరక్షల దుకాణంలో అగ్నిప్రమాదం: అన్నాచెల్లెలు సహా నలుగురు మృతి

**న్యూఢిల్లీ,నవంబరు 30:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దక్షిణ ఢిల్లీలోని టిగ్రీ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో ఈ దుర్ఘటనలో అన్నాచెల్లెలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో మహిళ గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాలుగంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న బూట్ల దుకాణంలో సాయంత్రం 6:24 గంటలకు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే భవనం మొత్తం మంటల్లో చిక్కుకుంది. బూట్ల దుకాణంలో మొదలైన మంటలు వేగంగా పై అంతస్తులకు వ్యాపించినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు మహిళలను పోలీసులు రక్షించి ఆసుపత్రికి తరలించగా, వారిలో ఒకరు చికిత్స పొందుతూ మరణించారు.

# 2080 నాటికి భారత్ జనాభా 190 కోట్లు..


## ఇండియా అసోసియేషన్ ఫర్‌ది స్టడీ ఆఫ్ పాపులేషన్ నివేదిక



**న్యూఢిల్లీ, నవంబరు 30:** భారత్‌లో జనాభా 2080 నాటికి సుమారు 180 నుంచి 190 కోట్లకు పెరుగుతుందని ఇండియన్ అసోసి యేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్ ఐఎఎస్‌పి తెలిపింది. దేశంలో జననాల రేటు గణనీయంగా తగ్గడమే ఇందుకు కారణమని ఐఏఎస్పీ గణాం కాలు వెల్లడిస్తున్నాయి. ఇండియాలో 2000 ఏడాదిలో 3.5గా ఉన్న సంతానోత్పత్తి రేటు , రెండు దశాబ్దాల కాలంలో గణనీయంగా తగ్గి 2.1కిపడిపోయిందని ఐఏఎస్పీ పేర్కొంది. దీంతో దేశంలో జననాలు తగ్గిపోవడం సహా జనాభా పెరుగుదల నెమ్మదించిందని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వివరించారు. భారత దేశ జనాభా 2080 నాటికి 180 నుంచి 190 కోట్లకు చేరుకుని, అక్కడే స్థిరపడే అవకాశముంది. దేశ జనాభా 200 కోట్లకంటే తక్కువగా ఉంటుందని తాజా అధ్యయనాలు కూడా అంచనా వేస్తున్నాయి. అభివృద్ధి, విద్య స్థాయిలు పెరగడమే సంతానోత్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణం. ముఖ్యంగా మహిళలు అక్షరాస్యులు అవడంతో చిన్న కుటుంబాలు ఏర్పడుతున్నాయని చంద్రన్ చెప్పారు. జనాభా పెరుగుదల పట్ల ప్రజల్లో అవగాహన రావడంతో జననాల్ని విస్తృతంగా నియంత్రించగల్గుతున్నారని అనిల్ చంద్రన్ తెలిపారు. నిరక్షరాస్యులైన కొందరు మహిళల కుటుంబాలు ఇప్పటికీ ముగ్గురు లేదా అంతకుమించి సంతానాన్ని పొందుతున్నా యన్నారు. కానీ విద్యావంతులైన కుటుంబాల్లో ఈ రేటు 1.51.8కి పరిమితమైందని స్పష్టం చేశారాయన. కేరళ రాష్ట్రంలో 1987-89 మధ్య టీఎఫ్ఆర్ 2.1ఉండగా ప్రస్తుతం 1.5కి తగ్గిందని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ్ బెంగాల్ లోనూ 2013లో 1.7నుంచి 2023నాటికి 1.3కిపతమైనందని ఆ రాష్ట్ర శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ గణాంకాలను వివరించారు. దీంతో బెంగాల్ ఇప్పుడు దేశంలోనే అత్యల్ప టీఎఫ్ఆర్ కలిగి ఉందన్నారు. ఆ తర్వాత తమిళనాడు, ఢిల్లీలోనూ అత్యల్ప జననాలరేటు ఉందని ఆయన తెలిపారు. అయితే దేశంలో జననాల రేటు తగ్గుతున్నప్పటికీ ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపడుతున్న కారణంగా ఆయుష్షు క్రమంగా పెరుగుతోందని చెప్పారాయన.

# రష్యాలో వాట్సాప్‌పై పూర్తిస్థాయిలో నిషేధం!

## రష్యా మెసేజింగ్‌యాప్ 'మ్యాక్స్'కు మారాలని యూజర్లకు ఆదేశాలు



**మాస్కో, నవంబరు 30:** సోషల్ మీడియా ప్లస్ వైఫైకాలింగ్ వ్యవస్థ ఉన్న వాట్సాప్‌పై పూర్తి స్థాయిలో నిషేధం విధిస్తామని రష్యా హెచ్చ రించింది. మెసేజింగ్ సర్వీసెస్‌లో అగ్రగామిగా ఉన్న వాట్సాప్ నేరపూరిత ఘటనలు కట్టడి చేయడంలో విఫలం అవుతోందని,అందువల్ల పూర్తిగా నిషేధం తప్పదని చెపుతూ మిలియన్ల కొద్దీ ఉన్న కస్టమర్లు ప్రత్యామ్నాయ దేశీయ మెసేజింగ్ సేవల యాప్‌ల్లోకి మారిపోవాలని సూచించింది. అమెరికా టెక్ దిగ్గజం మెటా అధీ నంలోనే వాట్సాప్ నడుస్తోంది. తమ మెసేజ్ యాప్ ద్వారా సమాచారం తెలుసుకునే హక్కు లను రష్యా ప్రభుత్వం తొక్కిపెట్టాలని చూస్తోందని,వీటన్నింటినీ తాము విఫలం అయ్యామని చెపుతోందని మెటా సంస్థ స్పష్టం చేసింది.

# సంక్షిప్తంగా..

## పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేసిన యుఎఇ



**అబూదాబి, నవంబరు 30:** పాకిస్థాన్ పౌరులకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కొత్త వీసాలను నిలిపి వేసినట్లు తెలిసింది. యూఏఈకి చేరుకున్న తర్వాత అనేక మంది పాకిస్థానీయులు నేర కార్యకలాపాలు, భిక్షాటనలో పాల్గొంటున్నారనే ఆందోళనల నేపథ్యంలో ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సెక్రటరీ సల్మాన్ చౌద్రీ సెనేట్ ఫంక్షనల్ కమిటీ ఆన్ హ్యూమన్ రైట్స్ సమావేశంలో వెల్లడించారు. టూరిస్ట్ వీసాపై యూఏఈకి వస్తున్న అనేక మంది పాకిస్థానీయులు భిక్షాటనకు పాల్పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వం గుర్తించింది. ఇలా వచ్చిన వేలాది మంది పాక్ బిచ్చగాళ్లను ఇప్పటికే వారి స్వదేశానికి పంపించింది. దీంతో నేరాలు పెరుగుతున్నాయని గ్రహించిన యూఏఈ సాధారణ పౌరులకు ఇచ్చే వీసాలను నియంత్రిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బ్లూ, డిప్లొమాటిక్ పాస్‌పోర్టులు కలిగిన వారికి మాత్రమే వీసాలు ఇస్తున్నట్లు తెలిసింది. పాక్ సెనేటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ కూడా అతి కష్టం మీద కొద్ది మంది పౌరులకే వీసాలు మంజూరవుతున్నాయని తెలిపారు.

## సిలిగురి కారిడార్‌లో మూడు సైనిక స్థావరాలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** దేశ రక్షణకు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్‌లో కేంద్ర ప్రభుత్వం భద్రతను మరింత పటిష్టం చేసింది. భారత్ ప్రధాన భూభాగాన్ని ఈశాన్య రాష్ట్రాలతో కలిపే 22 కిలోమీటర్ల ప్రాంతాన్ని సిలిగురి కారిడార్ అంటారు. బంగ్లాదేశ్‌కు సమీపంలోని ఈ ప్రాంతంలో తాజాగా మూడు కొత్త సైనిక స్థావరాలను ఏర్పాటు చేశారు. అక్కడి దుబ్రీ, కిషన్‌గంజ్, చోప్రా ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో వేగంగా సేనలను రంగంలోకి దింపేలా వివిధ సాయుధ దళాలు, మిలిటరీ, నిఘా బృందాలను సైనిక స్థావరాల్లో ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతానికి ఎలాంటి ముప్పు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. సిలిగురి కారిడార్‌కు పూర్తి రక్షణ ఇచ్చేలా వ్యూహాత్మక ప్రాంతాల్లో మిలిటరీ స్థావరాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చోప్రాలోని సైనిక స్థావరం బంగ్లాదేశ్ సరిహద్దుకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌తో దౌత్యఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సిలిగురి కారిడార్ శత్రుదుర్భేద్యంగా మార్చేందుకు నడుం కట్టింది.

## మూడుదేశాల్లో ఫిన్‌ల్యాండ్ రాయబార కార్యాలయాలు మూసివేత



**హెల్సింకి, నవంబరు 30:** యూరోపియన్ దేశం ఫిన్లాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, అఫ్గానిస్తాన్, మయన్మార్‌లోని తమ రాయబార కార్యాలయాలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మక కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫిన్లాండ్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇస్లామాబాద్, కాబూల్, యాంగోన్‌లలోని తమ రాయబార కార్యాలయాలను మూసివేయాలని నిర్ణయించినట్లు ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. ఆదేశాలలో రాజకీయ పరిస్థితుల్లో మార్పులు, తమతో ఆయా దేశాల పరిమిత వాణిజ్య, ఆర్థిక సంబంధాలు, వ్యూహాత్మక కారణాల వలన రాయబార కార్యాలయాలు మూసివేయనున్నట్లు ఫిన్లాండ్ ప్రకటించింది. అలాగే మూడు దేశాల్లోని రాయబార కార్యాలయాలను మూసివే యడానికి సన్నాహాలను ఇప్పటికే ప్రారంభిం చినట్లు తెలిపింది. 2026లోగా మూసివేస్తామని వెల్లడించింది. మరోవైపు ఫిన్లాండ్ విదేశాంగ విధానం, భద్రతా విధానాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది.

## యుకెలో హర్యానా విద్యార్థి దారుణ హత్య



**లండన్, నవంబరు 30:** యునైటెడ్ కింగ్‌డమ్‌లో భారత్‌కు చెందిన విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. వోర్‌స్టర్ ప్రాంతంలో నవంబర్ 25న ఈ ఘటన జరిగింది. హర్యానాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తుతెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ కేసులో పోలీసులు ఐదుగురు అను మానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని చెప్పారు. హర్యానాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నతచదువులకోసం యూకేకు వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విజయ్ అంతకు ముందు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌లో ఉద్యోగం చేసేవాడని, ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి జనవరిలో బ్రిటన్‌కు వెళ్లాడని చెప్పారు.

1-12Pg6FV.qxd:1-12Pg6FV.qxd 1/1/02 6:01 AM Page 1



# సర్జికల్ బ్లేడును లోపలే ఉంచి శస్త్రచికిత్స చేసిన వైద్యుడి సస్పెన్షన్

## స్టాఫ్ నర్సు కూడా..

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం

**విజయవాడ,నవంబరు 30 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా తునిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ యువకుడికి శస్త్రచికిత్స సమయంలో సర్జికల్ బ్లేడును లోపలే పెట్టి కుట్టేసిన ఘటనలో ఆర్థోపెడిక్ వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు సస్పెండ్ ఉత్తర్వులు జారీచేశారు. ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్రచికిత్స ద్వారా స్టీలురాడ్డు వేయించుకోగా నొప్పి ఎక్కువగా ఉందని రావడంతో వైద్యుడు సత్యసాగర్ స్క్రూను నవంబరు 27న తొలగించారు. అయితే శస్త్రచికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడును అలాగే లోపలే ఉంచి, కుట్టువేశారు. యువకుడికి మళ్ళీ నొప్పి ఎక్కువైంది. X-ray ద్వారా బ్లేడ్ లోపల ఉన్నట్లు తేలింది. విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది నిరక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణ జరిపి, నివేదించాలని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబును ఆదేశించారు. ఈ మేరకు ఆయన విచారణ జరిపించారు. ఈ ఘటనపై అనుపత్రి సూపర్టెండెంట్ ఇచ్చిన వివ రణ సంతృప్తికరంగా లేదు. డిస్ట్రిక్ట్ అధికారి ద్వారా మరింత లోతుగా విచారణ చేయించారు. తద్వారా వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతి శస్త్రచికిత్స సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు తేలింది.

# సైనిక వెల్ఫేర్‌లో సహచర అధికారిపై దౌర్జన్యం

# హైకోర్టు మండిపాటు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** తన సహచర అధికారి పట్ల మరో అధికారి దౌర్జన్యంగా వ్యవహరించిన ఘటనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలకు భిన్నంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా మజ్జి కృష్ణారావు బాధ్యతలు స్వీకరించే ప్రయత్నం చేయడాన్ని ఆక్షేపించింది. అదే స్థానంలో ఉన్న మరో ఆఫీసర్ కెవిఎస్ ప్రసాదరావు పట్ల దౌర్జన్యంగా, దురుసుగా ప్రవర్తించడాన్ని తప్పుపట్టింది. తిరిగి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రసాదరావును అదే స్థానంలో కొనసాగించాలని హోంశాఖ ముఖ్యకార్యదర్శి, సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్లను ఆదేశించింది. కృష్ణారావు తీరు ఎపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకమంది. విజయనగరం జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్‌పి, వన్‌టౌన్ పిఎస్ సిఐలను సుమోటో ప్రతివాదులుగా చేర్చింది. వీరితోపాటు ప్రభుత్వం, మజ్జి కృష్ణారావు తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. విచారణను డిసెంబరు 2కు వాయిదా వేస్తూ జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. విజయనగరం జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మజ్జి కృష్ణారావు కాకినాడకు బదిలీ అయ్యారు. విజయనగరం జిల్లాకు కెవిఎస్ ప్రసాదరావు నియమితులయ్యారు. కృష్ణారావు కాకినాడలో జాయిన్ కాలేదు. తర్వాత విజయనగరంలోనే కొనసాగించాలంటూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీనిని సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ అమలు చేయలేదని కృష్ణారావు హైకోర్టుకు వచ్చారు. హోంశాఖ ప్రొసీడింగ్స్ అమలు చేయాలని సింగిల్ జడ్జి గతంలో ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ప్రసాదరావు డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేశారు. తనను ప్రతివాదిగా కూడా చేయకుండా కృష్ణారావు పిటిషన్ వేస్తే సింగిల్ జడ్జి ఆర్డర్ ఇవ్వడం చెల్లదన్నారు. దీనిపై డివిజన్ బెంచ్ ఈ నెల 27న స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చింది. ఈ సమయంలోనే కృష్ణారావు 20 మందితో దౌర్జన్యంగా వచ్చి ప్రసాదరావు చాంబర్‌లో చొరబడ్డారని న్యాయవాది చెప్పారు. ప్రసాదరావును సీటులోంచి లేపి బయటకు తోసేశారని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ, ఈ నెల 27న మధ్యాహ్నామే బాధ్యతలు స్వీకరించారని చెప్పారు. దీనిపై ప్రసాదరావు న్యాయవాది స్పందిస్తూ, డైరెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ అందలేదన్నారు.

# రాష్ట్ర అంశాలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం విప్పాలి

## పోలవరం, అమరావతి ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్న డి.సిఎం పవన్

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటులో రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లను ప్రస్తావిస్తూ,మనం గుర్తించిన ఇతర సమస్యలను పరిష్కరించే దిశలో జనసేన వాణి ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అంశంపై ఎన్డీఏ కూటమి సభ్యులు సమాలోచన చేయాలని,తరువాత పార్లమెంటులో ప్రస్తావించాలన్నారు. డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. అమరావతిలో లోక్‌సభ సభ్యులు బాలశౌరి, తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమై, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్




మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం విప్పాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన చర్చల్లో చురుగ్గా పాల్గొనేందుకు ముందస్తుగా సిద్ధం కావాలని ఎంపీలకు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు సంబంధిత కేంద్ర మంత్రులతో సమావేశమై, వివరణాత్మక నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న సహకారం చాలా కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధులపై రాష్ట్ర అధికారులతో సమీక్షించి, ఆ వివరాలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# మాతృత్వ ఆరోగ్య సంరక్షణలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

## ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండియన్



**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానం అమల్లో వైద్యారోగ్యశాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండియన్ వెల్లడించారు. గర్భిణులకు సహజ ప్రసవాలు జరిగేలా చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై చేపట్టిన మిడ్ వైఫర్థీ శిక్షణ కార్యక్రమాన్ని అత్యుత్తమ విధానం కింద ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్ ఎంపిక చేసిందని ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 14 నుంచి 18వ తేదీ మధ్య పోర్చుగల్ దేశం లిస్బాన్ నగరంలో జరిగే కార్యశాలలో వివరించాలని వైద్యారోగ్య శాఖను ఆహ్వానించినట్లు వెల్లడించారు. మాతృ ఆరోగ్య సంరక్షణ, ఇతర కేటగిరిల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల (బెస్ట్ ప్రాక్టీస్) వివరాలు పంపాలని నెదర్లాండ్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైవ్స్ దరఖాస్తులను ఆహ్వానించిందని తెలిపారు. మిడ్వైఫరీ శిక్షణ కార్యక్రమం, దాని ఫలితాలపై ఇంటర్నేషనల్ సంస్థకు మూడు నెలల కిందట పంపినట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన 6,188 వివరాలు పరిశీలించిన ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైవ్స్ సంస్థ తాము చేపట్టిన శిక్షణ కార్యక్రమం, ఫలితాలను పరిగణంలోకి తీసుకుని అత్యుత్తమ విధానంగా ఎంపిక చేసిందని తెలిపారు. యూనిసెఫ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌తో కలిసి సహజ ప్రసవాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపిక చేసిన నర్సులకు ప్రత్యేకంగా మిడ్‌వైఫరీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారుల చొరవను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 1 సోమవారం ఉదయం 9.30గంటల నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను నగరంలోని స్థానిక తుమ్మలపల్లి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం, అలాగే ప్రపంచవ్యాప్తంగా ఏకత్వం మరియు సంఘీభావాన్ని ప్రదర్శించడం కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మెడికల్ ఎద్యుకేషన్ శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నా రన్నారు. ఆ శాఖ ప్రధాన కార్యదర్శి సౌరబ్ గౌర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మిషన్ డైరెక్టర్ (ఎన్‌హెచ్‌ఎం) జి వీర పాండ్యన్, డైరెక్టర్ సెకండరీ హెల్త్ కేబీఎన్ చక్రధర బాబు, జిల్లా కలెక్టర్ డా . జి లక్ష్మీశా, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఉన్నతాధికారులు పాల్గొననున్నా రని తెలిపారు. ఉదయం 9గంటలకు విజయవాడ లోని పాత ప్రభుత్వ ఆసుపత్రి (ఓల్డ్ జిజిహెచ్) నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు ప్రారం భమయ్యే ర్యాలీని మంత్రి సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు ఇతర అధికారులు ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు ఆ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రానికి జల్ జీవన్ మిషన్ నిధులు రావాల్సి ఉంది

## లోక్‌సభ సభ్యుడు వల్లభనేని శౌరి

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అనేక జిల్లాలకు జల్ జీవన్ మిషన్ కింద నిధులు రావాల్సి ఉందని జనసేనకు చెందిన లోక్‌సభ సభ్యుడు వల్లభనేని శౌరి వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి మంచినీటిని అందించే జల్ జీవన్ మిషన్ కొనసాగించాలన్నారు. సోమవారం నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈరోజు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఏపీలో మొంతా తుఫాను, దిత్వా తుఫానుల వల్ల జరిగిన నష్టంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో కోరారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని ఆయన విన్నవించారు. జల జీవన్ మిషన్ పథకం కింద ఏపీకి కేంద్ర సహకారం కావాలని, ఎస్ఐఆర్ (ఎన్నికల జాబితా సవరణ) పై పార్టీలో చర్చించి మా పార్టీ నిర్ణయాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కేంద్రానికి చెబుతారని కూడా అఖిలపక్షానికి బాలశౌరి తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టును 2027 లోపు పూర్తి చేయాలని, అమరావతి రాజధాని నిర్మాణం 2028 లోపు పూర్తయ్యేలా సహకారం అందించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని కూడా బాలశౌరి వెల్లడిం చారు. రాజధాని,



పోలవరం, ఔటర్ రింగ్ రోడ్డు సహా అనేక విషయాల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం ఉందని ఆయన చెప్పారు. ఖిమేము ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాం.. రాష్ట్రం వెనుకబడి ఉంది.. కేంద్రం సహకారాన్ని మరింత పెంచాలని కోరామని ఎంపీ తెలిపారు.

# హత్యకేసులో ఆరుగురు నిందితుల అరెస్టు

**కావలి,(నెల్లూరు)నవంబరు 30 ప్రభాతవార్త :** టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడు హత్యకేసులో ఆరుమంది నిందితులను అరెస్టు చేసినట్లు స్థానిక డిఎస్‌పి శ్రీధర్ తెలిపారు. ఆదివారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన డిఎస్‌పి మాట్లాడుతూ జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో భూవివాదం హత్యకు కారణమని తెలిపారు. గత కొద్ది సంవత్సరాల క్రితం గట్టుపల్లి చింతలపాలెంలో మామిడితోటలను క్రిష్ణాజిల్లాకు చెందిన గారపాటి సదా



శివరావు, తలశిల వెంకటనరసింహారావులు కొనుగోలు చేశారని సదాశివరావు, వెంకట నరసింహారావుల మధ్య గత కొద్ది రోజులుగా భూ వివాదాలు తలెత్తేవన్నారు. గొటిపాటి ప్రసాద్‌నాయుడు, సదాశివరావుకు సపోర్టుగా న్నారని హత్యకు వెంకటనరసింహారావు ప్లాన్ చేయడం జరిగిందన్నారు. బాపట్లకు చెందిన యువకుకు సుఫారి ఇచ్చి హత్యకు పాల్పడడం జరిగిందన్నారు. గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు కొళ్లపారంలో ఉండగా కోడి కత్తితో హత్య చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలిగిరి సిఐ వెంకటనారాయణ, సిసిఎస్ సిఐ సీతారాములు, కావలి వన్‌టౌన్ సిఐ ఫిరోజ్, టూటౌన్ సిఐ గిరిబాబు, రూరల్ సిఐ రాజేశ్వర్‌రావు, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

# ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం

## నేడు, రేపు ముంబైలో మంత్రి దుర్గేష్ పర్యటన

## సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్‌కు హాజరుకానున్న మంత్రి

**విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా - బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్‌తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక "పిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025"లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం



రాజమహేం ద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) సభ్యులు, దేశ విదేశాలకు చెందిన మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగ ప్రముఖులు, అంత ర్జాతీయ పెట్టుబడిదారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌లో ఎపిలో సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త "ఫిల్మ్ టూరిజం పాలసీ" గురించి మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు మరియు పోస్ట్ ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. అంతేగాక పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రాయితీలను వివరించి వారికి భరోసా కల్పించనున్నారు. సినిమాల ద్వారా పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో మంత్రి దుర్గేష్ ప్రసంగించనున్నారు. ఎపిలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను వెండితెరపై చూపించడం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవచ్చని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాన్ని 100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో ఎపి తన వంతు సహకారం అందిస్తుందని, రాష్ట్రాన్ని సృజనాత్మక రంగానికి కేంద్రంగా మారుస్తూ "ఆంధ్రా వ్యాలీ"గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# ఉద్భవ్‌కు అంతా సిద్ధం: ఏర్పాట్లు పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి

**విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ జాతీయ సాంస్కృతిక, సాహిత్య, కళా ఉత్సవ్.. ఉద్భవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీలకు వేదికైన గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీలో ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్, ఎపిటిడబ్ల్యూఆర్ఇఐఎస్(గురుకులం) కార్యదర్శి ఎం.గౌతమితో కలిసి పరిశీలించారు. ప్రారంభ, ముగింపు వేడుకలు జరిగే వేదికల పనులతో పాటు పోటీలు జరిగే ఆడిటోరియంలు, విద్యార్థులకు వసతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేదికలను పరిశీలించిన అనంతరం కె.ఎల్ యూనివర్సిటీ ప్రాగంణంలోని జాస్మిన్ ఆడిటోరియంలో విద్యార్థులు, అధికారులకు కల్పించే వసతి, రవాణా, పోటీల నిర్వహణ, ప్రోటోకాల్, మీడియా కమిటీలతో చర్చించి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కమిటీలు పూర్తి సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమీక్షా సమావేశం అనంతరం ఉద్భవ్2025కి సంబంధించిన ప్రోమోను మల్లికార్జున నాయక్ విడుదల చేశారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థుల నైపుణ్యాలను తెలియజేస్తూ ఉద్భవ్2025 పోటీల ప్రాముఖ్యతను తెలియజెప్పేలా ప్రోమో ఉందని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ కుమది కష్వాహ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారిసేవలో సుజయానిధి తీర్థస్వామి

**తిరుమల,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని నామస్మరణతోనే అంతా శుభాలు కలుగుతాయని ములబాగల్ శ్రీపాదరాజమఠం పీఠాధిపతి 1008 సుజయానిధి తీర్థస్వామి తెలిపారు. ఆదివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆలయ మర్యాదలతో మహాద్వారం వద్ద స్వాగతం పలికారు. స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ సింఘాల్ ,ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం, గురురాజారావు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భగవంతుని ఆశీస్సులు పొందడం ఆనందం

### శ్రీవారి సేవలో తమిళనాడు గవర్నర్ రవి



**తిరుమల,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందడంతో ఆనందంగా ఉందని తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. దేవుని కరుణాకటాక్షాలు అందరిపై కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. గవర్నర్ రవి దంపతులు ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో ఓ నూతన అతిధిగృహాన్ని ఆయన ప్రారంభించారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండా లని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి దంపతులు, సినీనిర్మాత అంబికా కృష్ణ, నటుడు రఘు ఆలయంలోనికి చేరుకుని వేర్వేరుగా శ్రీవారిదర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 4న కార్తీకపర్వదీపోత్సవం

### సహస్ర దీపాలంకార సేవ, గరుడసేవ రద్దు



**తిరుమల,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** కొండలరాయుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 4వతేదీ గురువారం సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవం నిర్వహిస్తారు. కార్తీకపౌర్ణమిరోజు సాయంకాలం కైంకర్యాలు ,నివేదనలు పూర్తయిన తరువాత ఈ దీపోత్సవం జరిపించడం పరిపాటి. సాయంత్రం నేతి ఒత్తులతో దీపాలు వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమా నప్రదక్షణచేస్తూ ఆనందనిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తరువాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళ మాత,బంగారుబావి, కల్యాణమండపం, ఇలా వరుసగా వెండివాకిలి, ధ్వజస్తంభం, మహద్వారం వరకు ఆలయంలోపల దీపాలు వెలిగిస్తారు. ఆలయం వెలుపల బేడి ఆంజనేయస్వామి ఆలయం, వరాహస్వామి ఆలయం, పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటుచేస్తారు. ఎంతో పవిత్రంగా ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం తిరుమలలో జరిగే సహస్రదీపాలంకారసేవ, పౌర్ణమి గరుడసేవ రద్దయ్యాయి. **3న కపిలతీర్థంలో కృత్తికాదీపోత్సవం:** తిరుపతిలోని శైవాలయం కపిలతీర్థంలో డిసెంబర్ 3వతేదీ కృత్తికాదీపోత్సవం జరగనుంది. కృత్తికానక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో సాయంత్రం దీపారాధన, కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తారు.ఆలయ శిఖరంపై దీపారాదన చేపడతారు.

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి రూ.50లక్షలు విరాళం

**తిరుమల,నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ట్రస్ట్‌లు, పథకాలకు దాతలు తమవంతుగా భారీ విరాళాలందిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ముంబైకి చెందిన జీన్ బొమ్మన్జీ దుబాష్ ఛారిటీట్రస్ట్ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి 50లక్షలు విరాళం అందించారు. ఈ విరాళాల డిడిని ట్రస్ట్ సిఎఫ్ఒ చంద్రశేఖర్ కృష్ణమూర్తి ఆలయ అధికారులకు అందజేశారు.



# ఒక హిడ్మాను చంపితే వందమంది పుట్టుకొస్తారు!

## తిరుమల పరకామణి కేసులో భూమన, వైవిపై క్రిమినల్ కేసులు పెట్టాలి: సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



**తిరుచానూరు,నవంబరు 30ప్రభాతవార్త:** ఒక హిడ్మాను చంపితే వంద మంది హిడ్మాలు పుడతారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మలో తాను కూడా సినిమాలు ఉచితంగా చూశానని అన్నారు. ఆరేడువందలు పెట్టి ఎలా సినిమా చూసేది అని చూశానని, అద్భుతమైన తెలివితేటలు ఉన్న రవి అలా మారడానికి వ్యవస్థలు కారణమని పేర్కొన్నారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దకుండా ఎంటే ఎలాంటి రవిలు పుట్టుకువస్తారని అన్నారు. ఆదివారం బైరాగిపట్టెలోని సిపిఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేవునికి భక్తులు సమర్పించే కానుకలు చోరీ చేసిన నిందితుడు రవికుమార్‌కు అన్ని రకాలుగా మద్దతు తెలిపి అరెస్ట్ చేయకుండా, లోక్‌అదాలత్‌లో రాజీచేసుకోవడం వెనుక మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవి సుబ్బారెడ్డిలపై క్రిమినల్ కేసులుపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లోకాయుక్తలో కేసును రాజీచేసిన వైసిపి నేతలు భూమన, వైవిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆగ్రహం వెలిబుచ్చారు. పరకామణి కేసువిచారణను తక్షణమే పూర్తిచేసి నిందితులను శిక్షించాలని డిమాండ్‌చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకుంటారా, ఈ కేసును రాజీచేసిందెవరు,అసలు దొంగతనంలో ఎందుకు రాజీచేశారని నారాయణ ప్రశ్నించారు. తప్పులన్నీ చేసి అబద్ధపు సాక్ష్యాలు ,సిఐడి విచారణలో అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు.భూమన చెప్పే నీతివాక్యాలు ఎవరూ నమ్మరని అన్నారు. పరకామణి కేసులో మాజీ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అనుమానాస్పద మృతి వెనుక వైసిపి నేతల హస్తం ఉందని తాము అనుమానిస్తున్నామని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరకా మణి కేసు మళ్ళీ విచారణ చేయాలని హైకోర్టు న్యాయస్థానం సిఐడిని ఆదేశించడం ప్రశంసనీయమని అన్నారు.

# ఎపిలోనూ 'ఎస్ఐఆర్' చేపట్టాలి

## ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**విజయవాడ నవంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను స్వాగతిస్తున్నట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ఏపీలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరిగింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షపార్టీలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది. అఖిలపక్ష భేటీ అనంతరం శ్రీకృష్ణదేవరాయలు మీడియా తో మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీలో గందరగోళం వల్ల ఏపీ నష్టపోతోందని, దీనిపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని కోరినట్లు చెప్పారు.ఇక రాష్ట్రంలోని కీలక సమస్యలన్నింటిని పార్లమెంటులో ప్రస్తావిస్తామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు,ఇతర అంశాలపై తమ వాణి విన్పిస్తామన్నారు.

1-12P g7exHMNWJQE.qxd:1-12P g7exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1



# 4న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ



## నేటి నుండి శ్రీహనుమత్ వ్రతం

ఇంద్రకీలాద్రి, నవంబరు 30, ప్రభాత వార్త: శ్రీ దుర్గామల్లేశ్వరసా ఇమవార్ల దేవ స్థానం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ డిసెంబర్ 4న జరుగుతుందని ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. ఉదయం 5.55లకు శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ప్రారంభమై కుమ్మరిపాలెం, పాల ఫ్యాక్టరీ, బ్రాహ్మణ వీధుల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొనాలన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అను బంధ ఆలయమైన సీతానగరంలోని శ్రీ మద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండరామసా ్వమివార్ల దేవస్థానంలో 1నుండి 3వ తేదీ వరకు శ్రీ హనుమత్ వ్రతం నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 3న హనుమత్‌హోమం లక్ష నాగవల్లీ దళార్చన నిర్వహించి సాయంత్రం హనుమత్‌వ్రతం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తామన్నారు. రు.1116ల ఉభయంతో ఉభయ దాతలు పాల్గొనాలన్నారు.

### అన్నప్రసాదానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే అన్నప్రసాద వితరణకు రు.1లక్షను మేడ్చల్‌కు చెందిన ఎంవి రామ్‌శెట్టి దుర్గాప్రసాద్ మరియు వారి కుటుంబసభ్యులు ఆదివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

### దుర్గమ్మ సేవలో హైకోర్టు జడ్జి

దుర్గమ్మవారిని ఆంధ్రప్రదేశ్‌హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. దుర్గమ్మవారిని కీర్తిస్తూ ఆదివారం కళావేదికపై సాగిన గానామృతం భక్తులను అలరించింది. జి కొండూరు మండలం కవులూరుకు చెందిన గరిమెల్ల శేషుకుమారి బృందం పలు కీర్తనలను ఆలపించగా వారికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందించారు.

# చెరువు బురదలో చిక్కుకున్న ఏనుగు



చిత్తూరు, నవంబర్ 30 ప్రభాత వార్త: చిత్తూరు జిల్లా యాదమరి మండలం తెల్ల రాళ్ళపల్లి పంచాయతీ గుడ్డి వాని చెరువులోని కుంటలో ఓ ఏనుగు చిక్కుకుపోయింది. చెరువు బురదలో చిక్కుకున్న ఏనుగును రక్షించడానికి అటవీశాఖ, పోలీసుశాఖ అధికారులు ఉపక్రమించినప్పటికీ ఆదివారం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. చెరువులో బురదలో కూరుకుపోయిన ఏనుగును రక్షించడానికి అటవీ, పోలీసు శాఖ అధికారులు అక్కడే మకాం వేసి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాలిలా వున్నాయి. తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంకు తరచు ఏనుగులు వచ్చి వెళ్తుంటాయి. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో తీవ్రంగా గాయపడిన ఈ ఏనుగు వారం రోజులుగా తెల్లరాళ్ళపల్లి అటవీ ప్రాంత పరిధిలో సంచరిస్తోంది. ఆదివారం తెల్లవారుజాము ఈ ఏనుగు గుడ్డివారి చెరువులో దిగి చెరువులో వున్న ఓ కుంటలో కూరుకు పోయింది. చెరువులో బురదలో చిక్కుకున్న ఏనుగు బయటికి రావడానికి ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాకపోవడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఘటనా స్థలంకు చేరుకుని ఏనుగును రచ్చించడానికి ఉపక్రమించారు. చెరువు ఊబిలో చిక్కుకున్న ఏనుగును బయటికి తీయడానికి తిరుపతి వెంకటేశ్వరా జువాజికల్ పార్కులోని రెండు కుంకీ ఏనుగులను సైతం రప్పించారు. ఆదివారం సాయంత్రం 3 గంటలకు అక్కడికి చేరుకున్న కుంకీ ఏనుగులు కృష్ణ, అభిమన్యులు క్రేన్ సహాయంతో చెరువులో చిక్కుకున్న ఏనుగును బయటికి తీసుకురావడానికి ప్రయత్నించాయి. అయితే ఈ క్రేన్ తెగిపోవ డంతో చెరువు ఊబిలో చిక్కుకున్న ఏనుగును బయటికి రప్పించలేక పోయాయి. అప్పటికే రాత్రి కావడంతో ఏనుగును రక్షించడానికి ఇటు అటవీశాఖ అధికారులు, అటు పోలీసు శాఖ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సిసిఎఫ్ యశోధ ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజర్లు థామస్, పట్టాబిలతో పాటు యాదమరి ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్ అక్కడే మకాం వేశారు. ఏనుగు తీవ్రంగా గాయపడి వుండటంతో ఆ ఏనుగులు చెరువు నుండి ఎలా బయటికి తీసుకురావాలనే విషయంపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. సోమవారం నాటికి చెరువులో చిక్కుకున్న ఏనుగు బయట పడే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# మెడికల్ విద్యార్థి ఆత్మహత్య

నెల్లూరు క్రైమ్, నవంబరు 30 ప్రభాతవార్త: నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో మూడవ ఏడాది వైద్య విద్యను అభ్యసిస్తున్న రాచగొల్ల నాగమహేశ్వర్ (19) అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎవరూ లేని సమయం చూసి తన హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తోటి విద్యార్థుల సమాచారం మేరకు కళాశాల సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దర్గా మెట్ట పోలీస్ స్టేషన్ సీఐ కళ్యాణ్ రాజు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. మృతుడు ఆత్మహత్యకు ఎందుకు పాల్పడ్డాడనే అంశంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ఉంగుటూరుకు సిఎం



- గోపీనాథ్‌పట్నంలో పింఛన్ల పంపిణీ
- నల్లమాడు ప్రజావేదికకు చంద్రబాబు హాజరు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పార్థసారధి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పార్థసారధి, కలెక్టర్ సెల్వి, ఐజి



వర్షం నీటితో హెలిపాడ్

ఏలూరు/ఉంగుటూరు, నవంబరు 30 ప్రభాతవార్త: ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆదివారం సాయత్రం ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతాధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి పింఛన్లు పెంపుదల చారిత్రాత్మక నిర్ణయం అని, ప్రతినెల ఒకటవ తేదీన రాష్ట్రంలో ఒక గ్రామం ఇంటింటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చెయ్యడం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ల పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగు ఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందించి, వారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. రైతుకు ఒక్కసారి కోకో,పొగాకు, మొక్కజొన్న పంటలు సమస్యలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉందని అన్నారు. ప్రతి రైతుకు టర్పాలిన్లు అందించడం వలన పంట నష్టాలను కొంత మేర తగ్గించ గలిగామని అన్నారు. ఆరుగాలం శ్రమించిన పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర అందించి, 24 గంటల్లో డబ్బులను నేరుగా వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని అన్నారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు.

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉంగుటూరు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. గోపినాథపట్నం యన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల లబ్ధిదారులు గృహాలకు ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని సిద్ధం చేశామని అన్నారు. పర్యటన పూర్తి అయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించామని, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అత్యధిక పింఛను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందజేయటం ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా నియోజకవర్గంలో రూ 130 కోట్లు అభివృద్ధి పనులు చేసుకున్నామని, ఆర్వోబి పనులు రూ 450 కోట్లు పూర్తి చేస్తామని అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలో కాలువలు, బ్రిడ్జి నిర్మాణాలు, తదితర పనులు చేసుకున్నామన్నారు. జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహార్, మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ంముఖ్యమంత్రి చంద్రబాబుకి జిల్లా మోలిక సదుపాయాలు, ఆక్వా రైతులు, కొల్లేరు సమస్యలను దృష్టికి తీసుకొస్తా మన్నారు. కూటమి ప్రభుత్వం మూడు పార్టీ నాయకులు కలిసికట్టుగా సంక్షేమం, అభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతా అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణచంద్ర రావు, ఆర్.సుస్మిత, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీలు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుపాను నష్టాన్ని తగ్గించడానికి యంత్రాంగమంతా సంసిద్ధంగా ఉండాలి



## మంత్రి కొలుసు పార్థసారధి

బాపట్ల, నవంబర్ 30 ప్రభాతవార్త: దిత్వా తుపాను నష్టాన్ని తగ్గించడానికి జిల్లా యంత్రాంగమంతా సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దిత్వా తుపాను హెచ్చరికతో ముందస్తు జాగ్రత్త చర్యలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆదివారం ఆయన స్థానిక కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత తుపాను అనుభవాలతో మరింత సమర్థంగా, అధికారులు స్ఫూర్తితో పనిచేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తం కావాలన్నారు. జిల్లాలో అద్దంకి, చిన్నగంజాం మండలాలకు హై అలర్ట్ ఉందన్నారు. గత తుపానులో జిల్లా యంత్రాంగమంతా కలెక్టర్ నాయకత్వంతో సమష్టిగా పని చేశారని అభినందించారు. అదే విధంగా రానున్న భారీ వర్షాలను సమర్థంగా ఎదుర్కోవడానికి సంసిద్ధం కావాలన్నారు. జిల్లాలో తీర ప్రాంతం అధికంగా ఉన్నందున ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయి, బోట్లు అన్ని తీరానికి వచ్చాయా లేదా పునఃపరిశీలన చేయాలన్నారు. మత్స్యకారులను సముద్రంలోనికి వెళ్ళనీయరాదన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా సమస్య వస్తే తక్షణమే స్పందించాలన్నారు. సాగునీటి కాల్వలలను పరిశీలించుకోవాలన్నారు. భారీ వర్షాలకు అధిక నీరు ప్రవాహంతో కల్వర్టులు, చెరువులు, కాల్వల గట్లు తెగకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లన్నా రు. కాల్వలు, రహదారులు పొంగి పొర్లిపారే ప్రాంతాలను గుర్తించి మందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ధాన్యం పండించిన ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం అధికం గా కురిస్తే వరి పంటకు నష్టం జరగ కుండా వాటిని దిగువ ప్రాంతా లకు వెళ్లే మార్గం చేయాలన్నారు. సమస్యలు ఏర్పడితే తక్షణమే సహాయక చర్యల కొరకు 630 మంది వ్యక్తులను 42 బృందాలుగా ఏర్పరిచామన్నారు. రైతులకు నష్టం జరగకుండా విస్తృత ప్రచారం చేశామన్నారు. తుపానుతో పోలీసు యంత్రాంగం అప్రమత్త మైందని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రావు తెలిపారు. ఐదు మండలాలపై తుపాను ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ఆ ప్రాంతాలలో సిబ్బందిని నియమించామన్నారు. నిరంతరం వైర్లెస్ సెట్‌తో పర్య వేక్షిస్తు న్నామని మంత్రికి వివరించారు. సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులంతా తిరిగి వచ్చేసినట్లు సమాచారం అందిందన్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ అను సంధానంగా పనిచేస్తున్నామని తెలిపా రు. జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి.గంగా ధర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.



# ప్రపంచ తెలుగు మహాసభలకు రండి

## ఒడిశా గవర్నర్‌కు గజల్ శ్రీనివాస్ ఆహ్వానం

విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ తెలుగు మహాసభలకు రావాలంలూ ఒడిశా గవర్నర్ కె.హరిబాబును ఆంధ్ర సారస్వత పరిషత్తు, అధ్యక్షులు, డా.గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుండి 5 వరకు గుంటూరులో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 3న నిర్వహించే "పూర్ణకుంభ పురస్కార సభకు ముఖ్యఅతిథిగా రావాలని ఒడిశా గవర్నర్ కె.హరిబాబును భువనేశ్వర్‌లో కలసి ఆహ్వానించినట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, "తెలుగు మాట ప్రతి నోట" అన్న మహా సంకల్పంతో ప్రజలందరూ పయనం చేయాల్సిన అవసరం ఉన్నదని కె. హరిబాబు అభిప్రాయం పడ్డారని గజల్ శ్రీనివాస్ తెలిపారు.



తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తమార్పిడి కేంద్రాన్ని నప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ్మశ, ఐఆర్‌సీఎస్ ఎన్‌టీఆర్ జిల్లా ఛైర్మన్ డా. సమరం

# తలసీమియా వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్ అమ్మ లాంటిది

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు అమ్మలాంటి సంస్థ రెడ్‌క్రాస్ అని ఈ సంస్థ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ్మశ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఎన్‌టీఆర్ జిల్లా) ఆధ్వర్యం లో శనివారం విజయవాడ, గాంధీనగర్‌లోని రోటరీ రెడ ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ్మశ, ఐఆర్ సీఎస్ ఎన్‌టీఆర్ జిల్లా ఛైర్మన్ డా. సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్షీ ్మశ మాట్లాడుతూ ఇదో మంచి కార్యక్రమమని.. తలస్సే మియా వ్యాధిగ్రస్తులకు రెడ్‌క్రాస్ నిస్వార్థంగా సేవలంది స్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తలస్సేమియా వ్యాధి గ్రస్తులు దాదాపు రెండు వేల నుంచి మూడు వేల వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. తలస్సేమియా వ్యాధిగ్రస్తులకు ఉన్నతమైన ఆరోగ్య జీవితాన్ని అందించేందుకు రెడ్‌క్రాస్ కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర గవర్నర్ దార్శనికతకు అనుగుణంగా సమష్టి కృషితో రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్షీ ్మశ తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఎన్‌టీఆర్ జిల్లా) వైస్ ఛైర్మన్ డా. వి.జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు, మెడికల్ ఆఫీసర్ డా. మదన్, హెమటాలజిస్టు (హెచ్‌సీజీ) హాస్పిటల్ డా. అమర్‌నాథ్, ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- జగన్‌దంతా దగా పాలన
- ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలు అమలు చేశాం
- ముఖ్యమంత్రి సహాయ నిధి, కార్యకర్తల సంక్షేమ నిధితో అండ
- మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. 26 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.15.62 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 455 మందికి రూ.5 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించినట్లు తెలిపారు. అదే సమయంలో పార్టీ కార్యకర్తలకు సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురికి పార్టీ సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాం. కరగ్రహారంకు చెందిన వల్లభనేని మస్తాన్, 13వ డివిజన్ రామానాయుడు పేటకు చెందిన పట్నాల సుబ్బారావు కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. కష్టంలో ఉండే ప్రతి పేద వారికి అండగా నిలిచినపుడే అసలైన సంతృప్తి అన్నారు.

రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి రంగంలో అభ్యున్నతి పథంలో నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలో కవర్ కాని చికిత్సలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తున్నాం. వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాం. ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను హామీ మేరకు అమలు చేసి చూపించాం. పేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తున్నాం.

విశాఖ కేంద్రంగా రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. గూగుల్ రాకతో అదానీ, రిలయన్స్ కూడా డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయి.

మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతలు రాద్ధాంతం చేయాలనుకుని బొక్కబోర్లా పడ్డారు. గత ఐదేళ్ల పాలనా కాలంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయకుండా కమిషన్లు దండుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలని నిర్ణయించాం. మెడికల్ విద్య, వైద్యంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల్ని రెచ్చగొట్టి కాలం నెట్టుకు రావాలనుకునే జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తులకు బుద్ధి చెబుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

కార్యక్రమంలో బీజేపీ ఇంఛార్జి సోడిశెట్టి బాలాజీ, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె నారాయణప్రసాద్ గారు, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి గారు, క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల అనిల్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, పిప్పళ్ల వెంకన్న, టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు ఇలియాస్ బాషా, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్, మండలపార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# రాయలసీమ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలి

## విశ్రాంత వైస్ ఛాన్సలర్ కాడ రామకృష్ణారెడ్డి పిలుపు

అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో: రాయలసీమ వారసత్వ స్ఫూర్తిని కవులు కళాకారులు సమాజానికి అందించాలి. రాయలసీమ సమాజం చైతన్యం కోసం కవులు చైతన్య వారధులుగా నిలవాలని రాయలసీమ మహాకవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాయలసీమ నేల చారిత్రక, సాంస్కృతిక నెలవైనదని భావితరాలకు ఆ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలని ఆయన కోరారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో డల్లాస్ ఏరియా రాయలసీమ అసోషియేషన్ సౌజన్యంతో అనంతపురంలోని జిల్లాపరిషత్ ప్రాంగణ సమావేశ మందిరంలో ఆదివారం 180 మంది కవులతో సీమ ప్రసిద్ధ ప్రదేశాలపై రాయలసీమ కవిసమ్మేళనం జరిగింది. రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త డా.అప్పిరెడ్డి, హరినాథరెడ్డి కవి సమ్మేళనాన్ని సమన్వయం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు బండి నారాయణ స్వామి, శాంతి నారాయణ, ఏలూరి యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి తదితర సాహిత్య ప్రముఖులు, విశ్రాంత ఆచార్యులు లక్ష్మీనారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి, రైతుసంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, సీమ ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో తమ సందేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్న కవులందరికి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# పెంచలయ్య హంతకులను శిక్షించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు అత్యంత ప్రమాదంగా మారాయని, విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు, గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులే లక్ష్యంగా చిలువుడిగా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని, గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని సిఎం, డిప్యూటీ సిఎం మాటలకు ఆచరణలో జరుగుతున్న దానికి పొంతనలేదని ఆయన ఆక్రోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలోని ఆర్డీటీ కాలనీలో జరిగిన సిపిఎం నేత పెంచలయ్య హత్యపై సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ తీవ్రంగా నిరసించింది. పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని అనంతపురం నగరంలోని నీలిమా సర్కిల్ వద్ద ఆదివారం మానవహారం నిర్వహించారు.

నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, బి.శ్రీనివాసులు, ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల, టి.రామాంజనేయులు, నగర నాయకులు వలి, ఇర్ఫాన్, మసూద్, ప్రకాష్ రెడ్డి, నాయకులు చంద్రిక, అశ్విని, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి మద్యం బెల్ట్ షాపుల వల్ల శాంతి భద్రతలకు తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వెంటనే స్పందించి పెంచలయ్యను హత్య చేసిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ ఆయన చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ.. పెంచలయ్యను హత్య చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్
# ఛాంపియన్‌గా ట్రీసా-గాయత్రి జోడీ



**న్యూఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ 2025లో ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ జంట మహిళల ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ట్రీసా మరియు గాయత్రి ద్వయం జపాన్‌కు చెందిన కహో ఒసావా-మై తనబేపై మూడు గేమ్‌ల పోరాట విజయాన్ని నమోదు చేసి మహిళల డబుల్స్ టైటిల్‌ను సాధించింది. టాప్ సీడ్ భారత ద్వయం ఒక ఆట వెనుకబడిన తర్వాత కూడా దాడి చేసే నైపుణ్యాన్ని ప్రదర్శించి, ప్రపంచ 35వ ర్యాంకర్ జపాన్ జంటను 17-21, 21-13, 21-15 తేడాతో ఒక గంటా 16 నిమిషాల పాటు జరిగిన ఫైనల్లో ఓడించింది. ఫైనల్ ఉత్కంఠభరితమైన 49 షాట్ల ర్యాలీతో ప్రారంభమైంది. రెండు జంటలు హోరాహోరీగా పోరాడడంతో ఒసావా-తనబే 6-3తో ఆధిక్యంలో నిలిచారు. ట్రీసా చేసిన రెండు పదునైన స్మాష్‌లు భారత జట్టును సమం చేశాయి. ఇదే సమయంలో ఒసావా ఫోర్ హ్యాండ్ పొరపాటు వారిని 8-6కి తీసుకెళ్లింది. అయితే, జపాన్ జట్టు తిరిగి జట్టులోకి చేరి విరామంలో స్వల్ప ఆధిక్యాన్ని సాధించి, తమ పట్టును 18-15కి పెంచుకుంది. భారత తప్పిదం జపనీస్ జట్టుకు ఐదు గేమ్ పాయింట్లను అందించింది. కొన్ని షాట్లు నెట్‌లోకి వెళ్ళినప్పటికీ, బ్యాక్‌కోర్ట్ నుండి ట్రీసా కొట్టిన మరో అద్భుతమైన స్మాష్ ద్వారా వారు బ్రేక్ సమయానికి 11-5 ఆధిక్యాన్ని కలిగి ఉన్నారు.ట్రీసా-గాయత్రి 17-9కి మార్చింగ్ చేశారు. ట్రీసా చేసిన గోల్‌తో 20-11కి తీసుకెళ్లాయి.

# యూత్ వరల్డ్‌లో దివ్యాంశికి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ యూత్ వరల్డ్స్‌లో దివ్యాంశి భౌమిక్ అండర్ 15 సింగిల్స్‌లో కాంస్య పతకం గెలుచుకుంది. 14 ఏళ్ల ఆమె క్లూజ్ నపోకాలో సెమీఫైనల్‌కు చేరుకుంది, ఆమె మునుపటి జట్టు పతకానికి చారిత్రాత్మక సింగిల్స్ కాంస్య పతకాన్ని జోడించింది. క్లజ్ నపోకాలో ఆదివారం జరిగిన యూత్ వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో బాలికల సింగిల్స్‌లో ఈ పతకాన్ని దక్కించుకుంది. 32వ రౌండ్‌లో దివ్యాంశి ఐర్లాండ్‌కు చెందిన జాడే మోరిస్‌ను ఓడించి బలంగా ప్రారంభించింది. 16వ రౌండ్‌లో, ఆమె దక్షిణ కొరియాకు చెందిన కిమ్ మిన్సియోను 4-2తో ఓడించింది. జపాన్‌కు చెందిన కోకోమి ఇషిడాపై ఆమె క్వార్టర్ ఫైనల్ విజయం ఆమె ప్రచారంలో అత్యుత్తమ ఫలితం. దివ్యన్షి 4-2 (11-9, 13-11, 10-12, 11-9, 11-7)తో విజయం సాధించింది. ఆమె పరుగు సెమీఫైనల్లో చైనాకు చెందిన జు కిహుయ్ చేతిలో 1-4 తేడాతో (11-4, 12-10, 10-12, 11-6, 11-8) ఓడిపోవడంతో ముగిసింది. టోర్నమెంట్‌లో అంతకుముందు అండర్ 15 బాలికల జట్టు కాంస్య పతకం సాధించిన తర్వాత, 14 ఏళ్ల ఆమె ఈ పోటీలో తన రెండవ పతకాన్ని కూడా సాధించింది. దీంతో దివ్యాంశి యూత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లలో సింగిల్స్ పతకం గెలుచుకున్న మూడవ భారతీయురాలిగా నిలిచింది, పయాస్ జైన్ (2021) మరియు సుహానా సైని (2021) తర్వాత నిలిచింది.

## హాకీ ప్రపంచ కప్‌లో
# భారత్ రెండో విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల జూనియర్ హాకీ ప్రపంచ కప్-2025లో ఒమన్ పై భారత్ అద్భుతమైన ప్రదర్శనతో రెండో విజయం నమోదు చేసింది. దీంతో రెండో మ్యాచ్‌లోనూ క్లీన్ షీట్‌ను భారత్ నిలబెట్టుకుంది. ఒమన్‌తో జరిగిన పూల్ బి మ్యాచ్‌లో భారత జట్టు 17-0 తేడాతో ఈ విజయం సాధించింది. గత మ్యాచ్‌లో భారత్ చిలీని 7-0 తేడాతో ఓడించింది. ఈరోజు హాకీలో మన్మీత్ సింగ్ (17వ నిముషం, 26, 36), అర్ష్‌దీప్ సింగ్ (4, 33, 40), దిల్‌రాజ్ సింగ్ (29, 32, 58) హ్యాట్రిక్ గోల్స్ సాధించగా, అన్మోల్ ఎక్కా (29), అజీత్ యాదవ్ (34, 47), గుర్జోత్ సింగ్ (39, 45) ఇంగలెంబా తౌనౌజమ్ లువాంగ్ (43, 50), సర్దా నంద్ తివారీ (55) కూడా భారత స్కోరుకు దోహదపడ్డారు. ఈ విజయంతో, భారత్ పాయింట్ల పట్టికలో స్విట్జర్లాండ్ కంటే 24 గోల్స్ ఆధిక్యంలోఅగ్రస్థానంలో ఉంది. 4వ నిమిషం ప్రారంభంలో గోల్ చేయడానికి అనుమతించినప్పటికీ ఒమన్ రక్షణలో బాగా రాణించింది. అర్ష్‌దీప్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్ స్కోరు కార్డును తెరిచినా తర్వాతి నిమిషాలు అనుకున్నట్లుగా సాగలేదు. ఒమన్ అడ్డుకునే యత్నం చేసింది. అయితే రెండవ క్వార్టర్ ప్రారంభమైన మూడు నిమిషాల్లోనే మన్మీత్ సింగ్ ద్వారా భారత్‌కు 2వగోల్ వచ్చింది. ఈ క్వార్టర్‌లో 3గోల్స్ నమోదయ్యాయి, ఇదిభారత్ అత్యధిక స్కోరింగ్ నందించింది. మన్మీత్ (26) మళ్ళీ గోల్‌చేయగా, అన్మోల్, దిల్రాజ్ (29) గోల్ చేయడంతో భారత్ తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 5-0తో అద్భుతమైన ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో క్వార్టర్‌లో 5 నిమిషాల వ్యవధిలో మరో 4 గోల్స్ సాధించారు, మన్మీత్ తన అర్హత కలిగిన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. దిల్‌రాజ్, అర్ష్‌దీప్‌లు చెరో 2 గోల్స్‌తో తమ గోల్ ఫెస్ట్‌ను కొనసాగించారు. ఈ క్వార్టర్‌లో మరో 3 గోల్స్ రావడంతో ఒమన్ తీవ్ర ఒత్తిడికి గురైంది. 12-0 ఆధిక్యంతో, చివరి క్వార్టర్ కేవలం లాంఛనప్రాయంగానే మిగిలిపోయింది. ఈ క్వార్టర్‌లో భారత్ మరో 5 గోల్స్ చేసింది.






# ఆర్‌సిబి, ఆర్‌ఆర్ ఫర్ సేల్
## ఐపిఎల్‌కు ముందు ఫ్రాంచైజీల నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 కొత్త సంవత్సరంలో ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి డిసెంబర్ 16న మినీ వేలం జరగనుంది. దానికి ముందు ఫ్రాంచైజీల యాజమాన్యాలలో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) ఇప్పటికే అధికారికంగా అమ్మకానికి ఉంచబడింది. అయితే ఒక్క ఆర్సీబీ మాత్రమేకాదు, మరో ఫ్రాంచైజీ కూడా మార్కెట్లో అమ్మకానికి సిద్ధం అవుతోంది. 2008లో ఐపీఎల్ ప్రారంభ ఎడిషన్ ఛాంపియన్‌లైన రాజస్థాన్ రాయల్స్‌తో పాటు, ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) కూడా అమ్మకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పూణే, అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు లేదా యుఎస్ఎ కి చెందిన వారు వీటిని కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌లోని 65శాతం వాటా ఉన్న రాయల్స్ స్పోర్ట్స్ గ్రూప్ (ఎమర్జింగ్ మీడియా స్పోర్టింగ్ హోల్డింగ్స్ లిమిటెడ్) యాజమాన్యంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఇందులో లాచ్లాన్ ముర్డోక్, రెడ్‌బర్డ్ క్యాపిటల్ పార్టనర్స్ కీలకమైన మైనారిటీ వాటాదారులు ఆర్‌సిబినిఇ అమ్మకానికి పెట్టే ప్రక్రియను ప్రారంభించినట్లు నవంబర్ 5న డియాజియో ధృవీకరించింది. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్, మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ అధిపతి రంజన్ పాయ్ ఆర్‌సిబిని కొనుగోలు చేయాలనుకుంటున్న వారిలో ఉన్నారు. ఈ ఇద్దరు వ్యాపారవేత్తలు కర్ణాటకకు చెందిన వారు. బెంగళూరులో స్థిరపడ్డారు. ఇద్దరూ ఆర్థికంగా బలవంతులు. ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన జట్టును కొనుగోలు చేసే సామర్థ్యం వారికుంది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదార్ పూనావాలాతో కలిసి కామత్, పాయ్ సంయుక్తంగా బిడ్‌లో పాల్గొనున్నారు. కామత్ నికర విలువ 2.5 బిలియన్ డాలర్లు. పాయ్ నికర విలువ 2.8 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు కలియాండ అర్హత

**న్యూఢిల్లీ:** ఆసియా పసిఫిక్ వైల్డ్‌కార్డ్ ప్లే ఆఫ్‌ను గెలుచుకున్న తర్వాత నికి కలియాండ పూనాచ 2026 ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ మెయిన్ డ్రాలో స్థానం సంపాదించాడు. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండవ సీడ్ నికి కలియాండ థాయిలాండ్‌కు చెందిన ప్రుచ్యా ఇసారోతో జతకట్టి తమ మొదటి మ్యాచ్‌లో టియాంజి కియాన్-బోవెన్ వుపై గెలిచింది. తదుపరి సెమీఫైనల్లో పాక్ లాంగ్ యెంగ్-చిహా చి హువాంగ్‌లను ఓడించింది. ఫైనల్లో, వారు జపాన్‌కు చెందిన సెయితా కుసుహారా-కట్సుకి నకగావాపై 6-4, 6-3 తేడాతో ఘన విజయం సాధించి ఆస్ట్రేలియన్ ఓపెన్ వైల్డ్‌కార్డ్‌ను పొందారు. దీంతో తొలిసారి గ్రాండ్‌స్లామ్ మెయిన్ డ్రాలో అడుగుపెట్టాడు. ఈ అర్హత పూనాచా యొక్క మొదటి గ్రాండ్ స్లామ్ మెయిన్‌డ్రా ప్రదర్శనను సూచిస్తుంది. 30 ఏళ్ల అతను తన కెరీర్‌లో ఎక్కువ భాగం ఎటిపి ఛాలెంజర్ మరియు ఐటిఎఫ్ సర్క్యూట్‌లలో పోటీ పడ్డాడు. అక్కడ అతను కెరీర్‌లో అత్యధిక డబుల్స్ ర్యాంకింగ్‌ను ప్రపంచ నంబర్ 98కి చేరుకుని ఆరు ఛాలెంజర్ టైటిళ్లను గెలుచుకున్నాడు. ఆస్ట్రేలియాలో అవకాశం ఇప్పుడు అతన్ని ఎలైట్ అంతర్జాతీయ డబుల్స్ జట్లతో పాటు ఉంచుతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# 'దిత్వ' తుఫాన్ గండం.. రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**
**-చేతికొచ్చిన పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి**
**-తుఫాన్ ఏపీ వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో స్పీకర్ కీలక సూచనలు**

నర్సీపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వ' తుఫాన్ ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈ తుఫాన్ ఇప్పటికే చెన్నైను దాటుకుని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ఈ తరుణంలో రైతులు తమ పంటల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట, చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల బారిన పడి నష్టపోకూడదని స్పీకర్ ఆకాంక్షించారు. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు 10వ పేజీలో

## ఆటపాటలతో విద్యాబుద్ధులు
# నేర్పే తీరు బాగుంది..



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

విశాఖ జిల్లా, పెందుర్తి మండలం, పినగాడి మండల ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ పల్టాసింగి అలివేలి మంగ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని.. ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పుతున్న తీరు చాలా బాగుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. లెర్నింగ్ మేడ్ ఈజీ విత్ "ఆక్టివిటీస్" టీచింగ్ విధానంతో చదువు పట్ల పిల్లలు ఆసక్తి కనబరిచేలా విధులు నిర్వర్తిస్తున్న టీచర్‌కి అభినం దనలు. యూనిక్యూ ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడ్స్, నో బ్యాగ్ డే యాక్టివిటీస్, వర్డ్ బిల్డింగ్స్, ఫ్లన్ ఎఫ్ ఎల్ ఎన్ బేస్డ్ లెర్నింగ్ వంటి అంశాలను పిల్లలకు బోధిస్తూ.. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న టీచర్ పల్టాసింగి అలివేలి మంగ కృషి ప్రశంసనీయం అని మంత్రి నారా లోకేష్ కొనియాడారు.

# కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు కసరత్తు
## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. విశాఖ, అమరావతి, రాయలసీమ జోన్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. విశాఖ జోన్‌లో 9 జిల్లాలు, అమరావతి జోన్‌లో 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉంటాయి. ఒక్కో జోన్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారిని సీఈవోగా నియమించనున్నారు. విశాఖ జోన్‌కు యువరాజ్, అమరావతి జోన్‌కు మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు సీఈవోలుగా నియమితులయ్యారని తెలిసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖ, అమరావతి, రాయలసీమ పేర్లతో ఈ జోన్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు పూర్తి చేసిన ఏపీ సర్కార్ ఏ క్షణమైనా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

**మూడు జోన్లు ..**

విశాఖపట్నం కేంద్రంగా 9 జిల్లాలతో ఒక జోన్ ఏర్పాటు చేస్తే అమరావతి కేంద్రంగా 8 జిల్లాలతో మరో జోన్ ఉంటుంది. ఇక రాయలసీమ 9 జిల్లాలతో తిరుపతి కేంద్రంగా రాయలసీమ ఎకనమిక్ రీజియన్ ఏర్పాటు కానున్నాయి. బోర్డుల ఏర్పాటు, విధి విధానాలకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రతి జోన్ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేస్తుంది. ఇందులో భాగంగా ఒక్కో జోన్‌కు సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించనుంది. రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలను నీతి ఆయోగ్, సింగపూర్ దేశానికి చెందిన ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో రూపొందిస్తున్నారు. దీనికి అనుబంధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఓ స్టీరింగ్ కమిటీని కూడా పని చేయనుంది.




# నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..

**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**




ఎలమంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం మేఘ జాబ్ మేళాను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్య ను పూర్తి చేసిన తర్వాత యువత ఉద్యోగ వేటలో ఉంటారని దీనిని సరియైన రీతిలో ముందుకు ఎవరైతే వెళ్తారో వారు అత్యు న్నత శిఖరానికి వెళ్తారని అన్నారు. దేశం కోసం పనిచేయాల్సిన బాధ్యత యువతపై ఉందని నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం అనేక కంపెనీలు తీసుకువస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ప్రధానంగా ఒకే ఉద్యోగం రావాలని దాని మీదే ఆధారపడకుండా మొట్టమొదటిసారిగా ఒక ఉద్యోగంలో చేరి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని అనుభవం సంపాదించాలని సూచించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ కంపెనీలు కూడా జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పనిచేయాల్సి వస్తుందని అందుకు అనుగుణంగా అన్ని విధాలుగా శాస్త్రీయ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో 18 కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 315 మంది పైగా అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారని, 151 అభ్యర్థులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, జిల్లా నైపుణ్యాధికారి గోవిందరావు, ఎంపీడీవో కొండలరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు కొట్టారు శ్రీనివాసరావు, కొటారు నరేష్, గుర్రాల శేఖర్, లాలం సోమనాయుడు, లవుడు లోవరాజు, అనపర్తి రాజు, వివిధ కంపెనీలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




















## బ్రహ్మకుమారీ మౌంట్ అబూ ప్రధాన సేవా పీఠంలో
# మాజీ మంత్రి ముత్తంశెట్టి దంపతులు



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

రాజాస్థాన్ మౌంట్ అబూలో గల బ్రహ్మ కుమారీ సేవా పీఠంని ఆదివారం సతీసమేతంగా మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయన ద్యాన మందిరంలో కొంత సేపు ఆధ్యాత్మిక లో పాల్గొని అనంతరం బ్రహ్మ కుమారీస్ ముఖ్యులు మృత్యుంజయ్ బాయ్ - సుదేష్ దీదీలను కలుసుకొని సంభాషించారు.

# ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ



ఆరిలోవ, నవంబర్ 30, ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ తనదైన శైలిలో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన నగరంలో అన్ని పోలీస్ స్టేషన్లో ఆదివారం రాత్రి ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టేషన్లో రోజువారీ 10వ పేజీలో

**క్రీడల్లో ప్రతిభ సాధిస్తే ఉపాధి అవకాశాలు**
**దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ.పల్లవి** 10లో


















## డిసెంబర్ 3న హనుమత్ వ్రతం



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఈ నెల 3 డిసెంబర్ బుధవారం హనుమత్ వ్రతం ఉత్సవం అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి.. ఉదయం 6 నుండి 7:30 వరకు ప్రత్యేక పూజపంచామృత అభిషేకం, తమలపాకులతో సహస్రనామార్చన జరుగునని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు.

## సమైక్యతా భావాలకు ప్రతిబింబాలు క్రీడలు!

### గ్రీన్ డేల్ స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


(మధురవాడ - ప్రభాతవార్త)



విద్యార్థులలో తమ క్రమశిక్షణని మెరుగు పరచుకోడానికి, మానసిక, శారీరక ధృఢత్వానికి, "సమైక్యతా భావాలకు ప్రతిబింబాలుగా క్రీడలు" గోచరిస్తాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు పేర్కొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన 'గ్రీన్ డేల్ స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవం 2025-26"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. పోతిన మల్లయ్యపాలెం స్కూల్ మైదానంలో "ఆల్ రౌండ్ ది వరల్డ్ ఇన్ 90 మినిట్స్" అనే ప్రత్యేక థీమ్‌తో, ప్రపంచ సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత, అవగాహన, సమన్వయంతో కూడిన పలు కళాప్రదర్శనలు ప్రతిబింబించాయి. ఈ వేడుకలలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న గ్రీన్ డేల్ స్కూల్ చైర్మన్ డా.ఎస్.పీ.రవీంద్ర, కరస్పాండెంట్ డా.సుంకరి విజయరవీంద్ర మాట్లాడుతూ తమ స్కూల్లో చదివే విద్యార్థులకు సమగ్రమైన ఆధునిక విద్యతో పాటుగా, ఉన్నత విలువలకు దోహదపడే అనేక క్రీడలు, యోగ, హార్స్ రైడింగ్ తదితర అంశాలలో శిక్షణను అందిస్తున్నామన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న సిఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, ఫ్లూయెంట్స్ గ్రిడ్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ సీఈఓ మురళీకృష్ణ గన్నమని మాట్లాడుతూ చిన్నతనం నుండే చిన్నారులకు విద్యతో పాటుగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాశానికి కృషి చేస్తున్న గ్రీన్ డేల్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని కొనియాడారు. ఉత్సవ ప్రధాన నిర్వాహకురాలు, ప్రిన్సిపల్ ఎస్‌పీఎం. దివ్యదాస, డైరెక్టర్ తేజముత్యం మాట్లాడుతూ " క్రీడా దినోత్సవం 2025-26"లో 1300 విద్యార్థులు, 4000 మందికి పైగా తల్లి తండ్రులు, బంధువులు పాల్గొనడం ఆనందనీయమని, వేడుకలను విజవంతం చేసిన ముఖ్య అతిథులకు, గ్రీన్ డేల్ స్కూల్ యాజమాన్యం, సిబ్బందికి, తల్లి దండ్రులకు తమ కృతజ్ఞతలను తెలిపారు.

## ఆపదలో ఉన్న కాపు కుటుంబాలకు అండగా నిలవాలి..

గాజువాక,నవంబర్ 30,ప్రభాతవార్త



శీలానగర్ ఎయిర్ పోర్ట్ దరి దాసరి మెట్టలో శ్రీ పైడిమాంబ కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పిక్నిక్ జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ గాజువాక 67,68వ వార్డులో వున్న కాపు తెలగ బలిజ కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం వన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న కాపు కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని కోరారు. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కాపు సంఘం అధ్య క్షుడు ప్రగాడ వీరబాబు, అధ్యక్షుడు గుడివాడ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి అంబటి విజయభాస్కర్, ట్రెజరర్ గల్లా అమ్మాజి, శ్రీనివాస్, అప్పారావు, బత్తుల రాంబాబు, కోటేశ్వరరావు, అచ్యుత రావు, కృష్ణా పాల్గొన్నారు.

## స్టీల్ టీఎన్‌టియుసిలో చేరిన సిఐటియు కార్యకర్తలు

### కండువా కప్పి ఆహ్వానించిన విల్లా



గాజువాక,నవంబర్ నవంబర్ 30,ప్రభాతవార్త:

స్టీల్ టీఎన్‌టియుసిలో చేరిన ఎస్‌వి అప్పలరాజు, అమరపిన్ని భాస్కర రావు, గుదే కృష్ణను సాదరంగా టిఎన్‌టియుసిలోకి ఆహ్వానించి రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు విల్లా రామ్‌మోహన్ కుమార్ స్టీల్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విల్లా రామ్ మోహన్ కుమార్ మాట్లాడుతూ టిఎన్‌టియుసిని బలోపేతం చేయడానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుకు చేసిన కృషిని కార్మికులకు తెలియజయాలని కోరారు. యూనియన్‌కు కార్యకర్తలు పట్టుకొమ్మలు లాంటి వారి అని వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా మని అన్నారు. గాజువాక టిఎన్‌టియుసి అధ్యక్షులు జి.అంజిబాబు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



విశాఖపట్నం స్థానిక రుషికొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ తిరుమల తిరుపతి దేవస్థానముల సాంస్కృతిక కళా వేదికపై శనివారం సంధ్యా సమయాన నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ నృత్య దర్శకురాలు కే లిపికారెడ్డి ఆధ్వర్యంలో అష్టోత్తర శత నృత్య సంగీతార్చనలో భాగంగా 42వ ఆధ్యాత్మిక ఉత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సలహాదారు కమిటీ అధ్యక్షులు టీటీడీ చోడే పట్టాభిరామ్ హాజరైనారు. అనంతరం ఆయన కళాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భారతదేశ సంస్కృతికి వారధులుగా నిలుస్తున్న కళాకారులను వారితోపాటు సాంప్రదాయ కళలను ప్రోత్సహించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంస్థ తరపున చక్కని కార్యక్రమాలను చేపడుతున్న ప్రతినిధులను అభినందించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా అతిథుల సమక్షంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం సంగీతం, నృత్య విభాగ అధిపతి ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఆచార్య కె.సరస్వతి విద్యార్థిని కూచిపూడి నృత్య ప్రదర్శనను అనుగ్రహించారు. ప్రముఖ నృత్య గురువు గాన మంజూష బిరుదును ప్రదానం చేయడమైనది. సంస్థ విద్యార్థులు ప్రద ర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అన్నమాచార్య సంకీర్తనలాపన విచ్చేసిన వారిని ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారి సన్నిధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు, సంస్థ వ్యవస్థాపకులు కే.సత్యనారాయణ రెడ్డి విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ ఎస్‌విబిడిఎవిబి 40 వసంతాల ఉత్సవం



విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త

1985లో శాఖాపరంగా కోసం ప్రముఖులు సంఘ సేవ కుల డా.కొండపి నాగేశ్వరరావు ఎంతో శ్రమించి స్థాపించిన ఈఎస్‌విబిడిఎవిబి 40 వసంతాల పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు గణేష్‌బాబు సంకలనం చేసిన విశ్వకర్మ వేద విజ్ఞానమ్ ఆవిష్కరణ సభకు అధ్యక్షుడుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య త్రిమూర్తుల గౌరీ శంకర్ వ్యవహరించారు. ముఖ్యఅతిథులు ఆచార్య చంద్రపాటి, భాషా ప్రవీణ బ్రహ్మశ్రీ తుమ్మోజు, భాషా ప్రవీణ నూతలపాటి, సనాతన సాహితీ బ్రహ్మశ్రీ పులుకూరి, కవి సింహ పోకిరి కాశీవిశ్వపతి సాహిత్య పీఠం గర్లపాటి, ఏలూరి, వంగిపర్తి, చీరాల దేశీయ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యేల్చూరి, అముదాలపల్లి ఎండి గిరిట్ చైన్నై, కుందూరి ముక్తకంఠంతో సృష్టి ఆరంభంలో స్వయంభువుగా విశ్వకర్మ పరమాత్మ మాత్రమే అవతరించి తానే 33 దేవతలను పంచ భూతాలను ఈ జగత్తును సృష్టించారు. గణేష్ బాబు ఇటువంటి గ్రంథం సంకలనం చేయడం వారి తండ్రి తలపెట్టిన కార్యం పూర్తి చేయడం చాలా గొప్ప విషయం. గణేష్ బాబు ఈఎస్‌విబిడిఎవిబి 40 వసంతాల ఉత్సవ రూబీ యానివర్సరీ ఈ సందర్భంగా 40 మందికి ప్రముఖులను ఘనముగా సన్మానించారు. గణేష్‌బాబు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఆరిలోవ, నవంబర్ 30, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు గాంధీనగర్‌లో తెదేపా నాయకులు కాకి గంగరాజు వైద్యం నారాయణో హరి అనే నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 184 మందికి వైద్యం అందించి ఉచితంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. కాకి గంగరాజుని ఎమ్మెల్యే అభినందిస్తూ ఇలాంటి వైద్య శిబిరాలను వార్డు నలుమూలల ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందించాలని అభిప్రాయంచారు. ఈ వైద్య శిబిరంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, టిడిపి నాయకులు రంగాల మంగరాజు, గాడి సత్యం, మూర్తి వర్మ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాంతీయ పెట్టుబడిదారుల అవగాహన సదస్సు

ఆరిలోవ, నవంబర్ 30, ప్రభాతవార్త

సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ ఆఫ్ ఇండియా పుదుచ్చేరిలో అవగాహనపై నిర్వహించిన హై-ఇంపాక్ట్ రీజనల్ ఇన్వెస్టర్ సెమినార్‌ను విజయవంతంగా జరిగింది. ఈ సెమినార్ దేశవ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత, పెట్టుబడిదారుల్లో అవగాహన, పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా భాగస్వామ్య చొరవగా ముందుకు వచ్చింది. ఈ సెమినార్‌లో సివిల్ సర్వెంట్లు, ప్రస్తుత, కొత్తగా ప్రవేశిస్తున్న పెట్టుబడిదారులు, విద్యార్థులు, నిపుణులు మరియు సామాజిక వర్గాల ప్రతినిధులు వంటి విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విభిన్న ప్రేక్షకులు పాల్గొన్నారు. సదస్సును ప్రారంభిస్తూ.. తుహిన్ కాంత పాండే, చైర్మన్, సెబీ మాట్లాడుతూ "పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు పారదర్శకమైన, బలమైన, న్యాయమైన నియంత్రణ వ్యవస్థను రూపొందిద్దమంలో సెబీ, అవగాహన నిబద్ధతను ఆయన నొక్కిచెప్పారు. పెట్టుబడిదారుల రక్షణ మరియు మార్కెట్ సమగ్రత అత్యంత కీలకమని ఆయన హైలైట్ చేశారు. ఆశిష్ కుమార్ చౌహాన్, ఎండీ అండ్ సీఈవో, ఎన్ఎస్ఇ ఇలా అన్నారు. పెట్టుబడిదారుల విద్య, అవగాహన మరియు రక్షణకు దారి చూపడం ఎన్ ఎస్ ఇ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా వనసమారాధన



గాజువాక,నవంబర్ 30,ప్రభాతవార్త

గాజువాక బిహెచ్ఇఎల్ కాపు ఉద్యోగుల సంఘం శ్రీకృష్ణ దేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా తంతడి బీచ్ దగ్గర వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఘణంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ గత ముప్పై ఆరు సంవత్సరాలుగా శ్రీ కృష్ణ దేవరాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిహెచ్ఈఎల్ ఉద్యోగులు సంవత్సరానికి ఒక రోజు కుటుంబ సభ్యులతో కలిసి పిక్నిక్‌లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. పిల్లలతో కలసి ఆటపాటలతో ఆనందంగా గడిపారని అన్నారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేసారు. కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు బొండా బాబూరావు, బిజేపి జిల్లా నాయకులు కానూరు అప్పలరాజు, 69వ వార్డు అధ్యక్షులు అనకాపల్లి శ్రీను, బిజేపి 66వ వార్డు అధ్యక్షురాలు భారతి, కాపు సంఘం అధ్యక్షులు దేముడు,ప్రధాన కార్యదర్శి కోన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం....ప్రజల హక్కు

గాజువాక,నవంబర్ 30,ప్రభాతవార్త



వైద్య కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటిసంత కాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పెదగంట్యాడలో గాజువాక వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనియన్ సభ్యులు కలిసి సంతకాలు సేకరించిడం జరిగింది. పిట్టా రెడ్డి, మార్డుపూడి పరదేశి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీ నిర్మాణానికి అడుగులు వేసింది. అయితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటి కరణకు ప్రయత్నించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వంలోనే కొనసాగేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోందేశీ వెంకటరమణ రెడ్డి, గోందేశీ శ్రీనివాస్ రెడ్డి,ధర్మపురి చక్రవర్తి, సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా చంద్రయ్య,వాసా అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై దాడి చేసిన భర్తపై హత్యాయత్నం కేసు



గాజువాక,నవంబర్ 30,ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన భర్త నిర్దాన దాదియ్యపై మల్కాపురం పోలీసులు ఆదివారం హత్యాయత్నం కేసు నమోదు చేసి, నిందితుని అరెస్టు చేసి జైలుకు పంపారు. మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమించి మహిళలపై ఎవరైనా దాడులకు తెగబడినట్లైతే వాళ్లకు జైలే శరణ్యమని, నిందితులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల వన సమారాధన

### 3500 మంది హాజరు -భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథి -చిన్నారుల ఆట పాటల డాన్స్‌లతో సందడి -ఆధ్యాత్మికతతో పాటు యువతను ఆకట్టుకునే గేమ్స్, లక్కీడ్రా, హౌసీ -చిన్నారులకు బహుమతులు

విశాఖపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త



ఆర్యవైశ్య యువజన సంఘం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో గంభీరం ప్రాంతంలో గల పైడా విద్యాసంస్థల మైదాన ప్రాంగణంలో కార్తీక వన సమారాధన ఘనంగా జరిగింది. నగరంలో నివసిస్తున్న ఆర్యవైశ్యులందరినీ కలుపుకొని ఉమ్మడి కుటుంబాలు కనుమరుగైపోయి మైక్రో ఫ్యామిలీస్ గా వుంటున్న ఈ కాలంలో సంవత్సరంలో కనీసం ఒక్కరోజు అయినా మొత్తం కుటుంబాలతో కలిసిమెలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో మమతానురాగాలను పెంపొందించుకునే విధంగా ఈ కార్తీక వన సమారాధనను ఏర్పాటు చేసినట్లు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నేతి శ్రీనివాసరావు, కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ, కోశాధికారి దుర్గా నూకేశ్వర రావులు తెలిపారు. ఈ కార్తీక వనసమారాధనలో పెద్దలకు నచ్చే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పిల్లలకు వివిధ రకాల ఆటలు, పాటలు, యువతను ఆకర్షించుకునే విధంగా వివిధ రకాలైన గేమ్స్, లక్కీ డ్రా, తంబోలా, హౌసీ వంటివి ఏర్పాటు చేసినట్లు మరియు కార్తీక వన సమారా ధనలో సుమారు 3500 మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నట్లు పిక్నిక్ నిర్వహణ కమిటీ చైర్మెన్ గుండా శ్రీనివాసరావు కొప్పాక లక్ష్మి తెలిపారు. విశిష్ట అతిథిగా భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు విచ్చేసి మాట్లాడుతూ నగరంలోని ఆర్యవైశ్యులు అందరూ ఏకతాటిపై నిలబడి ఇటువంటి సామూహిక, సంఘటిత కార్యక్రమాలు నిర్వహించడం ఆనంద దాయకమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎన్నదగినదని అన్నారు. ఆర్యవైశ్యులందరూ ఎల్లప్పుడూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతారని, దేశానికి స్వాతంత్రం సంపాదించు పెట్టిన మహాత్మా గాంధీ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడానికి ముఖ్య భూమిక పోషించిన పొట్టి శ్రీరాములు ఇటీవల కాలంలో రాజకీయాలలో మచ్చలేని మనిషిగా ఖ్యాతి పొందిన కొనిజేటి రోశయ్య ఆర్యవైశ్యులవ్వటం యావత్తు ఆర్యవైశ్యులందరూ గర్వించదగిన విషయమని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావుని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ వన సమారాధనలో చిన్నారుల ఆటలు, పాటలు, హుషార్ డాన్స్‌లు కార్యక్ర మానికి హాజర్కెన వారందరినీ మైమరపించాయి. చిన్నారులందరికీ ప్రోత్సాహకాలందజేశారు. కార్యక్రమంలో నగరంలో ప్రముఖ వ్యాపార సంస్థలైనట్టి వంటి భాగ్యశ్రీరామ్ జ్యువెలర్స్, స్వాతి షాపింగ్ మాల్, కుసుమంచి జువెలర్స్, వంశీ టెక్స్టైల్స్ వారి ఆర్థిక సహాయంతో హౌసీ, లక్కీ డ్రా వంటి కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బంగారు, వెండి వస్తువులు, పట్టు చీరలు, సామానులు, లక్కీ డ్రా నిర్వహించి వాషింగ్ మెషిన్, టీవీ, ఫ్రిడ్జ్ వంటి విలువైన ఉపకరణాలు బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు, సందడి సందడి చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు కొప్పాక లక్ష్మి, పాలూరి వరప్రసాద్, కొత్త అరుణ్ కుమార్, గుండా శ్రీనివాస్, కన్యకాపరమేశ్వర దేవస్థాన సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, పాలూరి వెంకట అశోక్ కుమార్, వాసవి కళ్యాణ మండప సంఘ ప్రతినిధులు నున్న గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటితే పర్యవసానాలు : మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు



గాజువాక,నవంబర్ 30,ప్రభాతవార్త

రౌడీ షీటర్స్ హద్దు మీరితే చట్ట పరమైన చర్యలు తప్పవని మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు హెచ్చరించారు. ఆదివారం మల్కా పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లం దరినీ ఆదివారం పోలీస్ స్టేషన్కు పిలిపించి వారందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మంచి నడవ డికతో ఉండమని గీత దాటితే పర్యవసానాలు వేరేగా ఉంటాయని మల్కాపురం సిఐ గోలగాని అప్పారావు హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా గొలగాని అప్పారావు మాట్లాడుతూ సంఘావిద్రోహులు ఎంతటి వారైనా ఉపేంక్షించేది లేదని, భాదితులకు న్యాయం చేయడమే పోలీసులు లక్ష్యం అని అన్నారు.

## రైతుల గుండెలలో గుబులు రేపుతున్న దిత్వా తుఫాను

పద్మనాభం, నవంబరు 30, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను రైతుల గుండెలలో గుబులు రేపుతుంది.ఈ తుఫాను కారణంగా ఆదివారం వాతావరణంలో మార్పులు వచ్చి ఆకాశంలో దట్టమైన మేఘాలు కనిపిం చడంతో వరి పంటను కాపాడుకోవడానికి రైతులు పంటపొలాలలోకి పరుగులు తీస్తున్నారు.ప్రస్తుతం వరిపంటను కొందరు కోస్తున్నారు, మరికొందరు నూర్పులు వేస్తున్నారు. దీంతో తిండి గింజలను, మడులలో ఉన్న చేనును కాపాడడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గత నాలుగు రోజుల నుండి తుఫానుపై ప్రసార మాధ్యమాలలో వార్తలు రావడంతో పంట దశకు వచ్చిన చేనును కొయ్యకుండా మడులలో వదిలేశారు. దీంతో రైతులు ఆంధోళన చెందుతున్నారు. ఈ సమయంలో వర్షం కురిస్తే రైతులు కుదేలయ్యే పరిస్తితులు నెలకొంటాయి. వర్షం రాకూడదని రైతులు ఇంటిల్లిపాది పూజలు చేస్తున్నారు. చివరికి దిత్వా తుఫాను రైతులకు మేలు చేస్తుందా కేడు చేస్తుందా వేచి చూడాలిమరి.

## విజయవంతంగా వంద రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలు



ఆరిలోవ, నవంబర్ 30, ప్రభాతవార్త

మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యంత క్లిష్టమైన వంద రోబోటిక్ క్యాన్సర్ సర్జరీల ను విజయవంతంగా పూర్తి చేసింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన క్యాన్సర్ సంరక్షణను అందించడంలో ఇది ఒక ముఖ్య మైన ముందడుగు అని చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డా.వి.కార్తీక్ చంద్ర తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు గడిచిన ఏడాదిలో 396 రోబోటిక్ సర్జరీలు జరిగాయని అందులో 100 రోబోటిక్ ఆంకో-సర్జరీలు నిర్వహిచడం జరిగిందని తెలిపారు. అనస్థీటిస్టులు, నర్సింగ్ నిపుణులు సాంకేతిక నిపుణులతో కూడిన నిష్ణాతులైన బృందం సహకారం అందించిందని, దీనికి డా.కార్తీక్ చంద్ర ఉత్తమ సహకారం అందించారని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి గైనకాలజ ఈ అధునాతన సాంకేతికత సంక్లిష్టమైన గైనకాలజీ పరిస్థితులకు సురక్షితమైన సమర్థవంతమైన చికిత్సను అందించడానికి వీలు కల్పిస్తుందని ఆమె అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం డా.కార్తీక్ చంద్ర అతని బృందాన్ని అభినందించింది. డా.స్వర్ణ, మెడికవర్ సెంటర్ హెడ్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ

9వ పేజీ తరువాయి ..

నమోదు అవుతున్న ఫిర్యాదుల పుస్తకాన్ని పరిశీలించి, రోజువారి స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల క్రమ సంఖ్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు గంటపాటు తనిఖీ నిర్వహించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, నేడు కైలాసగిరి కొండపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తగుచర్యలు చేపట్టాలని సీఐ మల్లేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి చాలామంది టూరిస్టులు వస్తారని ముఖ్యంగా మహిళలకు చిన్నారులకు ప్రమాదాలు నేరాలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## ఆనందోత్సాహాలతో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పద్మనాభం, నవంబరు 30,ప్రభాతవార్త



మండలంలో కుర్రపల్లి కాలనీలో ఉన్న ఓ రిసార్ట్‌లో ఆదివారం అనకాపల్లి జిల్లా చీడకాడ మండలం అప్పలారాజుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84వ సంవత్సరంలో పదివ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమంను పూర్వ విద్యార్థి మాడుగుల మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అలాగే రీసార్టులో ఏర్పాటు చేసిన చిన్ననాటి గ్రూపు ఫోటోలో ఎవరు ఎక్కడ ఉన్నారని వెతుకుకున్నారు. అనంతరం వారు కుటుంబం, పిల్లలు బాగోగులు, కష్టాలు, సుఖాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆనాడు వారికి జీవశాస్త్రం బోధించిన ఉపాధ్యాయులు సత్యంను ఘనంగా సత్కరించారు. మద్యాహ్నం వయస్సును మరిచిపోయి ఆటపాటలతో సరదాగా గడిపారు. అలాగే చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## సింహాద్రినాధుని ఆర్జిత సేవలు రద్దు



గోపాలపట్నం, నవంబరు 30,ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవ స్థానం, సింహాచలంలో శ్రీ తిరుమంగై యాళ్వార్ తిరు నక్షత్రం సందర్భంగా ఆర్జిత సేవల రద్దు చేస్తున్నట్లు దేవస్థానం ఈవో సుజాత తెలిపారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో 30 నుండి 04.12.2025 (గురువారం) వరకు శ్రీ తిరుమంగై యాళ్వార్ తిరు నక్షత్ర మహోత్సవం వైభవంగా జరగనున్నది. ఉత్సవాల సందర్భంగా, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, దేవస్థానంలో ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. సహస్రం, స్వర్ణ పుష్ప, తులసీఅర్చనం, గరుడసేవ, నిత్య కళ్యాణం రద్దు చేసారు. ప్రత్యేక ఆర్జిత సేవలు అందుబాటులో ఉండవు. నిత్య పూజలు మరియు దర్శన కార్యక్రమాలలో ఎటువంటి మార్పు ఉండదని ఆలయ అధికారులు తీయజేశారు.

## 'దిత్వ' తుఫాన్ గండం.. రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

9వ పేజీ తరువాయి ..

ఈ క్రింది సూచనలు తప్పక పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే కోత కోసి, కళ్ళాల్లో లేదా పొలాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా గోదాములకు తరలించాలి. అవసరమైతే సమీపంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహకారం తీసుకోవాలి. ఆరుబయట ఉన్న ధాన్యం కుప్పలపై వర్షపు నీరు చేరకుండా టార్పాలిన్ పట్టాలతో గట్టిగా కప్పాలి. గాలికి పట్టాలు ఎగిరిపోకుండా వాటిపై బరువులు ఉంచాలి. పొలాల్లో నిలిచిన వర్షపు నీరు వెంటనే బయటకు పోయేలా మురుగు నీటి కాలువలను (డ్రయిన్స్) శుభ్రం చేసుకోవాలి. పొలంలో నీరు నిల్వ ఉంటే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఇంకా కోయని పంటను వాతావరణం అనుకూలించే వరకు ఒకటి రెండు రోజులు వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. అన్నదాతలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, రైతులు అధైర్యపడవద్దని స్పీకర్ భరోసా ఇచ్చారు. వాతావరణ శాఖ, వ్యవసాయ అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు.

## క్రీడల్లో ప్రతిభ సాధిస్తే ఉపాధి అవకాశాలు

విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త



క్రీడల్లో ప్రతిభ సాధిస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎయూ డాక్టర్ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య ఎ.పల్లవి అన్నారు. ఆదివారం ఏయూ క్రీడా మైధానంలో ఇంటర్ కాలిజియట్ కమ్ యూనివర్శిటీ పురుషులు ఫుట్ బాల్ సెలక్షన్స్‌ను ఆచార్య ఎ.పల్లవి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందని క్రీడాకారులు ఈ క్రీడా రిజర్వేషన్ దవి నియోగించుకోవాలంటే క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ ఆల్ ఇండియా యూనివర్శిటీ, కేలో ఇండియా క్రీడల్లో ప్రతిభ సాదించినట్లు అయితే కేంద్ర, రాష్ట్రం కల్పిస్తున్న క్రీడల్లో ఉపాధి సాదించవచ్చున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ముందుగా ఎయూ ఆర్ట్స్ కళాశాలకు గాయత్రి కళాశాలకు పురుషులు ఫుట్బాల్ మ్యాచ్ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో ఏయూ ఆర్ట్స్ కళాశాల 1 గోల్‌తో గాయత్రి కళాశాల పై విజేతగా నిల్చింది. మరో మ్యాచ్ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు ఎసిటికి జరిగిన మ్యాచ్‌లో 3.2 స్కోర్‌తో ఎల్. ని కళాశాల విజేతగా నిల్చింది. మరో మ్యాచ్ ఏయూ ఆర్ట్స్ కళాశాలకు ఏయూ ఇంజనీరింగ్‌కు జరిగిన న్యాచ్లో ఏయూ ఆర్ట్స్ కళాశాల ఫెనాల్టి సూటౌంట్‌లో 4.2తో విజేతగా నిలించి. ఫైనల్స్‌కు ఏయూ ఆర్ట్స్ కళాశాలకి డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వచ్చాయి. మూడవ స్థానానికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఎసిటటీ కళాశాల ఆడనున్నాయి. డా.ఎల్ బి కళాశాల పి డి డాక్టర్ లక్షణ్ రెడ్డి, ఏవిఎన్ కళాశాల పిడి డాక్టర్ గోపి కృష్ణ, డా.రాజ్‌కుమార్, డా.దిలీప్, ఏసిటీ పిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న గీతం వేదికగా ఐఐసి ప్రాంతీయ సమావేశం

విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని ఇన్నొవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి) రాష్ట్ర స్థాయి ప్రాంతీయ సమావేశాన్ని డిసెంబర్ 2న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ రీజినల్ మీట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, అధ్యాపకులు, ఎకోసిస్టమ్ ఎనేబ్లర్లు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, స్టూడెంట్ అంబాసిడర్లు పాల్గోనున్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సమావేశాలలో ప్రాంతంలోని అనేక ఐ.ఐ.సి.సంస్థలు పాల్గొననున్నాయి. ఈ సమావేశాలలో చర్చా వేదికలు, ఇన్నొవేషన్ ప్రదర్శనలు, స్టార్టప్ షోకేస్‌లు, ఆలోచనల సమర్పణలు, శిక్షణ సెషన్లు, అలాగే యువ ఇన్నోవేటర్లు, సంస్థాగత బృందాలకు మార్గనిర్దేశం చేసే పరిజ్ఞాన పంచుకునే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, హాజరవుతున్నారు. ప్రత్యేక అతిథులుగా డా.బి.వి.ఆర్. మోహన్ రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నొవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ సీఈఓ సుధాకర్ పొటు కూచి, ఆర్టీఐహెచ్ విశాఖపట్నం సీఈఓ డా.రవిఈశ్వరపు, వాధ్వాని ఫౌండేషన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్ డైరెక్టర్ దయాకర్ ఎస్.మూర్తి పాల్గొంటున్నారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా విద్యా మంత్రిత్వశాఖ ఎ.ఐ.సి.టి.ఇ.చీఫ్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్ బుద్ధ విచ్చేస్తున్నారు. అదనంగా, విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నొవేషన్ సెల్, ఎ.ఐ.సి.టి.ఇ. ఇన్నోవేషన్ ఆఫీసర్ సెల్వరాణి సెల్వకుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొంటున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వాన్ని పరువు తీస్తున్న ఇమిటేషన్ అధికారి

### ప్రజల సేవ చేయడంలో విఫలం.. పట్టించుకోని ఉన్నత అధికారులు

అగనంపూడి, ప్రభాతవార్త

ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న దాన్ని అందించవలసిన అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కలం ఉండాలని ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పిఎంవై ఇల్లు నిర్మించాలని లబ్ధిదారులను దరఖాస్తుల కోరింది. వారిని వాటిని సకాలంలో అప్డేట్ చేయవలసిన ఇమ్యూనికేషన్ అధికారి పట్టించుకోకపోవడం వల్ల, అనేక మంది లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. సచివాలయాల పర్యవేక్షణ అధికారులైన స్పెషలాఫీసర్లు కూడా పట్టించుకోకపోవడం సచివాలయాల సిబ్బంది వ్యవహార శైలి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఇప్పటికీ అనేకమంది సిబ్బంది వైసిపి మోజులో ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకే వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ప్రజలు ప్రజా సంఘాలు కోరుచున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి మంచి చేయాలనుకుంటే వీరి అలసత్వం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. స్థానిక నాయకులకు విలువలు కూడా ఇవ్వట్లేదు, ఉన్నత అధికార పర్యవేక్షణ లోపం, వీరికి ఒక వరం, ప్రభుత్వానికి చెడ్డ పేరు చూస్తున్న డాడీ సచివాలయ సిబ్బందిపై క్రమ శిక్షణ చర్య తీసుకోపోతే రానున్న రోజుల్లో మరింతమంది ఇలాగే తయారవుతారని, ఇప్పటికైనా ఉన్నతాధికార ఇప్పటికైనా ఉన్నతాధికారులు,స్పందించి ఇలాంటి వ్యక్తులపై క్రమశిక్షణమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ప్రజలు ప్రజా సంఘాల కోరుచున్నాయి.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GUDARU JYOTHI W/O KAMBAM YOGABHISHEK previously called JYOTHI KAMBAM R/O PLOT NO. 53, LAKSHMI NILAYAM, PRASHANTI NAGAR, KOMMADI, VIZAG now changed my name from JYOTHI KAMBAM to GUDARU JYOTHI. Henceforth I will be called as GUDARU JYOTHI for all purposes. (Ro.No.32515)

★ I, NALLAMOLU LAVANYA (Old name) W/O NALLAMOLU HARISH BABU, Resident of 6-8-58B, Ward-115, SRUNGARAPURAM, BAPATLA-522101, changing my name from NALLAMOLU LAVANYA (Old Name) to LAVANYA TATA (New Name). Henceforth I am being called as LAVANYA TATA (New Name) W/o Nallamolu Harish Babu, for all purposes. (Ro.No.32519)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకులు గురజాడ

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి నవంబర్ 30, ప్రభాతవార్త



పట్టణంలో నీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ వర్ధంతి సందర్భంగా గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్మూలనకు గురజాడ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి ఆయన మార్గదర్శకులను అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, కొట్టారు శ్రీనివాసరావు, కొటారు నరేష్, లాలం సోమనాయుడు, గుర్రాల శేఖర్, లవుడు లోవరాజు పాల్గొన్నారు.

## నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా ధూళి రంగనాయకులు యాదవ్

ఎలమంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త



జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి కమిటీ అధ్యక్షులుగా ధూళి రంగనాయకులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వియ్యపు గోపి యాదవ్ కార్యవర్గ సభ్యులను నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరిని కాన సాయినాధరావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తమకు ఉన్న జనాభా సంఖ్య పరంగా ప్రతి ఒక్క పదవికి యాదవులందరూ పోటీ చేయాలని అన్నారు. జిల్లా సంఘం యొక్క క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి కోన శంకర్రావు, దూళి దేవుళ్ళు వియ్యపు సత్తిబాబు గోకాడ దేవుడు బాబు, అచ్చిబాబు, సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా భవాని భక్తుల శూలాల మహోత్సవం

ఎలమంచిలి నవంబర్ 30 ప్రభాతవార్త



పట్టణంలోనే ఆదివారం కనకమహాలక్ష్మి భవానీ పీఠం ఆధ్వర్యంలో సోలాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భవాని మాల ధరించిన భక్తులు శరీరం, ముఖం, నాలుక పై శూలాలు గుచ్చుకొని జై భవాని, జై జై భవాని నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై ప్రదర్శనగా వెళ్లారు. స్థానికులు భవానీ భక్తుల ఊరేగింపు ఆసక్తిగా తిలకించారు. సాయంత్రం కనకమహాలక్ష్మి అమ్మవారి



ఆలయ సమీపంలో అగ్నిగుండం తయారుచేసి భవాని భక్తులు అగ్ని పై నడిచే తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గురు భవాని నాని, కనక భవాని, చిన్ని, బాబురావు, భవాని బృంద సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలు, పరిశుభ్రత సమిష్టి బాధ్యత

అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త



పరిసరాలు, పరిశుభ్రత అందరి సమిష్టి బాధ్యత అని నాగులాపల్లి సర్పంచ్ జామి చినమ్మలు అన్నారు. ఆదివారం గ్రామంలో డ్రైనేజీల శుభ్రత, మరమ్మతుల పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమోతుందని అన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలలో ఏమైనా లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మురుగుకాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకుంటే వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. స్థానికులు తమ ప్రాంతంలో సమస్యలను పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకు రావాలని కోరారు. అలాగే పంచాయతీ, సచివాలయ సిబ్బంది కూడా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.

# రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు కలిసిన యుటిఎఫ్ నాయకులు

విశాఖపట్నం, ప్రభాతవార్త



ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు ని యుటిఎఫ్ నాయకులు విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు ఖచ్చితంగా టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) క్వాలిఫై కావాలనే సుప్రీంకోర్టు తీర్పును సవరించాలని విద్యా హక్కు చట్టంలోని క్లాజులు సంస్థ నిర్మాణం మార్పు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాజ్య సభ సభ్యులు గొల్ల బాబూరావు కి యు. టి. ఎఫ్. విశాఖపట్నం జిల్లా శాఖ పక్షాన మీ దృష్టికి తీసుకురావడం జరిగిందని యుటిఎఫ్ నాయకులు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా బాబురావు కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శీతాకాల సమావేశాల్లో చట్ట సవరణకు తగు కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజ్యసభసభ్యులు గొల్ల బాబూరావు నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూ టి ఎఫ్ నాయకులు కలిసిన సందర్భంలో వారితో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి టెట్ మినహాయింపు జరిగేలా నా వంతు కృషి చేస్తానని తెలియచేసారు. ఆయనను కలిసిన వారిలో యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి ఆర్ .అంబేద్కర్, కోశాధికారి కె. రాంబాబు, జిల్లా కార్యదర్శులు మహ్మద్ రిజ్వాన్, రియాజ్ అహ్మద్, పెద గంట్యాడ మండల ప్రధాన కార్యదర్శి ఎన్. సూరిబాబు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన జనసేన నాయకులు "బోడపాటి, గెడ్డం"

నక్కపల్లి, ప్రభాతవార్త





జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖపట్నం వచ్చిన సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్, పాయకరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనకు స్వాగతం పలికారు. శివ దత్, బుజ్జీలను చూసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందరూ బాగున్నారా అంటూ పలకరించారు.

## సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి యుటి.ఎఫ్ డిమాండ్

కూనవరం, నవంబర్ 30, ప్రభాతవార్త

సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని యుటిఎఫ్ డిమాండ్ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కూనవరం ఆధ్వర్యంలో జిపిఎస్ టేకులబోరు పాఠశాలలో 12 వ మండల మహాసభను నిర్వహించారు. అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు అధ్యక్షతన ఈ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య విచ్చేశారు. అనంతరం ఆయన ప్రసంగించారు. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ టెన్షన్ నుండి మినహాయించాలన్నారు. ఐదేళ్లు తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీస్ లో



కొనసాగాలంటే రెండేళ్లలో ఖచ్చితంగా అర్హత పరీక్షలు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, లేదంటే ఉద్యోగం నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆదేశాలు జారీ చేసి ఉపాధ్యాయులను మానసికంగా ఆందోళనకు గురి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే ఆ ఉత్తర్వులను వెనుక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నికను నిర్వహించారు. నూతన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎ. నాగేశ్వరావు, పి. కన్నారావు, గౌరవ అధ్యక్షులుగా పి. రాజారావు, మహిళా సహాధ్యక్షురాలుగా కె. శాంతి, కోశాధికారిగా యం. రాంబాబు, ప్రమీల,దుర్గ, సత్య తదితరులను ఎన్నుకున్నారు.

## కోటి సంతకాల సేకరణలో వైకాపా నాయకులు

నక్కపల్లి, ప్రభాతవార్త





మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజ్ ప్రవేటి కరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమానికి యస్. రాయవరం మండలం,ధర్మవరం గ్రామంలో మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు, యస్ రాయవరం మండల పార్టీ అధ్యక్షులు మధువ ర్మఅధ్యక్షతన ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పాడేరులో క్యాండిల్ ర్యాలీ

పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్, హెచ్.ఐ.వి మరియు లెప్రసి అధికారి డా. యం.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పాడేరులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్, హెచ్.ఐ.వి మరియు లెప్రసి అధికారి డా. యం.కిరణ్ కుమార్, డిప్యూటీ డెమో పై. సింహాచలం, డి.యం.డి.ఓ. ఎస్ చిరంజీవి క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కి రామచందర్, ఆరోగ్య విస్తరణ అధికారులు గుల్లేలి సింహాద్రి, కె. సుబ్రహ్మణ్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా ఏజెన్సీలో తగ్గుతున్నఉష్ణోగ్రతలు





పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో గణనీయంగా ఉష్ణోగ్రత తగ్గుతూ ప్రజలను గజ గజ వణికిస్తోంది. మన్యంలో ఎన్నడు లేని విధంగా చలిగాలు వేస్తూ..చలి తీవ్రత పెరగటంతో చలికి ప్రజలు తట్టుకోలేకపోతున్నారు.ఉదయం తొమ్మిది గంటల వరకు మన్యంలో సూర్యుడు కనిపించటం లేదు.ప్రతి రోజు సాయంత్రం నాలుగు అయిందంటే చాలు చలి ప్రారంభం అయి మరుసటి రోజు ఉదయం వరకు ఎముకలు కొరికే చలి వేస్తూ ఉండటంతో ప్రజలు స్వెట్టరులు,జరికెనీలు,మంకీ టోపీలు ధరించి రోజు వారేపణుల నిమిత్తం ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు.స్కూల్ కు వెళ్ళే విద్యార్థులు చలి లో నే వణుకుతూ స్కూల్స్ వెళుతున్నారు.మంచు రాత్రి 12 గంటలు దాటిందంటే మంచు కురుస్తుండటంతో వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు.తెల్లవారిన కూడా మంచు కురుస్తుండటంతో రోడ్డు క్లియరెన్స్ కోసం లైట్లు వేసుకుంటూ వాహనాలు నడిపే పరిస్థితి ఏర్పడింది. మన్యంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత తగ్గటంతో చలి తీవ్రత ఎక్కువ ఉంది. మన్యాన్ని మంచు ప్రతి రోజు కమ్మేస్తూ ఉందారంతో ఎటుచూసినా మంచు తెరలే దర్శనం ఇస్తున్నాయి.చలి కాలంతో మంచు కురుస్తూ ప్రకృతి అందాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి.జిల్లా లో ప్రముఖంగా ఉన్న అరకు ప్రకృతి అందాలతో పాటు వలిశ పూల



అందాలు..రైల్వే లైన్.బొర్రా.గుహలు మంచు అందాలతో పర్యాటకులను కట్టి పడేస్తున్నాయి. పొగమంచు మన్యాన్ని కమ్మేస్తు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. పాడేరు మండలం వంజంగి మేఘాల కొండను అలాగే తెల్లవారు జామున మంచు నుంచి మేఘాల చీల్చుకుంటూ వచ్చే సూర్యుని అందాలను తిలకించడానికి పర్యాటకుల రద్దీ ఎక్కువైంది.ఆదివారం కావడంతో పర్యాటకులతో వంజంగి మేఘాల కొండ,కొత్తపల్లి జలపాతం,చాపరాయి జలపాతం,పర్యాటక ప్రదేశాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసి పోయాయి. అల్లూరి జిల్లా ఏజెన్సీలో నమోదు అయిన ఉష్ణోగ్రత ఈ విధంగా ఉన్నాయి. పాడేరు 14డిగ్రీలు ఉష్ణోగ్రత,మినుములూరు 11డిగ్రీలు ఉష్ణోగ్రత, అరకువేలీ 13.2డిగ్రీలు ఉష్ణోగ్రత,చింతపల్లి 12.5డిగ్రీలు ఉష్ణోగ్రత, డంబ్రిగూడ 12.7డిగ్రీలు ఉష్ణోగ్రత, జి.మాడుగుల 11.4 డిగ్రీలు ఉష్ణోగ్రత,హుకుంపేట 13.4డిగ్రీలు ఉష్ణోగ్రత, కొయ్యూరు 18.5 డిగ్రీలు ఉష్ణోగ్రత,పెదబయలు 13.4డిగ్రీలు ఉష్ణోగ్రత, అనంతగిరి 15.7 డిగ్రీలు ఉష్ణోగ్రత, ముంచంగిపుట్టు 13 డిగ్రీలు ఉష్ణోగ్రత, అరకు వేలి 13.2 డిగ్రీలు ఉష్ణోగ్రత ఇలా అల్లూరి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ వస్తుంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత మరింతగా తగ్గిపోనుందని పర్యావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/30/2025 11:54 PM Page 1






# అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం

- సాంస్కృతిక, పర్యావరణ, జాతీయవాద వైభవాన్ని చాటిన మడివి గురుత్వ సమందా సింగ్
- చింతూరు మండలం, గూడూరు గ్రామనికి చెందిన విద్యార్థినికి అంతర్జాతీయ గుర్తింపు

**ఎటపాక: నవంబర్ 30, ప్రభాతవార్త**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాలంలో ప్రతిష్ఠాత్మకంగా 13 గంటల పాటు బాలసాహిత్య భేరీ పేరుతో "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం" నిర్వహించారు. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనేలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏ ఎస్ ఆర్ జిల్లా, ఎటపాక మేడవాయిలో నివాసం ఉంటున్న చింతూరు మండల గూడూరు గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి సెంట్రల్ ఆర్గనైజర్ మడివి నెహ్రూ పెద్ద కుమార్తె మడివి గురుత్వ సమందా సింగ్ భద్రాచలం, రాజుపేట యొజ్ఞజా మోడల్ స్కూల్ లో 8 వ తరగతి విద్యార్థిని, కథా విభాగంలో హాజరైయింది. ఈ సందర్భంగా కోయ జాతి ప్రతినిధిగా ప్రత్యేకంగా కోయ సాంప్రదాయ వేశధారణలో హాజరైన గురుత్వ, కోయ జాతి దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే పేన్ పండుగ (ఇళవేల్పుల / పితృ దేవుళ్ళ) ఇతివృత్తం ఆధారంగా "పేన్ పండుం" అడివి రహస్యం చిట్టి కథ వినిపించింది. పేన్ పండుగ లోని, ఆదివాసీ మూలాలను, ఆదివాసీ తత్వాన్ని, పూర్వికుల ఆరాధనతో పాటు ప్రకృతి ధర్మాన్ని, పోరాట వారసత్వాన్ని ఆరాధించే విశిష్ట వైభవాన్ని మూడు నిమిషాల నిడివిలో చాటి చెప్పారు. నిర్వాహకుల, వీక్షకుల విశేష ప్రసంశలు కూడా అందుకున్నారు. వచన, కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరస్పాండెంట్ సిహెచ్ ఉషారాణి ప్రత్యేకంగా ప్రశాంశించారు. ఈ అరుదైన అవకాశం అందించినందుకు తల్లి తండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీతలు, ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి కి,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్‌కి, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.



## అరకులోయలో వీకెండ్ సందడి

- మ్యూజియంకు క్యూ కట్టిన సందర్శకులు
మాడగడ సన్రైజ్ పాయింట్‌కు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్

**అరకులోయ, నవంబర్ 30, ప్రభాతవార్త**








పర్యాటక కేంద్రమైన అరకులోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, మాడగడ మేఘాల కొండకు ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. వీకెండ్ కావడంతో వేల సంఖ్యలో సందర్శకులు అరకులోయ కు చేరుకుని మాడగడ మేఘాలకొండ, గిరిజన మ్యూజియం, ఇతర సందర్శిత ప్రాంతాల ను సందర్శించారు. దీంతో సందర్శిత ప్రాంతాలు రద్దీగా మారగా, మాడగడ సన్రైజ్ పాయింట్ వద్ద కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ ఏర్పడింది. దట్టమైన పొగ మంచు మధ్య అరకులోయ అందాలను తిలకించేందుకు పర్యాటకులు క్యూ కట్టారు. ముఖ్యంగా మాడగడ సన్రైజ్ పాయింట్ వద్ద పర్యాటకులు ఆట, పాటలతో, దింస్సా నృత్యాలు తో సందడి చేశారు. అలాగే మేఘాలకొండ అందాలను తిలకించేందుకు పర్యాటకులు వేకువ జాము నుండే ఉత్సాహం చూపడంతో సన్రైజ్ పాయింట్ వద్ద సందర్శకుల కోలాహలం కనిపించింది. కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ ఏర్పడడంతో మేఘాలకొండ వద్దకు రావడానికి పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా గిరిజన మ్యూజియం ను 3 వేలకు మందికి పైగా పర్యాటకులు సందర్శించగా, రెండు లక్షల 50 వేల రూపాయలు కు పైగా ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు గణపతి నాయుడు, శరత్ తెలియజేశారు. కాగా గిరిజన మ్యూజియం లో సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దింస్సా నృత్యం పర్యాటకులను అలరించింది.

## అమ్మవారి భక్తులకు అన్నసమారాధన

**పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం పాడేరు వాస్తవ్యులు మరియు విశాఖ స్వర్ణభూమలు వెంకట ఉమా నీలకంఠేశ్వర పాత్రుడు భార్య లతే సింహాచలం అమ్ము కుమారులు డాక్టర్ శివప్రసాద్ పాత్రుడు లతే సత్యనారాయణ పాత్రుడు మరియు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సుదీర్ఘ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాద కార్యక్రమం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ దన్నెటి పలాస రాము, కిల్లు చంద్రమోహన్ కుమార్, లకే రత్నాబాయి, పలాసి రమణమ్మ ,కూర రాము ,మోద స్వరూప, దిలీప్ కుమార్ ,ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ మోడల్ ప్రైమరీ స్కూల్ పాఠశాలను సందర్శించిన డిఈఓ

**పాడేరు,నవంబర్ 30, ప్రభాతవార్త**



పాడేరు పట్టణం గుడివాడ మోడల్ ప్రైమరీ స్కూల్ పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు, మండల విద్యాశాఖ అధికారి జాన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రగతి పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లు రామమూర్తి నాయుడు. బిందు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కళాకారుడు పెంచలయ్యను హత్య చేసిన దుండగులను శిక్షించాలి

**వి.ఆర్.పురం, నవంబర్ 30, ప్రభాతవార్త**




ప్రజా కళాకారుడు పెంచలయ్యను హత్య చేసిన దుండగులను శిక్షించాలని, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. నెల్లూరు పట్టణంలో గంజాయి బ్యాచ్ చేతిలో హత్యకు గురైన ప్రజా నాట్యమండలి కళాకారుడు పెంచలయ్య హత్యను నిరసిస్తు,ఆదివారం సిపిఎం నాయకులు రేఖపల్లి జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోయం. చిన్నబాబు, పంకు.సత్తిబాబు, చీరపు.తాతబాబు, పూనెం.ప్రతీప్ కుమార్, పొడియం.శ్రీరామూర్తి, వేటకాని.సూరి, సారా.పాండు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల బంద్ ప్రశాంతం

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



ఆదివారం మావోయిస్టులు తలపెట్టిన బంద్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఆర్టీసీ బస్సులు తిరుగ లేదు. ప్రవేటు వాహనాల్లో ప్రయాణికులు రాకపోకలు సాగించారు. జడ్డంగి గ్రామంలో వారపుసంత జరిగింది.

## మెగా పేరెంట్స్ సమావేశాలను పండుగలా చేయండి

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త**



5తేదీన అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలను పండుగలా నిర్వహించాలని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర ఆదివారం ఉపాధ్యాయులకు తెలియజేసారు. ముందస్తుగా విద్యాకమిటీ, తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రులకు సమావేశంలో తెలుపాలన్నారు. విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, విద్యాకమిటీ వారు ఇచ్చే సలహాలను పరిగణిలోకి తీసుకోవాలన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ పై ఆరోపణలు అంతా అవాస్తవం వాలుగూడెం గ్రామ హౌసింగ్ లబ్ధిదారులు స్పష్టం

**కొయ్యూరు,నవంబర్ 30, ప్రభాతవార్త**



పీఎం జన్మన్ పథకంలో భాగంగా పక్కా ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన జియో ట్యాగింగ్ సర్వే నిమిత్తం లబ్ధిదారులైన తమను ఒక్కొక్కరు రూ.వెయ్యి ఇవ్వాలంటూ మఠం భీమవరం వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభ రాజు లంచం డిమాండ్ చేశారంటూ ప్రచారం సాగడంలో ఏమాత్రం వాస్తవం లేదని, అంతా అవాస్తవమని మఠం భీమవరం పంచాయతీ, వాలుగూడెం గ్రామానికి చెందిన పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులు కుయిలంగి రాయిలా, కోడా మోహన్, లకే సోములమ్మ, మంతల గౌరి, కిముడు మల్లేశ్వరరావు, కోడా నాగేశ్వరరావు తదితరులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో ఇలా స్పష్టం చేశారు. కొన్ని పత్రికలలో ఇలా తప్పుడు ప్రచారం రావడంపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. తమను ఎవరు లంచాలు డిమాండ్ చేయలేదని, కొంతమంది కావాలని దురుద్దేశపూర్వకంగా వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభ రాజు పై బురద జల్లుతున్నారని వారు వివరించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తాము లిఖితపూర్వకంగా వివరించనున్నట్టు తెలిపారు.

## విధిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలి..!

- వాహనతనిఖీల్లో భాగంగా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు కౌన్సిలింగ్

**కొయ్యూరు నవంబర్ 30 ప్రభాతవార్త**



ద్విచక్ర, త్రిచక్ర, తదితర వాహనాల డ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు పలు జంక్షన్ లలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తమ సిబ్బందితో కలిసి వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాహన చోదకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అతివేగం మానుకోవాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్ సృష్టించిన మెడికల్ కాలేజీల వేలకోట్ల సంపదను ప్రైవేటు వ్యక్తులకు సిఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వ దారాదత్తం

- పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి గిరిజన ప్రాంతాలలో ఇప్పటికీ వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపోయిందనీ పాడేరు మాజీ ఎమ్మెల్యే,వై ఎస్ అర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఇటువంటి ప్రాంతాలకు కూడా వైద్యంతో పాటు గిరిజన మరియు పేద బిడ్డలందరికీ ఉచిత వైద్య విద్యను మరియు వైద్యాన్ని కూడా అందించాలనే విశాల దృక్పథంతో వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాల దృక్పథంతో మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేసారన్నారు. వాటికోసం సృష్టించిన వేలకోట్ల సంపదను నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పార్ట్నర్షిప్ (పీ పీ పీ) పేరిట అప్పనంగా ప్రవేట్ వ్యక్తులకు కట్టబెడుతుందనీ భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఉన్న యువతకు వైద్య విద్యను దూరం చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలతో శనివారం ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ కొత్త తీర్మానాలు చేసిందన్నారు. ఇది నిజంగా పేద వైద్య విద్యను అభ్యసించాలని ఆశపడే పేదలందరికీ ద్రోహం చేయడమే అవుతుందనీ మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విమర్శించారు.ఈ రెండేళ్ల కాలంలో చంద్రబాబు ఆలోచనా విధానం వలన 2,450 మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు,లోకేష్ అధికారంలోకి వస్తే వంద శాతం మెడికల్ సీట్లు కన్వీనర్ కోటా లోనే భర్తీ చేస్తామని అంతా ఉచిత విద్య అన్నారని ఇప్పుడేమో కన్వీనర్ కోటా యాభై శాతానికి పరిమితం చేసి మిగిలిన యా శాతం సీట్లు బి సి కేటగిరిలో మేనేజ్మెంట్ లోనూ ఎం ఆర్ ఐ కోటా కింద భర్తీ చేసేలా క్యాబినెట్ లో తీర్మానం చేయడం దారుణమని భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.మెడికల్ కాలేజీలకోసం మాజీ సి ఎం సృష్టించిన సంపదను అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ క్యాబినెట్ తీర్మానం చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు.ఒక్కో మెడికల్ కాలేజీకి ఉండే యాభై ఎకరాలను ఐదు వేలకే అప్పగించడం చాలాదారునమనీ మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొ ట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## జడ్డంగి పి. హెచ్. సి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి..

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త**



జడ్డంగి పి. హెచ్. సి సమస్యలను రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని జడ్డంగి పి. హెచ్.సి డా. పావని ఆదివారం తెలిపారు. వర్షం వస్తే ప్రసవ సేవల గది కారిపోతుం దన్నారు. ప్రహరీగోడ, ఓ పి. సమయంలో రోగులకు కూర్చోవడానికి హాలు లేదన్నారు. పి. హెచ్. సి లో ప్రసవానికి వచ్చేవారికి అల్పాహారం, భోజన సౌకర్యం కల్పన, జనరల్ వార్డులో రోగులకు బెడ్స్ పై పరుపులు కావాలని ఎమ్మెల్యేకు తెలిపడం జరిగిందని డా. పావని వివరించారు.

## శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కల సమేత అయ్యప్ప స్వామి వారి దేవాలయం 33 వార్షికోత్సవ భారీ ఏర్పాట్లు

- ఐదు వేల మందితో భారీ అన్న సమారాధన

**పాడేరు, నవంబర్ 30, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల సమేత అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు ఆదివారం ఆలయ పాలకవర్గ సభ్యులతో జరిగిన సమావేశం లో డిసెంబర్ 2వ తేదీ మంగళవారం ఆలయ 33 వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు నిర్వహించారు. ఈ సంవత్సరం జరిగే ఆలయ 33 వ వార్షికోత్సవాలలో పాడేరు పుర ప్రజలు,భక్తులు, ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు, అందరూ హాజరయ్యేలాగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు ఆదేశించారు. ఆరోజు జరిగే భారీ అన్నసంతర్పణ కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరు కావచ్చు అని కమిటీ సభ్యులు అంచనా వేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేస్తామని కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ రొబ్బి రాము, ఇమ్మడిశెట్టి అనిల్, కోశాధికారి ఆదిత్య, దాము, ప్రచార కార్యదర్శులు హోటల్ సత్తిబాబు, కొణతాల ప్రశాంత్, మెకానిక్ సత్తిబాబు, అయ్యప్ప శ్రీనివాస్, జ్యోతి మందిర్ ప్రకాష్ అన్నదాన కమిటీ సీతారాం, అశోక్ కమిటీ, ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పని చేయని ఆర్వో ప్లాంట్లు

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల ఆరు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో త్రాగునీతి శుద్ధి పథకాలు ( ఆర్వో ప్లాంట్స్) మరమ్మత్తులకు గురయ్యాయి. వాతంగి, అమీనాబాద్, రాజవొమ్మంగి బాలురు, రాజవొమ్మంగి బాలికలు ఉన్నత పాఠశాలలో రెండు పథకాలు కూడా చేయడం లేదు. జడ్డంగి, బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాలల్లో ఒక్కో పథకం పనిచేయడం లేదు ఈవిషయం ఏ. టి. డబ్ల్యూ ఓ కృష్ణ మోహన్ ను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఆర్వో ప్లాంట్స్ మరమ్మత్తులపై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎస్టిమేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాచి చల్లార్చిన నీటిని ఇవ్వడం జరుగుతుందన్నారు. డి.ఇ గౌతమిని ఫోన్ లో వివరణ కోరగా అన్ని గిరిజన అశ్రమ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్స్, టాయిలెట్స్, తలుపులు అన్ని పరిశీలించి ప్రతిపాధనలను గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కు పంపడం జరిగిందన్నారు. కాని వేడి నీళ్ల త్రాగడం వల్ల అనారోగ్య సమస్యలు మాత్రమే రావు కాని, ఆర్వో ప్లాంట్ నీరు మలినాల శుద్ధి జరుగుతోందని వైద్యులు అంటున్నారు. శుద్ధి వల్ల పోటాషియం లవణాలు నీటిలో చేరి గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల కండరాల ఎదుగుదల, ఆరోగ్య మెరుగుదల జరుగుతుందని వైద్యులు అంటున్నారు ఆర్వో ప్లాంట్ నీరు చాలా ఉపయోగకరమన్నారు.

## మట్టి రోడ్డుగా మారిన బి.టి. రహదారి..

-10 గ్రామాల గిరిజనుల ఇబ్బందులు

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త**



బి.టి రహదారి పూర్తిగా పెద్ద గోతులు ఏర్పడి మట్టి రోడ్డుగా మారి దుమ్ము లేస్తున్నా అధికారులు ఎస్టిమేషన్ లు కాగితాలకే పరిమితమయ్యాయి. రాజవొమ్మంగి మండలం కొమరాపురం నుండి లోదొడ్డి వరకూ 12 కి. మీ. బి. టి. రహదారిని 8 సం. క్రితం వేసి వదిలి వేశారు. వాతంగి, ఒగిపాలెం, ఒకుర్తి, బట్టావారివీధి, లోదొడ్డి, పూదేడు, కిండంగి, కొత్తపూదేడు, పాకవేల్తీ, కేశవరం గ్రామాల్లో వారంతా వైద్యం, నిత్యావసర వస్తువులు, మండల కేంద్రానికి రావాలన్నా ఇదే రహదారి గుండా అటవీ మార్గంలో రావాల్సి ఉంది. 2017 సం. నాబార్డులో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణల్లో కనీస మరమ్మత్తులు లేవు. పది గిరిజన గ్రామాలవారు అటవీ మార్గంగా రావడానికి ఉన్న ఈ రహదారి అధ్వానంగా మారింది.ఈ రహదారికి బాగు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## జడ్డంగి ఆశ్రమోన్నత పాఠశాలకులో ఓల్టేజ్ సమస్య పరిస్కారం

- ఇన్‌ఛార్జి ఏ. ఇ అబ్బాయిదొర

**రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త**




జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత అశ్రమ పాఠశాలలో తరుచుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందిపడటం జరిగేది. ఈ ఆశ్రమ పాఠశాలలో 182 మంది గిరిజన విద్యార్థినులు విద్యాబ్యాసం చేస్తున్నారు. పి. యం జూగాలో నాలుగు విద్యుత్ స్తంబాలు, ఒక 16 కె. వి కేపాసిటీ గల విద్యుత్ ట్రాన్స్ పార్మర్‌తో కొత్తగా విద్యుత్ లైన్ ను 29 తేదీన ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. విద్యుత్ సమస్య పరిష్కరించడంపై ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధికారులకు హెచ్. యం శైలజ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏ. ఇ. అబ్బాయిదొర, లైన్ మెన్ రాజేష్, ఏ.యల్. యం అప్పన్న దొర, లైనమన్ ప్రకాష్ విధులను నిర్వహించారు.

## ఎమ్మెల్యే తీరుపై ఆరోపణలు వ్యక్తం చేసిన బీజేపీ పార్టీ..

### ప్రాధాన్యత లేదని ఆవేదన..



శృంగవరపుకోట,నవంబర్30, ప్రభాతవార్త

కూటమి అన్న తరువాత బీజేపీ పార్టీకి ఎమ్మెల్యే కోళ్ల తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎస్.కోట నియోజకవర్గ బీజేపీ నాయకులు ఆరోపణలు వ్యక్తం చేశారు. ఆదివారం ఎస్.కోట ఆర్కే ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ బీజేపీ పార్టీ నేతలు కార్యకర్తలు అత్యవసర సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు సీహెచ్ అప్పారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు కావస్తోందని అప్పటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ నాయకులు కార్యకర్తలకు తగిన గౌరవం కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో గానీ ఎన్ఆర్జీఎస్ నిధులు కేటాయింపుల్లో గానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి తదుపరి కార్యచరణ తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ పార్టీ నాయకులు లోకాభి రామకోటి, నియోజకవర్గ బీజేపీ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి : ఎంఈఓ సూర్యనారాయణమూర్తి

నెల్లిమర్ల, నవంబర్ 30, ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, మంచి ఆరో గ్యాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన గాంధీరామ్ ఎడ్యుకేష నల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు మాస్టారు ఆధ్వర్యంలో నెల్లిమర్ల ఫుట్బాల్ మైదానంలో ఆదివారం నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. నెల్లిమర్ల మండల ఉపాధ్యాయుల జట్టుకు పిన్నింటి వాసు కెప్టెన్ గా వహించగా, గుర్ల మండల జట్టుకు హరి మోహన్ కెప్టెన్గా వహించారు. ఈ ఈ పోటీలో నెల్లిమర్ల జట్టు విజయాన్ని సొంతం చేసుకున్నారు. నెల్లిమర్ల జట్టు క్రీడాకారుడు ఎన్.కిరణ్ ఉత్తమ బ్యాట్స్ మెన్గా ఎంపికవ్వగా, గుర్ల మండల జట్టు నుండి హరి మోహన్ బెస్ట్ బౌలర్గా ఎంపికయ్యారు. అలాగే నెల్లిమర్ల మండల క్రీడాకారుడు పిన్నింటి వాసు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నారు. ఇరు జట్ల క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్తో పాటు ట్రోఫీ కూడా అందించారు. పోటీల ముగింపు కార్యక్రమానికి నెల్లిమర్ల మండలం విద్యాశాఖాధికారి సూర్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు క్రీడల పోటీలు ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. తరచూ ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకుంటే ఆరోగ్యకరమని అన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించిన సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావు మాస్టారుని అభినందించారు. గుర్ల మండల విద్యాశాఖాధికారి ఎం. శ్రీనివాసరావు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. ఆనందమూర్తి క్రీడాకారులను ప్రోత్సహించి అభినందించారు. జిల్లా స్థాయిలో జరుగనున్న క్రికెట్ ఎంపికలో నెల్లిమర్ల, గుర్ల మండలాల నుండి ఎక్కువ మంది ఎంపిక అవ్వాలని అభిలషించారు. ఈ మ్యాచ్ రిఫరీలుగా ఆరిపాక బాబువిశ్వేశ్వరరావు, హరి శ్రీను, స్కోరర్గా కడలి సత్యసాయి గణేష్ మాస్టారు వ్యవహరించారు.

## తారు రోడ్లు నిర్మాణానికి ప్రాధాన్యం ఎమ్మెల్యే బేబీ నాయన



రామభద్రపురం,నవంబర్ 30, ప్రభాతవార్త

బొబ్బిలి నియోజకవర్గంలో తారు రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యకిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు రామభద్రపురం మండలంలో నాయుడు వాసు గ్రామం లో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో తాగునీరు రహదారులు సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు వేదవ నాయకులు అప్పన్న రామనాయుడు వెంకటి చెన్నారావు కృష్ణ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల..

శృంగవరపుకోట,నవంబర్30, ప్రభాతవార్త



మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చినఖండే పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభదాయకం గా మార్చడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. రైతులు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, ఏఓ రవీంద్ర, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు మేడపురెడ్డి శ్రీను, జీవీస్ నాయుడు డైరెక్టర్లు ఇందుకూరి శ్రీనురాజు, టీడీపీ నాయకులు సూరప్పారావు, రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రభంజనం సృష్టించిన మోహంతి స్కూల్ విద్యార్థులు..



శృంగవరపుకోట,నవంబర్30, ప్రభాతవార్త

నేషనల్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్-2025 ఏడాదికి సంభందించి ఎస్.కోట మోహంతీస్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించి ప్రభంజనం సృష్టించారు. గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వి.హార్థిక్ వినయ్ (గోల్డ్), జి.తపస్య శర్మ(సిల్వర్), వి.ప్రీతం, వి.సోహన్, ఎ.తేజ స్వరూప్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఇంతటి ఘన విజయాలను అందించిన కోచ్ శ్రీనువాసరావును అలాగే విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మోహంతి అభినందించారు. మరెన్నో విజయాలు సాధించాలని ఆమె ఆకాక్షించారు.

## యువజన అధ్యక్షుడిగా గురునాథరెడ్డి

భోగాపురం, నవంబర్30, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భోగాపురం మండలం యువజన విభాగ అధ్యక్షుడిగా రెడ్డి కంచేరు గ్రామానికి చెందిన సీరపు గురునాథ రెడ్డిని నియమించారు. ఈ బాధ్యత తనకు అప్పగించినం దుకు ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, పార్టీ ఆదే శాలకు కట్టుబడి, యువజన విభాగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి వరించినందుకు నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డితో పాటు వైకాపా ముఖ్య నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## అందరికీ ఆదర్శనీయులు డిఆర్ఓ శ్రీనివాసమూర్తి

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ -ఆయన సేవలు కొనసాగించాలి : జిల్లా కలెక్టర్ -ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం

విజయనగరం, నవంబర్ 30, ప్రభాతవార్త

ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి డిఆర్వో శ్రీనివాసమూర్తి ఆదర్శనీయమని, రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై సాధికారత సంబంధాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. డిఆర్వో శ్రీనివాసమూర్తి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన సన్మాన కార్యక్రమం జిల్లా అధికారుల అసోసియేషన్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా అత్యంత ఘనంగా జరిగింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత సిన్సియర్ ఉద్యోగిగా శ్రీనివాసమూర్తి పేరు పొందారని అన్నారు. ఏ సమస్యనైనా పరిష్కరించగల నేర్పరితనం ఆయన సొంతమని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాసమూర్తి అంకితభావానికి మారుపేరు అని కొనియాడారు. అప్పగించిన పనిని అంకితభావంతో పూర్తి చేయడం ఆయన నైజమని అన్నారు. రిటైర్ అయినప్పటికీ ఆయన సేవలు ఏదో ఒక శాఖ ద్వారా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, శ్రీనివాసమూర్తికి స్ఫూర్తిప్రధాత కృష్ణయ్య మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో సుమారు 34 సం.లు పాటు సేవలు అందించి మచ్చలేని వ్యక్తిగా పేరు గడించారని విధులు నిర్వహించేటప్పుడు ఒక్కోసారి విమర్శలు ఎదురైనా, పని పూర్తి అయిన తరువాత ఆత్మసంతృప్తి కూడా లభిస్తుందని చెప్పారు. ప్రాజెక్టులకు భూసేకరణలో శ్రీనివాసమూర్తి ధిట్ట అని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ మాట్లాడుతూ, విధి నిర్వహణ పట్ల ఆయన చూపిన అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు. సన్మాన గ్రహీత, జిల్లా రెవెన్యూ అధికారి సింగాల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ తన జీవిత అనుభవాలను వివరించారు. తన ఉన్నతికి కారణమైన వారికి, చక్కని సలహాతో మార్గనిర్దేశం చేసినవారికి, విధి నిర్వహణ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు. పలువురు సీనియర్ అధికారులు, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, విశ్వేశ్వరయ్య, జల్లేపల్లి వెంకటరావు, డా.ధర్మచంద్రా రెడ్డి, కృష్ణారెడ్డి, పి.బాలాజీ, వీటి రామారావు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు తాడ్డి గోవింద, సూర్య, తహసీల్దార్లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీనివాసమూర్తి గొప్పదనాన్ని, అతనితో తమ అనుభవాలను వివరించారు. శ్రీనివాసమూర్తిపై ప్రదర్శించిన ఏవీ ఆకట్టుకుంది. ఎంతో అభిమానంతో ప్రత్యేకంగా సింహాచలం దేవస్థానం నుంచి వచ్చిన అర్చక బృందం శ్రీనివాసమూర్తికి వేదాశీర్వచనం అందించింది. శ్రీనివాసమూర్తి సతీమణి శిరీష, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, బంధువులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడ్డుస్తే అయిపోతావ్ ఆన్ గవర్నమెంట్ డ్యూటీ ...!

### ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో ఇరుకైనదారి -జనాలకు చిరాకుపెట్టే రేషన్ సరఫరా లారీ -ఎం.ఎల్.ఎస్.గోదాము తరలించరా మరి -ఎన్నో ఏళ్లుగా ఇక్కడెందుకో ఏరికోరి



సాలూరు నవంబర్ 30 ప్రభాతవార్త

నువ్వునాకు ఎదురొచ్చినా నీకే డేంజర్ నేనునీకు ఎదురెల్లిన నీకే డేంజర్ ఏదో సినిమా డైలాగ్ లా ఠీవిగా ఈ సిత్రంలో కనిపిస్తున్న లారీ ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అంటూ ఉచిత డిపోరైస్ సరఫరా చేస్తూ ఎమ్మార్వో కార్యాలయానికి పనులపై వచ్చే జనాలకు వార్నింగ్ ఇస్తుంటుంది. ఇంకా స్టోరీలోకి వస్తే టౌన్ ఇంకా రూరల్లో ఉన్న 57 రైస్ డిపోలకు అలాగే 21 హాస్టల్స్కు రేషన్ సరుకులు ఎమ్.ఎల్.ఎస్ పాయింట్ పౌరసరఫరాల సరుకులనిల్వ గిడ్డంగి ఎమ్మార్వో ఆఫీస్ వెనక ఉంది. అంతేకాకుండా పక్కన సబ్ ట్రెజరీ ఇంకా సబ్ రిజిస్టర్ అలాగే అనధికార రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్స్ (స్మాల్ఆఫీస్)లు కూడా ఉన్నాయి. అయితే ఏటి అంటారా అక్కడికే వస్తున్న ప్రతి నిత్యం నియోజకవర్గ ప్రజలు తమ పనులుపై ఈ ఆఫీసులకు వస్తుంటారు. అలాగే పనిపాఠలేని బాతాఖాని బ్యాచ్లు కూడా ఎంతో బిజీగా చెట్టుకింద టైంపాస్ చేస్తూ సేద తీరుతుంటాయి. అంతే కాకుండా చుట్టుపక్కల విలేజీలలో జాబ్ వెలగబెడుతన్న ఎంప్లాయిస్ ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణను బైక్ పార్కింగ్గా వాడుకుంటున్నారు. ఇది పక్కన పెడితే ఎం.ఎల్.ఎస్. పాయింట్ గిడ్డంగిలో ఉన్న డిపోరైస్ సరుకులు కోసం ప్రతీ నెల 17 తేది నుండి నెక్ట్ మంత్ 5 వరకు ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అంటూ సరఫరా చేసే లారీలు వచ్చిపోతుంటాయి. కాకపోతే ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణ ఇరుకుదారిలో సరుకుకోసం వచ్చే లారీ గేటుదాటి లోపలకు రావలంటే పెద్దయద్ధం చేసి పద్మవ్యూహం చేదించాలి. ఎందుకంటే అడ్డదిడ్డంగా ఉన్న బైకులు, జనాలను దాటుకొని వెళ్లాలి. అలాగే ఒక్కోసారి మధ్యలో లారీ ఇరుక్కుపోయి నడవడానికి కూడా దారిలేక చిరాకు వస్తుంటుంది. అంతేకాకుండా వర్షాకాలంలో ఎమ్మార్వో ఆఫీస్కు వచ్చే జనాలకు ప్రత్యక్ష నరకం కనపడుతుందని చెప్పు కోవచ్చు. ఎందుకంటే డిపోరైస్ సరఫరా చేసే లారీలు వలన ఎన్నోమార్లు రహదారి బాగుచేసిన మూడు రోజులు ముచ్చటగానే ఉంటుంది.అలాగే గుంతలుపడి వర్షపు నీటితో ఉండటం వలన పాదాచారులు బైక్ చోదకులు ఎక్కడ కింద పడతారో అని భయమేస్తుంది.ఇంతవరకు అదృష్టం కొద్ది అక్కడ ఎటువంటి యాక్సిడెంట్ జరగలేదు కానీ రోజులన్ని ఒకలా ఉండవు అని ఎప్పటికైనా ప్రమాదం అక్కడ పొంచిఉందని జనాల టాక్.అలాగే ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో అన్న క్యాంటీన్ త్వరలో ప్రారంమైతే మరింత క్లిష్టంగా మారి గజిబిజి గందరగోలం అయ్యే చాన్స్ కనపడుతుంది. ఎందుకంటే 5 రూపాయల భోజనం ఆశతో మరింత మంది జనాలు అక్కడకు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈ సమస్యను చిన్నదిగా చూడకుండా రాజికీయ పెద్దలు పరిస్కారం చూపెట్టలని అభిప్రాయం సర్వత్రవ్యక్తం అవుతుంది.

### ఎం.ఎల్.ఎస్.ఆఫీస్ శిథిలమైన భవణంలో విధులు..

సాలూరు పట్టణంలో 1975 టూ 1980లలో జీసిసి ఎం.ఎల్.ఎస్.పాయింట్ ఆఫీస్ ఇంకా పౌరసరఫరాల సరుకుల నిల్వగిడ్డంగి ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసింది.అలాగే పట్టణం అలాగే మండలంలో సుమారు లక్ష మందికి రేషన్ సరుకులు సరఫరా చేసే ఆఫీస్ పాయింట్ ఇంకా డిపోరైస్ సరుకులు నిల్వఉంచే గిడ్డంగి పూర్తిగా శిధిలవస్థకు చేరుకుంది. దీంతో వర్షం పడితే నిల్వఉంచిన సరుకులు తడిసి పాడైపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పైగా ఆఫీస్ రూమ్ శ్లాబ్ పడిపోయే స్థితిలో ఉండగా గిడ్డంగి డామేజ్ అయినా దినదినగండంగా అధికారి ఇంకా స్టాఫ్ ప్రాణాలకు పణంగా విధులు నిర్వహిస్తుండడం పెద్ద హైలైట్.గత వైసీపీ సర్కార్లో ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదన చేసిన నిధులు మంజూరు చేయ(లే)క చేతులెత్తేసిందని సమాచారం. అలాగే ఎమ్మార్వో ఆఫీస్ కి పనులపై వచ్చే జనాలకు డిపోరైస్ సరుకులు రవాణా చేసే లారీలు వలన చాలా ఇబ్బందిగా ఉంది.అందుకే ఎం.ఎల్.ఎస్ పాయింట్ గోదాము ఇక్కడి నుండి తరలిస్తే గాని ఈ సమస్యలన్ని కొలిక్కిరావని ఇది జరగాలంటే కూటమి ప్రభుత్వమే పుణ్యం కట్టుకోవాలన పబ్లిక్ రిక్వెస్ట్ చేస్తున్నారు.

## జీవన సాఫల్యం భగవద్గీతతోనే సాధ్యం..

### సిమ్ వ్యవస్థాపకులు, న్యాయవాది రామకృష్ణ

శృంగవరపుకోట, నవంబర్ 30, ప్రభాతవార్త



జీవన సాఫల్యం నడవడిక ఒక్క భగవద్గీతతోనే సాధ్యమని సిమ్ వ్యవస్థాపకులు న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని భర్తాపురం శ్రీకల్యాణ ప్రసన్న వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భగవద్గీత సప్తహ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ హైందవ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న విహెచ్పి ఉత్తరాంధ్ర జిల్లాల నాగభూషణం, జిల్లా శాఖ సభ్యులు టి.శ్రీరామ్, ఎస్.కోట, జామి మండలాల కార్యదర్శి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి..

### ఏ.ఐ.సి.సి పరిశీలకులు రాఘవేంద్రదాస్



గజపతినగరం, నవంబర్ 30, ప్రభాతవార్త

జిల్లాలో పార్టీనీ మరింత బలోపేతం చేసి, గత వైభవం తీసుకురావాలని ఏఐసీసీ పరిశీలకులు రాఘవేంద్ర దాస్ పిలుపునిచ్చారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆది వారం స్థానిక స్వాతి ఫంక్షన్ హాల్లో నియోజక వర్గ సమావేశం ఇంచార్జ్ డా.సి.హెచ్. దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీ బలహీనంగా ఉన్న మాట వాస్తవమేనని, దీనిని అధిగమించి గత వైభవం దిశగా పార్టీని తీసుకువెళ్లేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నా మన్నారు. నాయకులు, కార్యకర్తలు తమ వంతు మరింత శ్రమించి, పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయా లని పిలుపునిచ్చారు. జిల్లాలో త్వరలో డిసిసి అధ్యక్షులను నియమించడం జరుగుతుందన్నారు. పారదర్శ కంగా, సమర్థవంతులకు జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించనున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవికి(డిసిసి) గజపతినగరం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తన దరఖాస్తును ఏఐసీసీ పరిశీలకులు రాఘవేంద్రదాసు అందజేశారు. పిసిసి పరిశీలకులు, గజపతినగరం, దత్తిరాజేరు, బోండపల్లి, గంట్యాడ, జామి మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురజాడ చూపిన మార్గమే నేటి తెలుగు సాహితీ ప్రస్థానానికి దిక్సూచి

### ఆధునిక తెలుగు వైతాళికుడు గురజాడ..

### కన్యాశుల్కం రచయితకు జోహార్లు : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం, నవంబర్ 30, ప్రభాతవార్త



తెలుగు సాహిత్యంలో నవ యుగానికి నాంది పలికిన మహాకవి, యుగకర్త గుర జాడ అప్పారావు 110వ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని విద్యా ర్థినులతో గురజాడ అప్పారావు చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు వేయించారు. కలెక్టర్, విద్యార్థినులు గురజాడ అప్పారావుకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషలోని నిర్దిష్టమైన అక్షర స్వరూపం గురించి, దానిని సరళంగా, అందంగా ఉపయోగించాల్సిన ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. తెలుగు భాషలో ప్రతి అక్షరానికి నిర్దిష్టమైన ఉచ్చారణ ఉంటుందని, దీనిని ఇతర భాషల్లోని ఉచ్చారణ లోపాలతో పోల్చారు. ప్రతి ఒక్కరూ అందమైన తెలుగు భాషను మరింత అందంగా, స్పష్టంగా మాట్లాడాలని పిలుపునిచ్చారు. నేడు తెలుగులో కథలు, కవితలు సరళంగా, సులభంగా అర్థమయ్యేలా ఉండటానికి గురజాడ అప్పారావే ఆద్యులని కీర్తించారు. సంగీత జ్ఞానం లేకపోయినా, అక్షరాలను ఎంత సేపు ఉచ్చరించాలి, ఏ స్వరంలో పాడాలి అనే ప్రాథమిక విషయం తెలిస్తే చాలు, పాటలు పాడవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రాంథిక భాష నుండి సరళమైన వాడుక భాషలోకి కథ, కవిత్వాన్ని తీసుకొచ్చిన గురజాడ అప్పారావు గొప్పతనాన్ని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ అర్థమయ్యే వ్యవహారిక భాష (మాట్లాడే భాష)ను సాహిత్యంలోకి తీసుకురావడానికి గురజాడ అప్పారావు చేసిన కృషిని కొనియాడారు. గురజాడ చూపిన మార్గమే నేటి తెలుగు సాహితీ ప్రస్థానానికి దిక్సూచని, కేవలం గ్రంథాలలోనే కాకుండా, సామాన్య ప్రజల నోటి భాషలో సాహిత్యాన్ని అందించాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తోందని జేసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సాహిత్య అభిమానులు, కవులు నారం శెట్టి ఉమామహేశ్వర రావు, పులఖండం చక్రధర శర్మ, మంచిపల్లి శ్రీరాములు ఉన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినులు కన్యాశుల్కంలో ఒక సన్నివేశాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గురజాడ అప్పారావు సామాన్యుడికి కూడా అర్థమయ్యే వ్యవహారిక భాషను సాహిత్యంలోకి తీసుకు రావడానికి చేసిన కృషిని కొనియాడారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి రాజ్ కుమార్, మెప్మా పిడి కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ రాజు, డివిఇఓ నాగేశ్వరావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## కూటమి ప్రభుత్వం హయాములో రైతన్నలకు అండగా సీఎం చంద్రబాబు

### శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట, నవంబర్ 30 ప్రభాతవార్త



అరుగాలం శ్రమించి పదిమందికి అన్నం పెట్టిన రైతన్నకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి అన్ని విధాలుగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుం టారని గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రైతులకు భరోసా ఇచ్చారు. మండలంలో పికోనవలస గ్రామానికి ఆదివారం మధ్యాహ్నం రైతన్న మీకోసం ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలిత గ్రామం ఒక ద్వారంలో ఉన్న గంగమ్మ గుడిని సందర్శించి దేవతను దర్శించుకున్నారు. అక్కడినుంచి కాలినడకతో గ్రామంలో వ్యవసాయ గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంలో రైతులు అందించిన రాయితీలు వివరించారు. ఆ శాఖ ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 67 లక్షల మంది రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ రాయితీ అందజేయమన్నారు. మొదటి విడతగా అర్హులైన ప్రతి రైతుకు 7000 ఇప్పుడు రెండో విడతగా 7000 వారి అకౌంట్లో జమ్ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కిందని ఆమె కొనియాడారు. అదేవిధంగా రైతు మేలును కలిగించడానికి చంద్రబాబు నాయుడు పంచ పంచవర్న సూత్రం అమలు అమలు చేసి ప్రతి రైతు కుటుంబానికి నేరుగా వ్యవసాయ సిబ్బంది వెళ్లి వారి అవసరాలను తెలుసుకొని నివేదికను ఉన్నత అధికారులకు పంపించి వారి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రాష్ట్రంలో ఎవరు చేయని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి అవసరాలను తెలుసుకొని వాటి వారి సమస్య పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం కింద 400 కోట్లు ప్రభుత్వం కేటాయించి ఉచిత బస్సు సర్వీసును అందజేసినదంతా ఆయనకే దక్కిందని ఆమె అన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నెల్లో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు ఏమన్నారు. పార్టీలకు అతీతంగా ఏ ఒక్కరికి అవసరం ఉన్న నా వద్దకు రావచ్చని ఎవరూ మధ్యవర్తులు అవసరం లేదని వారి సమస్యను వీలైనంతవరకు అక్కడికక్కడకె పరిష్కరిస్తున్నానని ఏమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖి మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్, సాలూరు పట్టణ అధ్యక్షులు నీమ్మాది చిట్టి మక్కువ సాలూరు మండల టిడిపి అధ్యక్షులు జి.వేణు ఆముదాలపరమేశ్వర రావు టిడిపి యువ అధ్యక్షులు సిహెచ్ కనక, మిర్తి వలస సర్పంచ్ ప్రతినిధి కే పోలీ నాయుడు, ఎంపీడీవో బివి జె.పాత్రో మండల తహసిల్దార్ రవి స్థానిక టిడిపి నాయకులు కే సత్యనారాయణ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణముఖి నది వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి..



బొబ్బిలి నవంబరు 30 ప్రభాతవార్త

మండలంలో పెంట గ్రామం వద్ద గొల్లది పెంట మధ్యలో ఉన్న సువర్ణముఖి నది వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం కోసం అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అదే బాటలో జనసేన నాయకులు నియోజకవర్గం ఇంచార్జ్ డా.గిరిడా అప్పలస్వామి కూడా జనసేన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు వినతిపత్రం అందజేశామని దీనిపై సానుకూలంగా స్పందించారని త్వరలో ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఆదేశాలు వస్తాయని తెలియజేశారు రాష్ట్ర తూర్పు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పదవి రావడంపై తూర్పు కాపు జిల్లా నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ పిక్నిక్ తూర్పు కాపు నాయకులంతా ఇచ్చేసారని ఆయన తెలియజేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### ఆ రహదారి గుండా ప్రయాణం ప్రమాదమే!

మక్కువ, నవంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో మార్కొండ పుట్టి నుండి తుండ వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో చిట్టి గెడ్డపై ఉన్న వంతెన ఇదివరకే పూర్తిగా దెబ్బతింది. వంతెన ఎక్కే దగ్గర పెద్ద రంధ్రం గత రెండు నెలలుగా ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ స్పందించక పోవడంతో వంతెనపైన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం ఎర్ర సామంత వలస నుండి తుండ వెళ్లే ట్రాక్టర్ ఒకటి ఆంధ్రంలో దిగి ఒరిగిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా ఉండడం వలన వాహనం ఆపి దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఈ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణం చేయాల్సి వస్తుందని డ్రైవర్ వాపోయాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెనపైన ఏర్పడ్డ గుంతను పూడ్చి వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## రావివలస రెవెన్యూలో అక్రమ లేఅవుట్..

### చోద్యం చూస్తున్న అధికారులు..

చీపురుపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త



చీపురుపల్లి కేంద్రముగా అక్రమ భూ దందా వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రావివలస రెవెన్యూ పరిధి లోని సర్వే నెంబర్ 164లో 10 నుండి 27 వరకు, సర్వే నెంబరు 106లో ఒకటి, రెండు, మూడు నాలుగు పార్టలో సుమారు 12 ఎకరాలలో శ్రీ కనకమహాలక్ష్మి టౌన్షిప్ పేరుతో అధికారిక అనుమతులు లేకుండా యదేచుగా లేఔట్ నిర్మాణాన్ని జరిపారు. మండల కేంద్రానికి కూత వేటు దూరములో గల రావివలస రెవెన్యూ పరిధిలో నిర్మాణం జరిపిన అనుమతులు లేని లేఅవుటుపైన సంబంధిత తాసిల్దార్ డి ధర్మరాజు ను వివరణ కోరగా తమ వద్ద నుండి ఎటువంటి అనుమతులను ఇవ్వలేదని ధర్మరాజు వివరించారు, అదే విధముగా చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ ని సంప్రదించగా పంచాయతీ నుండి సదరు లేఔట్ కు సంబంధించి ఎటువంటి అనుమతులను ఇవ్వలేదని వివరణ ఇచ్చారు. తమ సిబ్బందిని పంపించి తదుపరి చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వివరించారు.

## కొనసాగుతున్న గని కార్మికుల సమ్మె..

### నిలిచిపోయిన త్రవ్వకాలు -చర్చలుపైనే కార్మికుల ఆశలు

గరివిడి నవంబర్,30 ప్రభాతవార్త

గరివిడి మహాలక్ష్మి మినరల్స్ మైన్స్ కార్మికుల సమ్మెతో గనిలో త్రవ్వకాలు నిలిచి పోయాయి. ఉత్పత్తి నిలిచిపోయింది. యాజమాన్యం, స్థానిక నాయకులు దప దపాలుగా జరిపిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో సమ్మె కొనసాగే పరిస్థితి ఏర్పడింది. కార్మికుల భవిష్య నిధి అంశంలో ఉత్పన్నమైన వివాదం కార్మికుల సమ్మెకు దారి తీసింది. మహాలక్ష్మి మినరల్స్ మైన్స్ లో 175 మంది పని చేస్తున్నారు. వారిలో కొందరికి మహాలక్ష్మి మినరల్స్ సంస్థ ద్వారా పి. ఎఫ్ కట్ చేస్తున్నారు. మరికొందరికి వేరే సంస్థ ద్వారా భవిష్య నిధి కట్టేందుకు యాజమాన్యం నిర్ణయించిన నేపథ్యంలో కార్మికులు మాత్రం అందరికి ఇక్కడ సంస్థ ద్వారా నే పి.ఎఫ్ కట్టాలని కార్మికులు కోరారు. పి.ఎఫ్ విషయంలో తలెత్తిన వివాదం స్వల్ప ఘర్షణ కు దారి తీసింది. దీంతో యాజమాన్య ప్రతినిధులు, కార్మికులు పోలీసులని ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్ వేదికగా స్థానిక నాయకులు ,కార్మికులు,యాజమాన్యం మధ్య రాజీకి జరిపిన చర్చలు సానుకూల వాతావరణం లో జరుగుతున్నాయి. చర్చలు సఫలం కావాలని కార్మికలోకం గంపెడాశతో ఉన్నారు.గత 12 రోజులు గా కొనసాగుతున్న సమ్మెకు ముగింపు లభిస్తే కార్మికులకు పని కలిగే అవకాశం ఉంటుంది. గని త్రవ్వకాలు ద్వారా మాంగనీస్ ముడి ఖనిజం ఉత్పత్తి నిల్వలు పెరిగే అవకాశం ఉంటుంది.

## సీఎం, రాష్ట్ర కేంద్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



టెక్కలి, నవంబర్ 30 ప్రభాతవార్త:

టెక్కలి మేజర్ పంచాయతీ భవానీ నగర్ రోడ్డు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అయ్యప్ప నగర్‌లో 40 ఫీట్ రోడ్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా భవాని నగర్ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి సంతోషం వ్యక్తం చేశారు. కోటబొమ్మాళి ఎఎంసి చైర్మన్ మరియు టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని కొనియాడారు. కోరాడ రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మామిడి రాము, మట్ట పురుషోత్తం, పోలాకి షణ్ముఖరావు, టి ఎస్ ఎన్ రమణ, ధవళ రామచంద్రరావు, కోళ్ల కామేశ్వరరావు, బుడంకాయల అభిలాష్, సోడి ముడి కిరణ్, పేరాడ మురళి, కొనారి శ్రీను, కొనారి శంకర్, కిల్లాన సునీత, బగాది సునీల్, బొంగు లోకనాథం, సిగిలిపల్లి సంతోష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## పంట కొనుగోలులో పూర్తిగా చేతులెత్తేసిన చంద్రబాబు ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

### ధాన్యం కొనుగోళ్లపై టీడీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల నష్టపోతున్న రైతులు

పాతపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త :



టీడీపీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీని కారణంగా రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యాన్ని తీవ్రంగా ఖండించారు. ధాన్యం ఇప్పుడు రైతుల సొత్తు కాదు, దళారుల భోజ్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కొనుగోలు విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడం, మిల్లులు, దళారుల ఇష్టారాజ్యానికి పచ్చజెండా ఊపడం ప్రభుత్వ కుట్రలో భాగమేనన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు లేవు, టార్పాలిన్లు లేవు, రవాణా వాహనాలు లేవు. కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఆర్బీకేలు (రైతు భరోసా కేంద్రాలు), సొసైటీలు కేవలం ఉత్సవ కేంద్రాలుగా మారాయన్నారు. ఏ దశలోనూ సర్కారు పర్యవేక్షణ కనిపించడం లేదన్నారు. సర్కారు కుట్రలకు తోడు, రాబోయే తుపాను హెచ్చరికలు అన్నదాతల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, తక్షణమే ప్రభుత్వం మేల్కొని ధాన్యం కొనుగోళ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. 75 కిలోల ధాన్యం బస్తాకు రైతులు రూ.400 నుండి రూ.500 వరకు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మిల్లులోకి నేరుగా రైతు ప్రవేశించే పరిస్థితి లేకపోవడం ప్రభుత్వ పర్యవేక్షణ ఎంత లోపభూయిష్టంగా ఉందో తెలియజేస్తోందన్నారు. దళారులు అతి తక్కువ ధరకు ధాన్యాన్ని అడుగుతూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్న దుస్థితి నెలకొందని అన్నారు. పంట కొనుగోలు చేద్దామనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి అంతకంటే లేదని విమర్శించారు. ప్రభుత్వం ద్వారా రైతుకు ఎలాంటి సహాయం లేదు. నిరాశ పరిచింది, నిర్వీర్యం చేస్తుంది.

## పాతపట్నంలో రైతన్న మీ కోసం



పాతపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు రైతుల పట్ల నిబద్ధతను ప్రతిబింబించే రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కె.గోపాలపురం, మాతిక వీధి, కాపువీధిలో పాతపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు సైలాడ సతీష్, నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ అక్కేంద్ర సన్యాసి ప్రత్యక్షంగా పాల్గొని రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. సాగునీటి సమస్యలు, ఎరువుల కొరత, డీజిల్ ధరల ప్రభావం, పంట బీమా క్లెయిమ్స్, మార్కెట్‌లో న్యాయమైన ఎంఎస్పి, పంట సేకరణలో జాప్యాలు వంటి అంశాలను రైతులకు వివరంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన ప్రతి సమస్యను నేరుగా నమోదు చేసుకొని, వాటిని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం సొమ్ముతో టీడీపీ నాయకుల జల్సాలు

### ఎమ్మెల్యే కనుసన్నల్లో బెల్ట్ నిర్వహణ ..ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డ వైసీపీ సమన్వయకర్త

ఆముదాలవలస, నవంబర్ 30 (ప్రభాతవార్త)



కల్తీ మద్యాన్ని విక్రయాలు చేస్తూ దాని ద్వారా వచ్చే సొమ్ముతో టీడీపీ నాయకులు, పిఆర్ షాపు యజమాని జల్సాలు చేస్తున్నారని వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆముదాలవలస ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో ఉన్న 16 షాపులు ఎమ్మెల్యే అధీనంలో ఉంచుకొని వాటి ద్వారా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారని దీనికి నిదర్శనమన్నారు. సరుబుజ్జిలిలోని పిఆర్ వైన్ షాపులో జరిగిన మద్యం అమ్మకాలపై కల్తీ మద్యం విక్రయిస్తున్న షాపు యజమాని పైన అందుకు సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యేపైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించేందుకు లక్షల్లో వేలం పాట పాడుతున్నారంటే దీని అంతర్యం ఏమిటో ఎమ్మెల్యే రవికుమార్ చెప్పాలన్నారు. సరుబుజ్జిలిలో కల్తీ మద్య విక్రయించి దొరికిన షాపులో మొదట్లో రెండున్నర లక్షల విక్రయాలు జరిగేవని ఎమ్మెల్యే అండతో కల్తీ మద్యాన్ని విక్రయించడంతో ప్రస్తుతం 50 వేలకు మించి విక్రయాలు జరగటం లేదని గ్రహించాలని అధికారులు ఆ షాప్ పై చర్యలకు ఉపక్రమించినట్లు వివరించారు.

**ఎమ్మెల్యే కనుసన్నల్లో బెల్ట్ షాపు నిర్వహణ:**

స్థానిక ఎమ్మెల్యే కొన్ని సంఘాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తెలిపారు. మద్యం షాపుల సమయంలో పట్టణంలో కొన్ని షాపులపై ఎమ్మెల్యే అనుచరులు అంటూ లోకేష్ అనుచరులంటూ వీరంగం చేసి ఆ షాపులను వారి పేరిట దక్కించుకున్నారని అన్నారు. వారి ద్వారా నడిచే బెల్ట్ షాపులు నిర్వహించి కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నట్లు విమర్శించారు. బెల్ట్ షాపుల ద్వారా కల్తీ మద్యం విక్రయించి వచ్చిన సొమ్ముతో గోవాలో విహారయాత్రలు చిందులు రిసార్ట్‌లలో కార్యకలాపాలు చేస్తున్నారని అందుకు సంబంధించిన ఆధారాలను చూపించారు. ఆళ్ల గ్రామంలో మూడున్నర లక్షలకు బెల్ట్ షాపు వేలం పాడిన అధికారులు కళ్ళు మూసుకున్నారా అని విమర్శించారు. ఇది మద్యానికి కారకులైన నియోజకవర్గ ఎమ్మెల్యేను బాధ్యున్ని చేసి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సరైన ప్రణాళికతో నాణ్యమైన మద్యాన్ని విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కల్తీ మద్యాన్ని విక్రయించి ఆదాయమార్జిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పైన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఆయనతోపాటు బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశ్వరరావు, సురవరపు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చిన్నారావు ఉన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా పిక్నిక్



కంచిలి, నవంబర్ 30 ప్రభాతవార్త

కార్తీక మాసం చివర మాఘమాసం ప్రారంభం సందర్భంగా ఆదివారం కావడంతో పిక్నిక్ కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. కంచిలి కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో ఈ పిక్నిక్ కార్యక్రమం ఒరిస్సా ప్రాంతంలో బర్య పొత్తర వాటర్ ఫాల్స్ దగ్గర జరుపుకున్నారు. వైశ్య కులస్తులు వివిధ రకాల ఆటల పోటీలు, మహిళ నృత్యాలు సంఘం ఆధ్వర్యంలో జరిగాయి.


## పాతపట్నం ఏపీఎన్జీవోస్ ఎన్నికలు ఏకగ్రీవం



పాతపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త:

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఏపీఎన్జీవోస్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ పూజారి జానకిరామ్, ఏపిఎన్జీవోస్ రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ ప్రక్రియ మొత్తం జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, సెక్రెటరీ చల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఉద్యోగ ప్రభుత్వ నిర్వహిస్తూ హక్కుల కోసం పోరాడేటప్పుడు బాధ్యత, యూనిట్ లోని ఉద్యోగస్తులంతా సంఘటితంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. హక్కుల కోసం పోరాడేటప్పుడు బాధ్యతలు కూడా సక్రమంగా చేయాలని గుర్తు చేశారు. పాతపట్నం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా లుకలాపు రామారావు, సెక్రెటరీగా పెద్దకోట బాలరాజు, ట్రెజరర్ శ్రీహరి, అసోసియేట్‌గా ప్రెసిడెంట్ డి.ప్రేమ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా డి.శంకర్ నారాయణ, ఎస్వి జగన్మోహన్‌రావు, లోకేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీగా బి.వెంకటరమణ, డి.శరత్ కుమార్, డి.హేమ సుందర్, వుమన్, పి.వనజాక్షి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జిల్లా సంఘ నాయకులు కే.జయరావు, ఇరిగేషన్ రాజ్ కుమార్, తహశీల్దార్ నందిగాం ప్రసాద్, సబ్ ట్రెజరీ ఆఫీసర్ పి.మన్మధరావు, డిప్యూటీ తహశీల్దార్‌లు నారాయణరావు, సునీల్, వి.వెంకటరమణ, పలాస ఎన్జీవో అధ్యక్షుడు బోనెల గోపాల్, విఆర్‌ఒ సంఘ అధ్యక్షులు బి.ఎం.కె.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ టెస్ట్ నిర్వహణ



ఆమదాలవలస, నవంబర్ 30 ప్రభాతవార్త

విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించడం వలన వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి అవకాశం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గల లక్ష్మీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు డిసెంబర్‌లో జరగబోయే పరీక్షకు మోడల్ పరీక్షను ఆమదాలవలస నియోజకవర్గం స్థాయిలో నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. ఈ మోడల్ పరీక్షకు 510 విద్యార్థులు హాజరైనట్లు పిఆర్‌టియు యూనియన్ నాయకులు బొడ్డేపల్లి గోపి, కె.రామకృష్ణ, వి.గోపికృష్ణ, బి.సుధాకర్, సంతోష్ తెలిపారు. మోడల్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, పబ్లిక్ న్యూసెన్స్‌పై కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ

**-ఇప్పటికే జిల్లాలో 28 కేసుల్లో జైలు శిక్ష, 113 కేసుల్లో రూ.10వేలు చొప్పున జరిమానాలు అమలు**

**-17.509 వేలు డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు -8,594 వేలు పైగా కేసులు కోర్టు డిస్పోసెల్ ద్వారా రూ.38 లక్షల జరిమానాలు : శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి**



శ్రీకాకుళం, నవంబర్ 30 ప్రభాతవార్త

జిల్లాలో రహదారి భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే బహిరంగ మద్యం సేవనం, పబ్లిక్ న్యూసెన్స్‌ను అరికట్టే దిశగా శ్రీకాకుళం జిల్లా పోలీసులు చేపట్టిన కఠిన తనిఖీలు, అమలు చర్యలతో అనేక కేసుల్లో కోర్టులు శిక్షలు, జరిమానాలు విధిస్తున్నాయని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 17,509 వేలకి పైగా డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు కాగా, వీటిలో 8,594 వేలకి పైగా కేసులు కోర్టుల ద్వారా శిక్షలు, జరిమానాల రూపంలో డిస్పోజ్ అయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు.

**కోర్టులు విధించిన శిక్షలు, జరిమానాలు :**

డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసుల్లో 28 మందికి శిక్షలు, 113 మందికి జరిమానాలు విధించబడ్డాయి. శిక్షలు: 60 రోజులు-1 కేసు, 45 రోజులు-1 కేసు, 30 రోజులు-8 కేసులు, 20 రోజులు-4 కేసులు, 10 రోజులు-2 కేసులు, 7 రోజులు-11 కేసులు, 2 రోజులు ఒక కేసు మొత్తం 28 కేసుల్లో అమలు. 113 కేసుల్లో 10,000 రూపాయలు చొప్పున పైగా జరిమానాలు విధించబడ్డాయి. కోర్టుల ద్వారా ఇప్పటివరకు 8,594 వేల కేసులలో మొత్తం సుమారు 38 లక్షల రూపాయలు జరిమానాలు వేసినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక ప్రాణనష్టం కలిగించే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లాలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారి మీద ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ సూచన :**

ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం లేదా బహిరంగంగా మద్యం సేవించడం పట్ల ఎటువంటి మినహాయింపు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## 3న సామూహిక హనుమత్ వ్రతాలు



ఇచ్ఛాపురం, నవంబరు 30 (ప్రభాతవార్త)

మెయిన్‌రోడ్‌లో వేం చేసి వున్న కోదండ రామస్వామి దేవాలయంలో డిసెంబర్ 3వ తేదీన సామూహిక హనుమత్ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రత్తి శ్రీలక్ష్మి తెలిపారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం శ్రీహనుమాన్‌కు భక్తులచే అభిషేకం, ఆపై సింధురమర్ధనం, అలంకరణ జరుగును. భక్తులు మండపాలు ఏర్పాటు చేసి, మండపారాధన, పంపాకలశ పూజ, యంత్ర స్థాపన, సహస్ర నామార్చన, సింధూర పూజ జరుపబడును. పూజలో పాల్గొనగోరే వారు 9948079817 నెంబర్‌కు సంప్రదించగలరని కోరారు.

## నియోజకవర్గ గ్రిగ్స్ పోటీలకు శ్రీముఖలింగం



జలుమూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం విద్యార్థులు గ్రిగ్స్ పోటీలలో తన సత్తా చాటారు. గత రెండు రోజులుగా మండల స్థాయిలో ఏపీ మోడల్ స్కూల్, కరవంజిలో గ్రిగ్స్ పోటీలకు 12 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జూనియర్ బాలుర విభాగంలో కబాడీ కోకో ఆటలలో ప్రథమ స్థానం, వాలీబాల్ ఆటలో ద్వితీయ స్థానం పొందగా, అదేవిధంగా సీనియర్ బాలికల విభాగంలో కబాడీ ఆటలో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని డిసెంబరులో నిర్వహించబోయే నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి.హరికృష్ణ పేర్కొన్నారు. తమ గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్ విద్యార్థులకు గ్రిగ్స్ పోటీలలో తమ సత్తా చాటినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు, దాసు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## తాళ్లవలసలో డయేరియాతో ఒకరు మృతి

### టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

సంతబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త




సంతబొమ్మళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలి ఒకరు మృతి చెందారు. ఈ వ్యాధి బారిన పడి పలువురు రోగులు టెక్కలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత రాత్రి తాళ్లవలస గ్రామంలో పలువురికి డయేరియా వ్యాధి సోకడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుపోయారు. వీరిలో మార్పు చిన్నారావు (72) అనే వ్యక్తి టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 4గంటలకు మరణించాడు. అలాగే గున్న రుద్రమ్మ, గున్న పాపారావు, సీపాన కొండయ్య, చల్ల రాములు ప్రస్తుతం టెక్కలి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బందారు గోవిందరావు అనే వ్యక్తి ప్రస్తుతం శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే దండు గోపాలపురం ప్రాథమిక కేంద్రం డాక్టర్ విశ్వనాధ్ గంగాధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి వివరాలు సేకరించారు. ఇంటింటా తిరిగి వ్యాధి లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో వ్యాధి ప్రబలడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఫుడ్ పాయిజన్ లేక ఇంకేమిటా అనేది తెలియరాలేదు. అలాగే డెప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయకుర్ వర్మ ఆర్‌డబ్ల్యూఎస్ ఏ ఈ మహేష్ ఆధ్వర్యంలో సిబ్బంది మంచినీటి బావుల్లో నీటిని సేకరించి టెస్టింగ్ చేయించారు. వాటర్‌ను 8రకాల టెస్టింగ్ చేసినప్పటికి నార్మల్‌గా ఉందని తెలిందని సంబంధిత అధికారి మహేష్ తెలిపారు. అనంతరం సిబ్బంది మంచి నీటి బావులలో క్లోరినేషన్ చేశారు. అలాగే వీధులలో మురికి కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.





## మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన 'కొండ'




ఇచ్ఛాపురం, నవంబరు 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, పశు, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడును రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్రానికి రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు శాలువా కప్పి అభినందిస్తూ, కష్టానికి తగిన ఫలితం దక్కిందని కొనియాడారు. శంకర్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛంతో కృతజ్ఞతలు తెలిపారు.


## న్యూ హోప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవంలో ఇచ్ఛాపురం వాసులకు సన్మానం

ఇచ్ఛాపురం, నవంబరు 30 ప్రభాతవార్త:



విశాఖపట్నం పౌర గ్రంథాలయం, బివికె కాలేజీ ఎదురుగా మంచా నాగమల్లేశ్వరి, వైఎస్ఆర్ సిపి అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో న్యూ హోప్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం జరిగింది. అతిథిగా కె.కె రాజు విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు వైఎస్ఆర్ సిపి సురేంద్ర రెడ్డి, బెంగుళూరు (కోట్ల విజయభాస్కరరెడ్డి మనుమడు) కోటేశ్వర ప్రసాద్, హైదరాబాదు అంకాఆర్థోపెడీషియన్ (లక్ష్మీపార్వతి కుమారుడు)నర్తు నరేంద్ర యాదవ్, బహుజన నాయకుడు వైఎస్ఆర్ సిపి బి.సి విభాగం రాష్ట్ర కార్యదర్శి బల్లెడ పద్మావతి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. సమాజం ఏర్పడిన నాటి నుండి పరస్పర సహకారంతో రాజ్య వ్యవస్థను ఏర్పాటైంది సామ్యవాద సమాజం భారత రాజ్యాంగంలో భాగమైన సామ్యవాదాన్ని సాధించడంలోనూ, సామాజిక, ఆర్థిక అంతరాలు కలిగి వున్న సమాజంలో అసమానతలు తొలగించడం రాజ్య వ్యవస్థ వల్ల మాత్రమే సాధ్యపడదని, సమాజంలో ఆర్తులు, సమాజం చేత న్యూనతగా చూడబడుతున్నవారు, ఇతరుల సహాయంతో మాత్రమే మనుగడ సాగించగలిగిన వ్యక్తులకు ఇతరుల సహకారం అవసరమవుతుందని న్యూ హోప్ ఫౌండేషన్ వంటి ఎన్.జి.ఓ ల ఆవశ్యకత సమాజానికి ఏర్పడుతుందని వక్తలు అన్నారు. పది సంవత్సరాలుగా దిగ్విజయంగా నడపబడుతున్న ఈ న్యూ హోప్ ఫౌండేషన్ డా. నాగమల్లేశ్వరి నాయకత్వంలో చిన్న వయస్సులోనే డ్రగ్స్‌కి బలైపోతున్న యువతను రక్షించే క్రమంలో ప్రాణాన్ని సంకటంలో పెట్టుకున్నది మొదలు కెజిహెచ్‌లో రోగపీడితుల ఎటెండెంట్‌లకు 5 రూపాయలకే భోజనం, స్కూల్‌కి వెళ్ళే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ చైతన్య కార్యక్రమాలు వివరించారు. నియోజకవర్గం నుంచి వైద్య రంగం నుంచి ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.దేవేంద్ర రెడ్డిని, విద్య మరియు కళారంగానికి సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు, నెలవంక జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు నర్తు గంగయ్యని సాహితీ రంగం, గ్రామీణ కళారంగంలో సేవలు అందిస్తున్న ఇచ్ఛాపురం రూరల్ సాక్షి విలేఖరి మద్దిల కేశవరావులను ఘనంగా సత్కరించారు.


## భావనపాడు బీచ్‌లో పర్యాటకుల సందడి



సంతబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త


సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రపు బీచ్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. కార్తీక మాసం పూర్తి కావడంతో పర్యాటకుల సందడి ఎక్కువైంది. సంతబొమ్మాళి మండలంతో పాటు పరిసర మండలాలకు చెందిన పర్యాటకులు వచ్చి సముద్రపు స్నానాలు చేశారు. స్థానిక ఇసుక దిబ్బలపై ఉన్న జీడి తోటలు సరుగుడు తోటలు ఇసుకదిబ్బలపై ఆహార పొట్లాలు తీసుకుని వచ్చి పిక్నిక్ నిర్వహించారు. భావనపాడు మెరైన్ సీఐ డి.రాము, నౌపడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణస్వామి, భావనపాడు మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది వెంకటరావు, కృష్ణారావు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త



## హెచ్ఐవిఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత

### నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం..డిఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు



వీరఘట్టం, నవంబర్ 30 ప్రభాతవార్త :

హెచ్ఐవి/ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పలు సూచనలు చేశారు. హెచ్ఐవిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సమగ్ర అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందని, అయితే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఉచితంగా అందజేస్తున్న ఏ.ఆర్.టి మందులతో ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, వాటితో పాటు పోషకాహారం సక్రమంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఒక ఏ.ఆర్.టి కేంద్రం, మూడు లింక్ ఏ.ఆర్.టి కేంద్రాల ద్వారా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు మందులు అందజేయడం, ఆరోగ్య పర్యవేక్షణ, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐసిటిసి కేంద్రాల్లో మరియు ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రుల్లో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతీ గర్భిణికి హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయించాలన్నారు. మన ఆరోగ్య భద్రత మన చేతిలో ఉందని, సురక్షిత జీవన శైలి పద్ధతులు అవలంభించాలన్నారు. ర్యాలీ, సదస్సులు నిర్వహించి ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణమే ధ్యేయంగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు డా టి.జగన్ మోహనరావు, డా ఎం.వినోద్ కుమార్, డా పిఎల్.రఘు కుమార్ ఉన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన దళిత (మాల) గెట్ టుగెదర్ పిక్నిక్

రాజాం, నవంబర్ 30, ప్రభాతవార్త:



రాజాంలో దళితులు మాల కులస్తులు తలపెట్టిన గెట్ టుగెదర్ పిక్నిక్ ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది. ఈ పిక్నిక్‌లో సాంస్కృతి కార్యక్రమాలతో పాటు మాల కులస్తుల కుటుంబంలో సమస్యలను అలాగే వారి బాగోగులను గురించి అందరితో పాలు పంచుకున్నారు. ఈ పిక్నిక్ కార్యక్రమంలో రాజాం మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాస రావు నృత్యం చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ గెట్ టుగెదర్ ఫంక్షన్ అనేది ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా విజయవంతం చేసినందుకు గాను సహకరించిన మాల కులస్తుల ఐక్యత కమిటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియచేశారు.

## వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త:

గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం తిలారు పంచాయితీ పెద్ద బమ్మిడి గ్రామానికి ఒక కోటి 80 లక్షల రూపాయలతో సీసీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల నుంచి నిధులు మళ్లించారు తప్ప పైసా ఇచ్చింది లేదన్నారు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అంటూ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో రహదారి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రహదారులు పూర్తైతే పల్లె ప్రజలకు ప్రయాణ సౌలభ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆధునిక సౌకర్యాల కల్పన, గ్రామీణ ప్రాంతాల రహదారి వసతుల మెరుగుదల, ప్రజలకు సురక్షిత గమనాగమనం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే ప్రజా దర్బార్


### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త:

నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుని తక్షణం పరిష్కార చర్యలు చేపట్టేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజాసేవలో భాగంగా ప్రత్యక్షంగా ప్రజలు సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తామని మంత్రి తెలిపారు. ప్రజాసంక్షేమమే మా లక్ష్యమని, అందరికీ అందుబాటులో ఉండే విధంగా సేవలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ప్రజాదర్బార్లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. లేదంటే ఆసమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకులు ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని అన్నారు. అన్ని గ్రామాల్లో మౌళిక దుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అర్హత ఉన్నవారికి ప్రభుత్వం నూతన ఫించన్లు, నివాసాలు మంజూరు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న రెండు ప్రముఖ దేవాలయాలు రావివలస ఎండల మల్లికార్జున స్వామి దేవాలయం మరియు కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఆలయం, అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించే ప్రక్రియలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చూపిన చొరవను నేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల ప్రభుత్వం నిధుల మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు తమకు ఎంతో ఆనందం కలిగించాయని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మంత్రి అచ్చెన్నాయుడు చూపుతున్న నిబద్ధత ప్రజాసేవ పట్ల ఆయన కృతనిశ్చయానికి నిదర్శనమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు మంత్రి అచ్చెన్నాయుడును అభినందిస్తూ, శాలువా కప్పి సత్కరించారు. శ్రీకాకుళం రూరల్ మండలం పెద్ద గనగలవానిపేట పంచాయతీ, పుక్కల్లపేటకు చెందిన మత్స్యకారుడు తోటయ్య సముద్రంలో వేటకు వెళ్లి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఘటన వివరాలు మత్స్యశాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న ఆయన, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు నివారించేందుకు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## అధికారుల నిర్లక్ష్యంపై మండిపడిన ప్రజా ప్రతినిధులు



కవిటి, నవంబర్ 30 (ప్రభాతవార్త)

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సర్పంచులు, ఎంపీటీసీలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాల్లో నిర్వహించే సమావేశాలు, సర్వేలు సంబంధించి ప్రజా ప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయ చర్చలో మండలంలో 50 మంది రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ జమ అయ్యిందని ఎంపీటీసీలు డి.సతీష్, క్రిష్ణారావులు ప్రశ్నించారు. తహసీల్దార్ మురళీమోహనరావు మాట్లాడుతూ 2034 జాయింట్ ఎల్పీఎంలు కారణంగా అనేక మందికి సాయం అందలేదని చెప్పారు. బొరివంక సచివాలయంలో సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు సర్పంచ్, ఎంపీటీసీలు ఆవేదన తెలిపారు. గృహనిర్మాణ శాఖ సర్వేలో తప్పిదాలు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడంపై కూడా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కడియాల పద్మ మాట్లాడుతూ ఇకపై ఏ కార్యక్రమమైనా ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, అధికారులతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశంలో పాల్గొన్నారు.

## 588 ఒరిస్సా మద్యం బాటిళ్లు స్వాధీనం..వ్యక్తిపై కేసు నమోదు

సంతబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం కోటపాడు పంచాయతీ బృందావనం గ్రామంలో 90 ఎం.ఎల్ మద్యం బాటిళ్లు 588 పట్టుకున్నట్లు కోటబొమ్మాళి ఎక్సైజ్ సీఐ గాయత్రి ఆదివారం రాత్రి తెలిపారు. ఆ గ్రామానికి చెందిన అప్పిని రవి పశువుల పాకలో బాటిళ్లు దాచి ఉంచారని ఆమె వివరించారు. మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడి పరారీలో ఉన్నారని, అతని కోసం గాలిస్తున్నామని అన్నారు.

1-12P8exHMNWJQE.qxd:1-12P8exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1



# 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీ

## నోటిఫికేషన్‌ను జారీ చేసిన హైకోర్టు రిజిస్ట్రార్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. తెలంగాణ రాష్ట్ర జ్యుడిషియల్ సర్వీసులో సివిల్ జడ్జీస్ (జూనియర్ డివిజన్) స్థాయిలో 66 పోస్టులను భర్తీ చేయడానికి ఆన్‌లైన్ పద్ధతిలో అర్హులైన వారినుండి ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ హై కోర్ట్ రిజిస్ట్రార్ తెలియచేశారు. ఈ సివిల్ జడ్జిల (జూనియర్ డివిజన్) పోస్టులకు ఈ నెల 8వ తేదీ నుండి 29 తేదీ మధ్యలో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపాల్సి ఉంటుందని నోనటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ పోస్టుల పరీక్షలకు సంబంధించిన తేదీలు, హాల్ టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష తదితర వివరాలను వెబ్ సైట్‌లో ప్రకటించడం జరు గుతుందని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నోటిఫికేషన్ వివరాలను హైకోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు ప్రకటనలో తెలిపారు.

# రైతులకు కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి రానుంది. వాతావరణ వైవిధ్యానికి అనుగుణంగా, జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ (ఇక్రీశాట్) రైతులకు రియల్‌టైమ్, వ్యక్తిగతీకరించిన వాతావరణ సలహా సేవలను అందించడానికి కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ)), మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) లను ఉపయోగించుకునే కొత్త చొరవను ప్రారంభించింది. కృత్రిమ మేధస్సు ఆధారిత ఈ ప్రాజెక్ట్, చిన్న రైతులను హైపర్ లోకల్, కార్యాచరణ వాతావరణం మరియు వాతావరణ అంతర్‌రాష్ట్రాల కృషితో సన్నద్ధం చేయడం లక్ష ్యంగా పెట్టుకుని ప్రారంభించింది. రుతుపవనాల సమయంలో అభివృద్ధి చేయబడిన ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అడ్వైజరీ టూల్, పైలట్ చేయబడిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా అందుబాటులోకి తీసుకొస్తోంది. సంక్లిష్ట వాతావరణం, వ్యవసాయ డేటాను వ్యక్తిగతీకరించిన, సైన్స్ ఆధారిత సలహాగా సరళీకరించడానికి ఇంటిలిజెంట్ సిస్టమ్స్ ఆధారిత వ్యవస్థగా అప్‌గ్రేడ్ చేయబడుతోంది. వీటి ద్వారా రైతులకు నిజ సమయ (రియల్ టైమ్) వాతావరణ సూచనలు, పంట నమూనాలు, యంత్రాల వినియోగం తదితర వాటి విశ్లేషణలను సమగ్రపరచడం ద్వారా, ఇది రైతులకు విత్తనాలు, నీటిపారుదల మరియు తెగులు నిర్వహణపై కార్యాచరణ సిఫార్సులను అందిస్తుంది. మారుమూల ప్రాంతాలలో కూడా నిర్ధారించే కృత్రిమ మేధస్సు ఆధారిత వాట్సాప్ బాట్‌తో సహా వినియోగదారుస్నేహపూర్వక డిజిటల్ ఛానెల్‌ల ద్వారా సలహాలు అందించబడతాయి. ఈ అధునాతన పరిజ్ఞానాన్ని తొలుత చిన్న భూస్వామ్య రైతులపై దృష్టి సారిస్తుంది.



ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

# లౌకికవాదం, సామాజిక న్యాయాలను కాపాడుకోవాలి

## సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 30, ప్రభాతవార్త:** రాజ్యాంగ మౌలిక సూత్రాలైన లౌకికవాదం, సామాజికన్యాయాలను కాపాడుకోవాలని సుప్రీం కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 75 సంవత్సరాల భారత రాజ్యాంగం, లౌకికతత్వం, సామాజికన్యాయంపై రౌండ్‌టేబుల్ సమావేశం తెలంగాణ హై కోర్ట్ సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అనేకమంది మేధావులు, సామాన్యులు తమ అభిప్రాయాలతో భారత రాజ్యాంగం ఏర్పడిందని చెప్పారు.

ప్రస్తుతం రాజ్యాంగంతోపాటు పై రెండు అంశాలు ప్రమాదంలో పడ్డాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. రాజ్యాంగం పై ప్రమాణం చేసిన పార్లమెంట్ సభ్యుల పై రాజ్యాంగ పరిరక్షణ,లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడవలసిన బాధ్యత ఉన్నది అని చెప్పారు.వాటి అమలులో తప్పులు జరిగినప్పుడు పార్లమెంట్ సభ్యులపై పౌరులే వత్తిడి తీసుకొని వచ్చి అమలు జరిగేలా చూసుకోవాలని తెలియజేశారు.

వివిధ సంఘాల నుండి హాజరైన ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి రెండు గంటలపాటు సమాధానాలు చెప్పారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె పార్థసారథి,వేదిక సభ్యులు కామేశ్ బాబు,డి ఏ ఎస్ వి ప్రసాద్,కె ఉమామహేశ్వర రావు, విద్యార్థి, యువజన, రైతు, కార్మిక, మహిళా, న్యాయవాద, సామాజిక, రచయితల, జర్నలిస్ట్, గిరిజన, ఐఎఎస్ అకాడమీల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.వందన సమర్పణ డిఏఎస్‌వి ప్రసాద్ చేశారు.

# కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరం


## కమ్యూనిస్టు జెఎసి రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 30, ప్రభాతవార్త:** కమ్యూనిస్టుల ఐక్యత చారిత్రక అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కమ్యూనిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టులను ఐక్యం చేయడానికి మనం ఏమి చేద్దాం అనే అంశంపై కోలా జనార్దన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పేర్కొన్నారు. ఈ సమావేశానికి విశ్రాంత హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించగా సభలో సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, ప్రముఖ సామజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, శాసనమండలి సభ్యుడు నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అతిథిలుగా పాల్గొన్నారు. కమ్యూనిస్ట్ జేఏసీ కోఆర్డినేటర్ నాగమోని చిన్న రాములు ప్రసంగించారు. దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు, బహుళజాతి సంస్థలు, దేశ సహజ సంపద భూమి, అడవులు, ఖనిజ సంపదను దోచుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారిగా వ్యవహరిస్తూ ఆదివాసీలను, రైతులను, కార్మికులను అణిచివేసేందుకు రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరిస్తూ చట్టాలను ఉల్లంగిస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడం దారుణమని విమర్శించింది. అంతేకాకుండా నాలుగు కార్మిక కోడ్ లను అమలు చేస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తు అణచివేత కొనసాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో ప్రజల మోలిక హక్కుల కోసం, ప్రాథమిక హక్కుల రక్షణ, జీవించే హక్కులను కాపాడుకోవడానికి కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన చారిత్రక అవసరం అని సూచించింది. ఇరు పార్టీ విభేదాలు, విధానపరమైన వైరుధ్యాలను పక్కపెట్టి కనీస అంగీకృత అంశాలపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించుని కమ్యూనిస్టులు, కమ్యూనిస్ట్ పార్టీలు, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంసిపిఐ నాయకులూ గాదగోని రవి, ఎస్ యూ సి ఐ నాయకులు మురహరి, తెలంగాణ ఉద్యమ నాయకులు జి.రాంచందర్ రావు, నారాయణ రావు, పొన్నం దేవరాజ్ గౌడ్, సతీష్ రెడ్డి, శ్రీరాముల శ్రీనివాసులు, ఇంద్రవెల్లి రమేష్, సంజీవ్ కుమార్, కే.దేవేరి, బాలచందర్, పెండ్యాల మధుసూధనా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎనర్జీ ఎఫిషియన్సీకి మద్దతు

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** అసిస్టెన్స్ ఇన్ డిప్లాయింగ్ ఎనర్జీ ఎఫిషియంట్ టెక్నాలజీస్ ఇన్ ఇండస్ట్రీయల్ ది ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎడిఇఎటిఐ) పథకానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పరిశ్రమలు, ఐటీ మంత్రి డి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎంఎస్‌ఎంఈ రంగాలను ఆర్థిక బలోపేతం చేయడంలో ఈ పథకం ఒక గేం ఛేంజర్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందే మొదటి క్లస్టర్‌లలో ఒకటిగా మెదక్ జిల్లాలోని ఫార్మా పరిశ్రమను ఎంచుకున్నందుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఒక ప్రత్యేక నివేదికను ఆదివారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం కింద ఇంధన సామర్థ్య ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయడానికి సమగ్ర రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్‌ఎంఈలకు నిజమైన గేమ్‌ఛేంజర్‌లుగా మారగలవని పేర్కొన్నారు. ముఖ్యంగా వీటిలో రసాయనాలు, ఆహార ప్రాసెసింగ్, స్టీల్ రీరోలింగ్ మరియు ఇతర రంగాలకు ఆర్థిక, పర్యావరణ లాభాలను కల్పించాలని కోరారు. కీలకమైన పారిశ్రామిక క్లస్టర్‌లను ఇంధన సామర్థంతో కూడినవిగా చేయడం కేవలం తక్కు ఖర్చుతో కూడుకున్నదే కాకుండా ఉత్పాదకతను పెంచుతుందని వ్యక్తం చేశారు. తద్వారా ఎంఎస్‌ఎంఈల బలోపేతం, స్థిరమైన అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని చెప్పారు. 2035 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రం జాతీయ స్థాయిలో కలిసి పనిచేస్తుందని చెప్పారు. 2035 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా మార్చడానికి అన్ని వాటాదారులూ కృషి చేయాలని తెలిపారు. ఇంధన సామర్థం, పునరుత్పాదక ఇంధన వనరుల అమలు మరియు గ్లోబల్ స్టాండర్డ్స్ ఫర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్‌లో 24/7 విద్యుత్ సరఫరా అందించడం ఈ భారీ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రాష్ట్రం కేవలం 18 నెలల్లో రూ.3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిందని, ఇది చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసిందని తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడు ఆర్ అండ్ డీ, ఏఐ, డేటా సెంటర్ పెట్టుబడులలో దేశంలోని టాప్ మూడు పట్టణ ఎఫ్‌డీఐ గమ్యస్థానాలలో ఒకటిగా ఉందన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ ఎనర్జీ ఆడిట్స్, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, ఫైనాన్సింగ్ సహాయం, పర్యవేక్షణ ధృవీకరణ వంటి సహకారాలతో సహా మొత్తం రూ. 9 వేల కోట్లకుపైగా అన్ని రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నామన్నారు.




# వ్యవసాయ, అణుశక్తి, బీమాలో సంస్కరణలు

**సంవత్సరాంతానికి అమలు**

**ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం**

**చట్టాలను పరిశీలిస్తున్న కేంద్రం**

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** వ్యవసాయ, అణుశక్తి, బీమా రంగాల్లో సంస్కరణలు సంవత్సరాంతానికి వచ్చే అవకాశం ఉంది. ఆయా రంగాల్లో ప్రైవేటు సంస్థలు, విదేశీ కంపెనీల పెట్టుబడులకు అవకాశం కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు అవసరమైన చట్టాలను, ప్రస్తుతం ఉన్న వాటికి సవరణలు తెచ్చేందుకు సిద్ధమవుతోంది. నీతి ఆయోగ్ ప్యానల్ చేసిన ప్రతిపాదనలతో సంస్కరణలకు నడుంకట్టింది. ప్రపంచ కంపెనీలను ఆకర్షించడం, పెట్టుబడుల ప్రక్రియను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా సంస్కరణల అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. వీటిలో చాలా వరకూ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టాలను రూపొందించనుంది. ముఖ్యంగా వ్యవసాయం, తోటల పెంపకంలో ఫారిన్ డైరక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ (ఎఫ్‌డిఐ) ప్రోత్సహించాలని నిర్ణయించింది.

పొగాకు మినహా గంధం, కోకో, అరటి, మిరియాలు, కనట్, వెదు రు, చెరకు వంటి వాటితో పాటు, సుగంధద్రవ్య వాలకు సంబంధించి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టాలను సవరించనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. ఆటోమేటిక్ మార్గంలో 100 శాతం విదేశీ పెట్టుబడులు ప్రస్తుతం టీ, కాఫీ, రబ్బరు, ఏలకులు, ఆలివ్ ఆయిల్, పామాయిల్ తోటల పెంపకంలో మాత్రమే అనుమతించింది. అలాగే పూల పెంపకం, ఉద్యానవనం, నియంత్రణ పరిస్థితుల్లో ఉన్న కూరగాయలు, పుట్టగొడుగుల పెంపకం, పశు సంవర్ధకం, చేపల పెంపకం, తేనెటీగల పెంపక రంగాలకు సైతం అందుబాటులో ఉండ నుంది. మరో కీలకమైన బీమాకు సంబంధించి 2020 విదేశీ పెట్టుబడుల విధానాన్ని సవరిం చడం, భారత్‌లో తమ మొత్తం ప్రీమియంను పెటుట్బడి పెట్టే బీమా కంపెనీలకు ఎఫ్‌డిఐ పరిమితిని 74 నుండి 100 శాతం పెంచాలని భావిస్తోంది. దీని కోసం బీమా చట్టాల సవరణ బిల్లు-2025 తీసుకురానుంది.

ఈ బీమా రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందే పరిస్థితులకు మాత్రమే పరిమితం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం బదిలీ నిబంధనలను తొలగించే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రతిపాదనగా కేంద్ర వర్గాలు వెల్లడించాయి. విదేశీ పెట్టుబడుల పరిమితిని 49 శాతం నుండి 74 శాతానిక పెంచడానికి అవకాశం కల్పించనుంది. ఇక అణుశక్తి విషయంలో ఈ రంగం వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అవసరమని కేంద్రంలో విస్తృత అభిప్రాయం ఉంది. కేంద్రం ఇప్పటికే అణుశక్తి బిల్లు 2025ను ప్లామెంట్ సమావేశానికి జాబితా చేసింది. ఇది ప్రధాన విధాన మార్పులతో పాటు, ఎఫ్‌డిఐ పాలనను అనుమతించే అవకాశం ఉంది.

# సెంచరీ దాటిన కూరగాయలు

## రెట్టింపుపైగా పెరిగిన ధరలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయ్. వంద రూపాయలకే కాదు కొన్ని కూరగాయలు కేజీ 120, 150 రూపాయలు కూడా దాటుతున్నాయి. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో కూరగాయల దిగుబడి ఎక్కువగా ఉండి రేట్లు తక్కువగా ఉంటాయ్. ఈ ఏడాది పరిస్థితి రివర్స్ అయ్యింది. వరుస వర్షాలు, మొంథా తుఫాన్ ఎఫెక్‌తో కూరగాయల దిగుబడి భారీగా తగ్గింది. అలాగే రవాణా మార్గాలకు ఆటంకం కల గడం, రవాణా ఖర్చులు పెరగడంతోనూ మార్కెట్లకు కూరగాయల దిగుమతులు తగ్గుతున్నాయి. ఇటు కొత్త పంట చేతికి అందడానికి సమయం పట్టడంతో మార్కెట్‌లో కొరత ఏర్పడుతోంది. ఫలితంగా కూరగాయల ధరలు మండుతు న్నాయ్. తుఫాన్‌కి ముందు కిలో టమటా 30 నుంచి 40 రూపాయలుండేది. ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలు పలుకుతోంది. ఆకు కూరలు ఏవైనా కట్ట 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలుంది. గోరు చిక్కుడు 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 60 నుంచి 65 రూపాయలకు పెరిగింది. అలాగే 30 నుంచి 40 రూపాయలకే ఇంటకొచ్చే బెండకాయ ఇప్పుడు హాఫ్ సెంచరీ దాటేసింది. 40 నుంచి 45 రూపాయలుండే బీరకాయ ఇప్పుడు 70 నుంచి 80 పెడితేగానీ సంచిలోకి రానంటోంది. ఇలా కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్య జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 500లతో కూరగాయలు కొనుగోలు చేస్తే చిన్న కుటుంబానికి సైతం వారం రోజులు రావట్లేదంటున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డితో డైరెక్టర్ రామ్‌గోపాల్‌వర్మ భేటీ

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డిని కలిశారు. ఇందుకు సంబంధించిన ఫోటోను వర్మ తన సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో ఈ పోస్టుకాస్త ఇటు రాజకీయ, అటు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొండల్ రెడ్డితో భేటీ గురించి వర్మ తనదైన శైలిలో ఓ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించారు. "ఈయన రేవంత్ రెడ్డి కాదు.. సింహం లాంటి రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి. తన సోదరుడికి ఉన్నంత బలమైన పట్టు ఈయనకీ ఉంది" అని వర్మ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్టు కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇద్దరి మధ్య భేటీ ఎందుకు జరిగిందనే విషయంపై స్పష్టత లేదు. కేవలం మర్యాదపూర్వక సమావేశమా లేకపోతే మరేదైనా ఇతర కారణం ఉందా అనే దానిపై అందరూ చర్చించుకుంటున్నారు. రాజకీయ నేతలు, ప్రముఖులతో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ సమావేశం కావడం, ఆ తర్వాత వారిపై సినిమాలు ప్రకటించడం చాలా సందర్భాల్లో గతంలో జరిగాయి. ఇప్పుడు కొండల్‌రెడ్డితో భేటీవెనుక కూడా అటువంటి ఉద్దేశమేమైనా ఉందా? లేకపోతే ఇతర కారణాలతో భేటీ అయ్యారా? అని చర్చించుకుంటున్నారు.

# టెట్‌కు 2,37,754 దరఖాస్తులు

**ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల నుంచే 71,670**

**నేటి సాయంత్రం వరకు ఎడిట్ సౌకర్యం**

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. టెట్-2026కి భారీగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు గడువు ముగిసేనాటికి 2,37,754 దరఖాస్తులు వచ్చాయి. టెట్ పరీక్షకి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయల నుంచి 71670 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్, టెట్-2026 ఛైర్‌పర్సన్ నవీన్ నికోలస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శనివారం అర్ధరాత్రి 11.59 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు గడువులోపు పేపర్-1కి ఇన్ సర్వీస్ ఉపాధ్యా యుల నుంచి 27,389 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 58,149 దరఖాస్తులు కలిపి మొత్తం పేపర్-1కి 85,538 దరఖాస్తులు వచ్చాయి.

పేపర్-2కి సంబంధించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 44,281 దరఖాస్తులు రాగా.. ఇతరుల నుంచి 1,07, 935 దరఖాస్తులతో కలిపి మొత్తం పేపర్-2కి 1,52,216 దరఖాస్తులు వచ్చాయి. పేపర్-1, 2కి కలిపి 2,37,754 దరఖాస్తులు వచ్చాయి. టెట్-2026కి దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తులో తప్పులు ఉంటే ఎడిట్ చేసుకోవడానికి నేటి(సోమవారం) వరకు ఎడిట్ సౌకర్యానికి అవకాశం కల్పించారు. టెట్-2026 నోటిఫికేషన్ వెలువడిన మొదటి రోజు(నవంబర్14) నుంచే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. టెట్-2026 పరీక్షలను జనవరి 3 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు.

పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయను న్నట్టు అధికారులు ప్రకటించారు. టెట్-2026 ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16 మధ్యలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

## 10న ఢిల్లీలో ఒబిసిల జాతీయస్థాయి సదస్సు

## కేంద్రం కుల గణన చేపట్టడం దేశచరిత్రలో రికార్డు

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 30, ప్రభాత వార్త:** బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ హాలో బిసి-చలో ఢిల్లీ' పేరిట డిసెంబరు 10న ఢిల్లీలో ఓబిసిల జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

ఈ జాతీయ స్థాయి సదస్సుకు తెలంగాణ, ఎపి రాష్ట్రాల నుంచే కాకుండా ఒబిసిలు కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున పాల్గొంటారని, సదస్సులో 8 మంది కేం ద్ర మంత్రులు, వివిధ పార్టీలకు చెందిన 20 మంది పార్లమెంట్ సభ్యులు, ప్రొఫెసర్లు, మేధావులు పాల్గొంటారని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలి సారిగా జనగణనలో కులగణన చేపడుతున్న దని, ఇది దేశ చరిత్రలో రికార్డుని, 76 సంవత్స రాల చరిత్రలో ఏపార్టీ కూడా కులగణన చేపట్ట లేదని, బిసిలకు అన్ని రంగాలలో ముఖ్యం గా ఆర్థిక, సామాజిక, రాజ కీయ, విద్యా , ఉద్యోగ రంగాలలో వాటా, కోటా లభిసు ్తందని, ఇదోక విప్లవాత్మకమైన మార్పుని ఆయన వివరించారు. కులగణన తరువాత కేంద్రం చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వే షన్‌లు పెంపువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను తీసుకుంటున్నదన్న అశాభావాన్ని ఆర్.కృష్ణయ్య వ్యక్తం చేశారు. బిసిల అన్ని రంగాల అభివృద్ధి నరేంద్రమోడీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. సమావేశానికి సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా, బిసి నేతలు నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, రాజ్‌కుమార్, మోదీ రాందేవ్, అఖిల్, బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల కోసం పూర్తిస్థాయిలో సిద్ధమవ్వాలి

## రాష్ట్రస్థాయి సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరగుతున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ కీలక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో బీజేపీ రాష్ట్ర స్థాయి సంఘటనాత్మక కార్యశాలను ఆదివారం నిర్వహించింది. సమావేశంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌తో పాటు రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం దిశగా మన ప్రయాణంలో ఇది ఒక కీలక అడుగు అని బిఎల్ సంతోష్, రాంచందర్ రావు అన్నారు. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యక్రమాల విస్తరణ, రాబోయే ఎన్నికల కోసం పూర్తిస్థాయిలో సిద్ధమవ్వడంతో పాటు ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సంఘటిత శక్తి విజయానికి మూలమన్నారు. తెలంగాణలో బీజేపీ విజయం కోసం ప్రతిఒక్కరం కలిసి నడుద్దామని పిలుపునిచ్చారు. కొద్దిరోజుల క్రితం తెలంగాణ బీజేపీలో జిల్లాల బాధ్యతల్లో కీలక మార్పులు చేసిన విషయం తెలిసిందే.

# ప్రాథమిక విద్య బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

## టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అత్యవసరంగా వ్యవస్థాపక, విద్యాపరమైన సంస్కరణలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుదలతో పాటు ప్రాథమిక స్థాయిలో విద్య నాణ్యతను ప్రభావితం చేస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. ఈ సమస్యలను అధిగమించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కోతరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, తాగునీరు, మురుగుదొడ్లు, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత నిబంధన మినహాయింపుకై సంఘపక్షాన సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తదనుగుణంగా చర్యలు చేపట్టి, టెట్ మినహాయింపునకు పార్లమెంట్లో చట్టం చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు(పిఎస్ హెచ్ఎం) పోస్ట్ మంజూరుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, పదోన్నతుల క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో 317 అమలు మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు తాత్కాలిక డిప్యూటేషన్ అందించడానికి ఇచ్చిన 190 ఉత్తర్వుల మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం కరువు బత్యం ప్రకటించి కొత్త పిఆర్సి అమలుకు చర్యలు చేపడుతుందని నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మానేటి ప్రతాప్ రెడ్డి, చీఫ్ ప్యాటర్న్ లక్కిరెడ్డి సంజీవ రెడ్డి, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సంకిశేల ప్రభాకర్ రావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి మల్లయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దరావత్ రాములు, గజాబీంకర్ గోవర్ధన్, రవికుమార్ పాల్గొన్నారు.

# టెట్ నుంచి ఇన్‌సర్వీస్ టీచర్లు మినహాయింపునకు పోరాటం

## కేంద్ర విద్యాశాఖ మంత్రికి టీచర్ ఎమ్మెల్సీల విజ్ఞప్తి

## పార్లమెంట్ సమావేశాల్లో చట్టసవరణ చేయాలంటున్న టీచర్లు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకి టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు జారీ చేసిన తీర్పును ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలతోపాటు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన చట్టసవరణను చేయాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగంలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు కూడా ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఉత్తీర్ణత కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఈ ఏడాది సెప్టెంబర్ 1న తీర్పునిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టెట్ నుంచి ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకి మినహా యింపు ఇప్పించేలా కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల నుంచి వచ్చిన విన్నపాల నేపథ్యంలో ప్రభుత్వం తరపున పాఠశాల విద్య శాఖ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. దాంతోపాటు పలు ఉపాధ్యాయ సం ఘాలు కూడా సుప్రీంలో రివ్యూ పిటిషన్ దాఖలు చేశాయి. టిఎస్ యూటిఎఫ్, టిఆర్‌టిఎఫ్ సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశాయి. నల్గొండ-వరంగల్-ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యా య ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్-ఆదిలాబాద్- నిజామాబాద్-మెదక్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఇద్దరూ కూడా టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి మినహా యింపు ఇవ్వాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి, ఎన్‌సిటిఈ ఛైర్మన్‌కి వినతిపత్రాలు సమర్పించారు. టిఎస్ యూటిఎఫ్ .. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేయగా.. రాష్ట్రంలోని ఎంపీలకు వినతిపత్రాలు అందజేసింది. విద్యా హక్కు చట్టం అమలు, ఎన్‌సిటిఈ నోటిఫికేషన్‌కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు.. ఉపాధ్యాయ అర్హతపరీక్ష (టెట్) నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మూలంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది, రాష్ట్రంలో 45 వేలమంది ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 45వేల మంది ఉపాధ్యాయులు ఇబ్బంది పడనున్నారు. 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపునిస్తూ, విద్యా హక్కు చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్‌సిటిఈ నోటిఫికేషన్‌కి ముందు నియామకమైన టీచర్లు టెట్ పరీక్ష వ్రాయాల్సిన అవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినందునే గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ రాయలేదంటున్నారు. కానీ ఇప్పుడు హఠాత్తుగా రెండేళ్ళలో టెట్ పాస్ కాక పోతే ఉద్యోగానికి ఉద్వాసన పలుకుతామని చెప్పడం సమంజసం కాదని... సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రివ్యూపిటిషన్ వేయలేదని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేట (సోమవారం) నుండి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టాన్ని సవరించి సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు డిమాండ్ చేస్తున్నారు.

# మీరేం ఆలోచిస్తున్నారు?



ఛ... నిన్న అలా మాట్లాడాల్సింది కాదు, సాయంత్రం వర్షం పడితే ఎలా? పాపకి జ్వరం వస్తుం ఇలా ఎన్నో సందర్భాల్లో ఆలోచిస్తుంటాం కదా! అలాకాకుండా ఎప్పుడైనా ఇలా ఆలోచించారా? మన చేతుల్లో లేనివాటి గురించి ఆలోచించడం వృథా, మనసు భారం అవ్వడం మినహా ఏమీ ఉండదని! సహజం గానే అమ్మాయిలకు అతిగా ఆలోచిసానతరన్న ట్యాగ్ ఉంటూనే ఉంటుంది. ఏం చేస్తాం అదో అలవాటు అని కొట్టేయకండి. ఎందుకంటే ఈచిన్న ఆలోచనతోనే గడిపేయడం వల్ల మన శ్రమంతా వృథా అవుతోంది మరి! చీకట్లో వెళ్తున్నాం. టార్చ్‌లైట్ తీసుకెళతాం కదా! వెళ్లే దారిలో వేస్తామా... లేదంటే ఎటో లైట్ వేస్తూ మరోదారిలో వెళతామా? నడిచే మార్గం కనిపించడానికే వాడతాం కదా! ఆలోచనలూ ఫ్లాష్‌లైట్ లాంటివే నిన్న జరిగిపోయిన, మన చేతిలో లేని వాటి గురించి ఆలోచించడం వలకల లాభమేం ఉండదు. ఒక అధ్యయనం ప్రకారం మనం ఎక్కువగా కంగారుపడేది 90 శాతం నిజానికి జరిగిపోయిన, చేతుల్లో లేనివాటి గురించేనట. దీంతో శక్తి మొత్తం అక్కడే కరిగిపోయి అలసిపోతాం. కొత్త ఆలోచనలకు అడ్డుకట్ట పడుతుంది. అప్పుడు చదువైనా కెరియర్‌లో అయినా ముందుకెలా వెళ్లగలం? కాబట్టి, ఈసారి ఏదైనా ఆలోచన చుట్టుముడుతున్నా, కంగారు పెడుతున్నా ఒక కాగితం మీద రెండు వృత్తాలు గీయండి. తొలిదానిలో ఆ విషయనికి సంబంధించి నేను చేయగలిగినవి, మరోదానిలో నా చేతిలో లేనివి అని రాసుకోండి. ఆపై రెండోదాన్ని వదిలి మొదటి దానిపై దృష్టిపెడితే సరి. ఫలితాలు మెరుగువుతాయి. కాబట్టి మీ ఫ్లాష్ లైట్ అదేనండీ ఆలోచనలు ఎక్కడ కేంద్రీకరిస్తున్నారో అప్పుడప్పుడూ గమనించుకోండి. వాటి దిశ మార్చుకోండి. అప్పుడే ఆందోళనలూ దరిచేరవు. మనమూ ముందుకూ సాగగలరు. గమనించుకుంటారుగా మరి? □

# తలలో దురద తగ్గాలంటే..

ఎక్కువ రోజులు నూనె రాసుకోకపోవడం వల్ల మాడు పొడిబారిపోవడం, చుండ్రు, పేలు, ఇలా పలు కారణాల వల్ల తలలో విపరీతమైన దురద పుడుతుంది. దీనివల్ల ఎప్పుడు చూసినా చేతులు తలలోకే వెళ్తుంటాయి. ఈ సమస్య తీవ్రమైతే జుట్టు పటుత్వం కోల్పోయి రాలిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి మొదట్లోనే సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. దీనికీ కొన్ని సహజసిద్ధమైన మార్గాలున్నాయి. అవేంటో చూద్దాం రండి..

**నూనె రాస్తున్నారా? ....** కొంతమంది సమయం లేకనో లేదంటే జిడ్డుగా కనిపించకూడదనే ఉద్దేశంతోనో.. తలకు నూనె రాయరు. దీంతో కుదుళ్లు పొడిబారిపోయి దురదకు దారి తీస్తుంది. అలాగే జుట్టు కూడా నిర్జీవమైపోతుంది. ఫలితంగా కుదుళ్లు, జుట్టు.. రెండూ ఆరోగ్యాన్ని కోల్పోతాయి. అందుకే కొబ్బరి, బాదం, ఆలివ్.. వంటి సహజసిద్ధంగా లభించే నూనెలను తగిన మొత్తంలో కనీసం వారానికోసారైనఆ రాసుకోవాలి. దీనివల్ల దురద తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాదు జుట్టు కూడా పట్టులా మెరుస్తుంది.

**... మసాజ్ చేయాలి ...** కుదుళ్లకు సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల కూడా మాడు ఆరోగ్యం దెబ్బ తింటుంది. కాబట్టి నూనె రాసుకునే ముందు దాన్ని కాస్త గోరువెచ్చగా చేసుకుని దాంతో మాడుపై కాసేపు మసాజ్ చేయాలి. దీంతో కుదుళ్లకు రక్తప్రసరణ బాగా జరిగి దురద క్రమంగా తగ్గుముఖం పడుతుంది. నూనె రాసిన తర్వాత జిడ్డుగా ఉంది అనిపిస్తే.. గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేస్తే తేడా మీకే తెలుస్తుంది.



**నూనె రాస్తున్నారా ? ...** కొంతమంది సమయం లేకనో లేదంటే జిడ్డుగా కనిపించ కూడదనే ఉద్దేశంతోనో.. తలకు నూనె రాయరు. దీంతో కుదుళ్లు పొడిబారిపోయి దురదకు దారి తీస్తుంది. అలాగే జుట్టు కూడా నిర్జీవమైపోతుంది. ఫలితంగా కుదుళ్లు, జుట్టు.. రెండూ ఆరోగ్యాన్ని కోలోనపతాయి. అందుకే కొబ్బరి, బాదం, ఆలివ్.. వంటి సహజసిద్ధంగా లభించే నూనెలను తగిన మొత్తంలో కనీసం వారానికోసారైనా రాసుకోవాలి. దీనివల్ల దురద తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాదు జుట్టు కూడా పట్టులా మెరుస్తుంది.

**మసాజ్ చేయాలి. ...**కుదుళ్లకు సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల కూడా మాడు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి నూనె రాసుకునే ముందు దానినన కాస్త గోరువెచ్చగా చేసుకుని దాంతో మాడుపై కాసేపు మసాజ్ చేయాలి. దీంతో కుదుళ్లకు రక్తప్రసరణ బాగా జరిగి దురద క్రమంగా తగ్గుముఖం పడుతుంది. నూనె రాసిన తర్వాత జిడ్డుగా ఉంది అనిపిస్తే.. గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేస్తే తేడా మీకే తెలుస్తుంది. □

# ఆమె 'హనీ ఉమెన్ ఆఫ్ మహారాష్ట్ర'



వ్యాపారం చేయాలన్న కోరిక చాలా మందికి ఉంటుంది. కానీ ఏ వ్యాపారం చేయాలి? ఎందులో లాభాలు ఎక్కువగా వస్తాయి? అన్న విషయాల్లో కొంతమందికి స్పష్టత ఉండదు. మహారాష్ట్రకు చెందిన రోహిణీ పాటిల్ కూడా ఒక దశలో ఇదే డైలమాలో పడి పోయింది. అంతలోనే ఓ వార్తాపత్రికలో వచ్చిన వార్త కంట పడింది. తేనెటీగల పెంపకం, తేన ఉత్పత్తి యాడ్ అది. అనుకున్నదే తడవుగా ఇందులో నైపుల్యా నేర్చుకొని సొంతంగా ఓ వ్యాపారం ప్రారంభించడమే కాదు.. ప్రస్తుతం పాతిక లక్షల ఆదాయం ఆర్జిస్తోంది. తన చుట్టూ ఉన్న వారికీ ఇందులో శిక్షణ ఇచ్చి వారినీ ఉపాధి దిశగా ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం తేనె ఎగుమతిలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నట్లు తాజా గణాంక స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోహిణి వ్యాపారం తెలుసుకుందాం..

గత ఆర్థిక సంవత్సరంలో మన దేశం 1.07 లక్షల మెట్రిక్ టన్నుల తేనెను ఇతర దేశలకు ఎగుమతి చేసి.. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద ఎగుమతి దారుగా నిలిచింది. తద్వారా సుమారు రూ. 15 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2033 కల్లా మన తేనె మార్కెట్ దాదాపు రూ.68 వేల కోట్లు దాటుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో ఔషధ గుణాలున్న సహజ సిద్ధమైన తేనె ఉత్పత్తిని వ్యాపార మార్గంగా మార్చుకొని రోహిణి సైతం లాభాలు ఆర్జిస్తోంది.

**పేపర్లో యాడ్ చూసి.. !** రోహిణిది మహారాష్ట్ర సతారా జిల్లాలోని సులేవాడి అనే చిన్న గ్రామం. వ్యవసాయధారిత కుటుంబం కావడంతో.. తాను తన ఫ్యామిలీతో కలిసి ఈ పనుల్లో పాలుపంచుకునేది. అయితే ఒక రాజు ఇలా ఎన్నాళ్లు.. ఏదైనా కొత్తగా వ్యాపారం చేయాలి. నన్ను నేను నిరూపించుకోవాలి. అనుకుందామె కానీ ఎలాంటి వ్యాపారం చేయాలో తనకు స్పష్టత లేదు. ఇలా ఆలోచిస్తున్న క్రమంలోనే ఓసారి ఓ వార్తా పత్రికలో తేనె టీగల పెంపకానికి సంబంధించిన ప్రకటన ఆమె కంటపడింది. ఈ క్రమంలో స్థానిక వ్యవసాయధికారిని సంప్రదిస్తే.. దీనికి సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇచ్చే సంస్థ మహాబలేశ్వర్‌లో ఉందన్నారు. అయితే అప్పటికే నాకు ఆరు నెలల బాబున్నాడు. వాడిని వదలి నేను వెళ్లలేను కాబట్టి.. వారినే మా గ్రామానికి వచ్చి శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరాను. కనీసం 35 మందితో కూడిన బృందం ఉంటేనే తాము ట్రెనింగ్ ఇవ్వడానికి మా ఊరికి వస్తామన్నారు. దాంతో సంతోషంగా తిరిగొచ్చి శిక్షణ కోసం బృందాన్ని తయారు చేసే పనిలో పడ్డా. మా ప్రాంతంలో చాలామంది మహిళలు కొత్త ఉపాధి అవకాశాల కోసం వెతుకుతుండడంతో.. నేను తేనెటీగల పెంపకం శిక్షణ గురించి చెప్పేసరికి అంతా ఓకే అన్నారు. అలా 35మందికి పైగానే పోగయ్యాం. అంటూ



ఆలోచనను ఆచరణలో పెట్టిన తీరు గురించి చెబుతోంది రోహిణి. ప్రస్తుతం ఏడాదికి రూ.25 లక్షలకు పైగా ఆర్జిస్తున్నా. భవిష్యతులో తేనె ఉత్పత్తిని మరింతగా పెంచడంతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులతో ప్రత్యేకంగా ఓ స్టోర్ తెరవాలనకుంటున్నా.. అని చెబుతోన్న ఈ మహిళా వ్యాపాం వేత్త.. 'హనీ ఉమన్ ఆఫ్ మహారాష్ట్ర'గా పేరు తెచ్చుకుంది. మనసు పెట్టి కష్టపడితే ఏదైనా సాధించగమంటూ తోటి మహిళల్లో స్ఫూర్తి రగిలిస్తోంది. □

# గ్రూప్ స్టడీ మంచిదే !



పిల్లలు ఎవరికి వారు చదువుకోవడం మామూలే. అలా కాకుండా గ్రూప్ స్టడీలో పాల్గొనడం వల్ల ప్రయోజనాలు న్నాయి అంటున్నారు నిపుణులు.

పిల్లలు ఒంటరిగా చదువుతున్నప్పుడు ఏదో మొక్కుబడిగా చదువుతూ బోర్‌గా ఫీలుతుంటారు. కొన్ని సబ్జెక్టులు ఇంకెప్పుడైనా చదువుదాం అని వాయిదా వేస్తుంటారు. అదే వారి స్నేహితులతో గ్రూప్ స్టడీ చేయండి అంటే చాలు ఎంతో ఉత్సాహం చూపిస్తారు. దీనివల్ల వాయిదా విధానాన్ని మానుకుంటారు.

- కలిపి చదవడంవల్ల వారిలో బృంద స్ఫూర్తి ఏర్పడు తుంది. మీ పిల్లలు సిగ్గు పడేవారైతే స్నేహితులతో చదవడమే మంచిది. సందేహాలను పంచుకోవడం వల్ల వాళ్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి. బాల్యం నుంచే వారిలో నాయకత్వ లక్షణాలు అలవడతాయి.
- ఎవరికి వారు చదువుకునేటప్పుడు తాము చదివిందే కర్రెక్ట్ అనుకుంటారు. దానివల్ల పరీక్షల్లో తప్పుడు సమాధానాలు రాస్తుంటారు. అదే గ్రూప్ స్టడీ చేయడం వల్ల తప్పొప్పులు సరిచూసుకోగలరు. అంతేకాదు, పిల్లలకు అన్ని సబ్జెక్టులూ సరిగా అర్థం కాకపోవచ్చు. అదే ఒకరికొకరు చెప్పుకోవడంవల్ల తేలికగా నేర్చుకుంటారు. □

# అవి కూడా సంకెళ్లే





గౌతమ బుద్ధుడి శిష్యబృందం ఓ రోజు నగరంలో భిక్షాటన చేస్తున్నారు. వీధుల్లో సంచరిస్తున్న ఆ భిక్షువుల సంకెళ్లతో వెళ్తున్న బందీలు కనిపించారు. రాజభటులు ఆ నేరస్థుల కాళ్లూ చేతులకు సంకెళ్లు వేసి కారాగారానికి తరలి స్తున్నారు. వారి దుస్థితికి బాధపడుతూ భిక్షువులు ఆశ్రమానికి చేరుకున్నారు. సాయంత్రం తథాగతుడి ముందు సత్సంగంలో ఆ బందీల ప్రస్తావన తీసుకొచ్చారు. మనుష లకు ఇంతకన్నా దురవస్థ ఇంకేదైనా ఉం టుందా? ఎంత దుర్భరమైన శిక్షకదా?! అని బాధపడసాగారు. అప్పుడు గౌతముడు తన సహజ మందహాసంతో భిక్షువులారా! మీరు చూసినవాటి కన్నా బలమైన సంకెళ్లున్నాయి. వాటి ముందు ఈ సంకెళ్లు ఏ పాటి? దేహానికి బంధించిన ఆకలిదప్పులు, గృహవస్త్రాది తృష్ణలే బలమైన సంకెళ్లు. అవి సామాన్యమైనవి కావు పీడించే బంధాలూ, బంధుత్వాలూ అన్నీ సంకెళ్లే. రాజ భటులు వేసే శిక్షలు కొంత సమయానికి తీరిపోతాయి. కానీ మనసుకు పడే సంకెళ్ళు మృత్యువు ఆసన్నమయ్యే వరకూ బంధించి ఉంచుతాయి. అందుకే జ్ఞానులు తక్కిన అన్ని విషయాల కంటే కోరికలు అనే సంకెళ్లకే ఎక్కువ భయపడతారు అంటూ వివరించాడు. □

# శనగపప్పు పూర్ణాలు



**కావలసినవి :** శనగపప్పు, మినపగుండ్లు, బెల్లం-1 కప్పు చొప్పున, బియ్యం - ఒకటింబాబు కప్పు, ఉప్పు-తగినంత, నెయ్యి-చెంచా, యాలకుల పొడి-చిటికెడు, నూనె-వేగడానికి సరిపడా.

**తయారీ :** మినపగుండ్లు, బియ్యం, శనగపప్పులను విడివిడిగా నానబెట్టాలి. 4 గంటల తర్వాత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసి 2 గంటలు పక్కన ఉంచాలి. శనగపప్పును కుక్కర్‌లో 4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించి, నీరు వడకట్టాలి. చల్లారాక పప్పు గుత్తితో మెదపాలి లేదా మిక్సీలో బరకగా వచ్చేట్లు గ్రైండ్ చేసుకోవాలి. అదే కుక్కర్‌లో పప్పుతో పాటు బెల్లం వేసి చిన్న మంట మీద కలుపుతూ ఉడికించాలి. ఇందులో యాలకుల పొడి వేసి, పిండి గట్టి పడుతున్నప్పు నెయ్యి వేసి దించాలి. చల్లారాక మనకు కావలసిన సైజులో ఉండలు చుట్టి, తయారుచేసుకున్న పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. □

తెర

# జి.ఓ.ఎ.టి కి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ



సుడిగాలి సుధీర్ జి.ఓ.ఎ.టి. సినిమాకి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందిస్తున్న మెలోడీ బ్రహ్మ మణిశర్మజైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణంలో.. క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా మూవీ జి.ఓ.ఎ.టి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకి చేరుకుంది. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ ఒడియమ్మ సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. లియోన్ జేమ్స్ ఈ పాటని అదిరిపోయే లవ్ మెలోడీ గా కంపోజ్ చేశారు. సుధీర్ బాబు కెరీర్‌లో ఇంత వేగంగా వైరల్ అయిన పాట ఇదే అనే చెప్పాలి. రిలీజ్ అయిన ఒక్కరోజులోనే రికార్డు స్థాయి వ్యూస్‌తో దూసుకుపోయి, సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇప్పటివరకు విడుదలైన అన్ని పాటలు హిట్ అంటూ ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన అందుకుంటున్నాయి. దీంతో సినిమా పై బజ్ మరింతగా పెరిగింది. ఇక తాజాగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం మెలోడి బ్రహ్మ మణిశర్మ టీంలో చేరడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా ఎంతో బాగా వచ్చిందని మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుపుతున్నారు.

# 'సహకుటుంబానాం'చిత్రం ట్రైలర్ లాంచ్



హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ చరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలక పాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. విడుదల తేదీ దగ్గరవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సనా చేతుల మీదగా సఃకుటుంబానాం చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుచ్చిబాబు సనా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బ్రహ్మానందం రాజేంద్ర ప్రసాద్ నటించిన నాన్నకు ప్రేమతో, ఆర్య2 చిత్రాలకు నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. ఇప్పుడు పక్కన నిలబడి డైరెక్టర్‌గా మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సభా సరస్వతికి, నా తెలుగు ప్రేక్షకులకు ధన్యదాలు. బ్రహ్మానందం మరొకసారి కలిసిన నటించడం, మధు పనిచేసిన వారంతా ఉన్నత స్థాయిలకు అడగడం, వారిని ఈ స్టేజిపై చూడటం నాకు ఎంతో సంతోషం ఇచ్చింది. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ. ఈ సినిమాకు దర్శకుడు ఉదయ్ శర్మ తనకు కావలసిన ఔట్పుట్ వచ్చేవరకు కచ్చితంగా చూసుకుని అద్భుతమైన దర్శకుడు. అతడి వెనుక అర్జున్ సాయి ఉన్నాడు. అతను ప్రతి విషయంలను అండగా ఉండి నడిపిస్తుంటాడు. అన్నారు. ఈ సినిమాలో అందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

# పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ దుల్కర్ సల్మాన్‌ఖాన్ ఫస్ట్‌లుక్



కాంతతోబ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న దుల్కర్ సల్మాన్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్ టైనర్." మూవీతో అలరించబోతున్నారు. వేఫెరర్ ఫిలిమ్స్ సమర్పణలోనహాస్ హిధాయత్ దర్శకత్వం లో దుల్కర్ సల్మాన్, జోమ్‌వర్గీస్ నిర్మిస్తున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ నిమేకర్స్ రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్‌పోస్టర్ నైట్ క్లబ్, క్యాసినో బ్యాక్ డ్రాప్ లో స్టైలిష్‌షూట్‌వేసుకున్న దుల్కర్ రక్తంతడిసిన చేతితో గన్ పట్టుకునిఇంటెన్స్ లుక్‌లో కనిపించడం అదిరి పోయింది. ఈలుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈచిత్రంలోమిస్కిన్, ఆంటోనీ వర్గీస్, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. అన్బరీవ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, మలయాళం, తమిళ, కన్నడ హిందీ భాషల్లో విడుదల కానుంది .

# 'అఖండ తాండవం'లో హై మూమెంట్స్ ఉంటాయి

ఆది పినిశెట్టి..



గాడ్ ఆఫ్ మాస్‌నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2' 14 రీల్స్ ప్లస్ బ్యానర్ మీద ఎం తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించిన ఈ మూవీని డిసెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమానుల్లో, ఆడియెన్స్‌లోఅంచనాల్ని పెంచేశాయి. సినిమాప్రమోషన్స్‌లో భాగంగా శనివారం నాడు విలక్షణ నటుడు ఆది పినిశెట్టి మీడియాతో ముచ్చటించారు. ఆయన ఈ చిత్రం గురించి చెప్పిన సంగతులివే.

**బోయపాటి శ్రీనుతో రెండోసారి పని చేస్తున్నారు కదా? ఏం తేడా గమనించారు?**

బోయపాటి శ్రీను దర్శకత్వంలో నేను సరైనోడు చిత్రంలో వైరం ధనుష్ అనే పాత్రను పోషించాను. అందులోని పాత్రకి అఖండ 2లో నేను పోషించిన కారెక్టర్‌కు చాలా తేడా ఉంటుంది.

**బాలయ్యతో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?..**

బాలయ్య గురించి బయట చాలా వింటుంటాం. కానీ సెట్‌లో ఆయన ఎనర్జీ వేరేలా ఉంటుంది. ఆయన ఉంటే సెట్‌లో పాజిటివ్ వైబ్స్ కనిపిస్తాయి.

**తమన్ సంగీతం, నేపథ్య సంగీతం గురించి చెప్పండి?..**

తమన్ మామూలుగా కొడితేనే బాక్సులు బద్దలు అవుతుంటాయి. ఇక బాలయ్య తమన్ ఏ రేంజ్‌లో కొడతారో చెప్పాల్సిన పని లేదు .

# 'ఆర్ ఎక్స్ ఫ్లోర్' మూవీస్ బ్యానర్ లాంచ్

ఈవెంట్, "ఆర్ ఎక్స్ ఫ్లోర్ మూవీస్" బ్యానర్ పై బ్యాక్‌టుబ్యాక్ మూవీస్‌చేసేందుకు సిద్ధమవుతున్న ప్రొడ్యూసర్ అతీకూర్ రెహమాన్..టాలీవుడ్ లోకి మరో చిత్ర నిర్మాణ సంస్థ రాబోతోంది. "ఆర్ ఎక్స్ ఫ్లోర్‌మూవీస్" పేరుతో నిర్మాత అతీకూర్ రెహమాన్ ఈ సంస్థను ప్రారంభించారు. ఈ బ్యానర్ పై బ్యాక్ టు బ్యాక్ మూవీస్ నిర్మించేందుకు సిద్ధమవుతున్నట్లు నిర్మాత అతీకూర్ రెహమాన్ తెలిపారు. సమాజానికి ఉపయోగపడే, సామాజికరుగ్మతలు, నేరాలపై యువతకు అవగాహన కల్పించేలా సినిమాలు నిర్మిస్తామనిఆయన అన్నారు. ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో"ఆర్‌ఎక్స్‌ఫ్లోర్‌మూవీస్" బ్యానర్ లాంఛ్‌ఈవెంట్‌ఘనంగాజరిగింది. ఈ కార్యక్రమంలో మహతి మాట్లాడుతూ "ఆర్ ఎక్స్ ఫ్లోర్ మూవీస్" బ్యానర్‌లాంఛ్ చేస్తున్న సందర్భంగా నిర్మాత అతీకూర్‌రెహమాన్‌కినా అభినందనలు తెలియజేస్తున్నా. నిర్మాతఅతీకూర్‌రెహమాన్ మాట్లాడుతూ, ఈ రోజుమా"ఆర్‌ఎక్స్‌ఫ్లోర్‌మూవీస్" బ్యానర్‌లాంఛ్ ఈవెంట్‌కు హాజరైనదర్శకులు, సినిమాటో గ్రాఫర్, మా సపోర్టర్స్ అందరికీ థ్యాంక్స్.





# ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది



సందీప్ సందీప్ రాజ్

రాజ్..జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వంలో రోషన్ కనకాల నటిస్తున్న చిత్రం మోగ్లీ'. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ మీద ఈ మూవీని టీజీ విశ్వ ప్రసాద్,కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 12న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు సందీప్ రాజ్ మీడియాతో ముచ్చటించారు. సినిమా గురించి ఆయన చెప్పిన విశేషాలివే..

**ప్రస్తుతం మీరు నటుడిగా ఎక్కువ కనిపిస్తున్నారు? మీకు డైరెక్షన్, యాక్టింగ్‌లో ఏదంటే ఎక్కువ ఇంట్రెస్ట్?..**

నాకు ముందుగా నటన అంటేనే ఇష్టం. చాయ్ బిస్కెట్..లో ఉన్నప్పుడు కథలు కూడా రాసేవాడ్ని. అలా అతిథి అనే షార్ట్ ఫిల్మ్ చేశాను. ఆ తరువాత దర్శకుడిగా నాకు అవకాశాలు స్టార్ట్ అయ్యాయి. అడ్వాన్స్‌లు కూడా ఇచ్చేందుకు రెడీ అయ్యారు. ఆ తరువాత మెల్లిమెల్లిగా కథలు రాయడం, డైరెక్షన్ మీద ఫోకస్ పెట్టాను.కానీ నాలోని యాక్టింగ్ కోరికల్ని ఇప్పుడిప్పుడే తీర్చుకుంటున్నాను.

**ఐదేళ్ల తరువాత దర్శకుడిగా వస్తున్నారు.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?..**

మోగ్లీ ప్రస్తుత ట్రెండ్‌కి తగ్గట్టుగా ఉంటుంది. ఈ కథలో నేను మాత్రం నటించలేదు. ఐదేళ్ల గ్యాప్ తరువాత దర్శకుడిగా సినిమా చేస్తున్నాను. అందుకే ఒళ్లు దగ్గర పెట్టుకుని మరింత జాగ్రత్తగా చేశాను.

**'మోగ్లీ"కి ఆడియెన్స్ ఏం ఆశించి థియేటర్‌కు రావాలి? ఈ చిత్రం ఎవరిని టార్గెట్ చేస్తుంది?..**

మోగ్లీ అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది. యూత్, ఫ్యామిలీ, మాస్ అని ఇలా వేర్వేరుగా కాకుండా అందరినీ మెప్పిస్తుంది.

**నటుడిగా, దర్శకుడిగా మీ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి చెప్పండి?..**

ప్రస్తుతం నటుడిగా రెండు ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. డిసెంబర్ 20 నుంచి నటుడిగా బిజీ అవుతాను.